జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం








రంగారెడ్డి | శుక్రవారం 5 సెప్టెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షలు

- ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి హెల్త్ పాలసీ వర్తించేలా చర్యలు
- రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.63 కోట్ల కుటుంబాలకు ఈ హెల్త్ పాలసీ
- ఎన్డీయే భాగస్వామ్య పక్షాలపై విమర్శలు వస్తే గట్టిగా తిప్పికొట్టాలి: సీఎం చంద్రబాబు
- ప్రధాని మోదీ తల్లిపై రాహుల్ గాంధీ విమర్శలను సకాలంలో తిప్పికొట్టాలి
- కూటమి పార్టీలుగా పరస్పరం సహకరించుకుంటూ.. ఎవరిపై ఎలాంటి విమర్శ వచ్చినా సమర్థంగా తిప్పికొడదాం
- ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ రూ.2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వైద్య ఖర్చులు భరించనుంది



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబి నెట్ సమావేశంలో యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆయుష్మాన్ భారత్ - ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద ఈ పాలసీని అమలు చేయనున్నారు. ఈ విధానం ద్వారా, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స అందిస్తారు. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి హెల్త్ పాలసీ వర్తించేలా చర్యలు చేపట్టనుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.63 కోట్ల కుటుంబాలకు ఈ హెల్త్ పాలసీ వర్తించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో హైబ్రిడ్ విధానం ద్వారా ప్రభుత్వం ఉచిత వైద్య సేవలు అందజేయనుంది. హైబ్రిడ్ విధానం కిందే మొత్తం 3,257 చికిత్సలను పూర్తి ఉచితంగా అందిస్తారు. ప్రీ-ఆథరైజేషన్ మేనేజ్‌మెంట్ ద్వారా కేవలం 6 గంటల్లోనే అనుమతులు మంజూరు చేసే విధానం - మిగతా3లో




# యూరియా కృత్రిమ కొరత అవాస్తవం

- పారదర్శకంగా పంపిణీ చేస్తున్నాం
- ఈ-కేవైసీ పూర్తయిన రైతులకు అన్నదాత సుఖీభవ నగదు జమ
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు


**అమరావతి**

రాష్ట్ర వ్యాప్తంగా రైతుల అవసరాలను దష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా, పంపిణీని ప్రభుత్వం పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరికి అవసరమైనంత యూరియా సమయానికి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో యూరియా సరఫరా, పంపిణీ వ్యవస్థను పర్యవేక్షిస్తూ, ఎక్కడా కొరత తలెత్తకుండా తగినన్ని నిల్వలు సిద్ధం చేశామని, ఏవైనా అవకతవకలు లేకుండా రైతులకు నేరుగా యూరియా చేరేలా కఠిన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనమే - మిగతా3లో

# అదేం సీక్రెట్ కాదు..



- మోదీతో కారులో సంభాషణపై పుతిన్ ఆసక్తికర వ్యాఖ్యలు
- అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చల గురించి మోదీకి వివరించాను
- ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించే అంశంపై ట్రంప్, పుతిన్‌లు ఇటీవల అలాస్కాలో సమావేశమయిన సంగతి తెలిసిందే
- ట్రంప్‌తో తన సంభాషణ బ్రోకెన్ ఇంగ్లీష్‌లోనే జరిగింది



## మీరు అంతర్గత కలహాలకు చెక్ పెడితే అధికారం మనదే

- కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేయండి
- బీజేపీ నేతలకు అమిత్‌షా దిశానిర్దేశం
- కూటమి బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై అమిత్‌షా రాష్ట్ర నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్నట్లు సమాచారం

## 22 నుంచి దసరా ఉత్సవాలు..

# భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు

- 11 రోజుల పాటు 11 అలంకారాల్లో దుర్గమ్మ వారు దర్శనమివ్వనున్నారు
- అమ్మవారి దర్శనార్థం లక్షలాది మంది భక్తులు ఇంద్రకీలాద్రికి తరలి వస్తారని అంచనా
- ఏ ఒక్క భక్తుడికి ఇబ్బంది తలెత్తకుండా దుర్గమ్మ వారి దర్శనం సాఫీగా అయ్యేలా పకడ్బందీగా ఏర్పాట్లు

**విజయవాడ**



ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబర్ 22 వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. 11 రోజుల పాటు 11 అలంకారాల్లో దుర్గమ్మ వారు దర్శనమివ్వనున్నారని చెప్పారు. దసరా నవరాత్రులు మరికొద్ది రోజుల్లో ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం ఇంద్రకీలాద్రి దిగువనున్న జమ్మిదొడ్డిలోని దుర్గ గుడి ఈవో కార్యాలయంలో కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం - మిగతా3లో

# ప్రభుత్వ నిరక్ష్యంతోనే తురకపాలెంలో మరణమృదంగం

- 2 నెలల్లోనే దాదాపు 40 మందికి పైగా ఒకే విధంగా చనిపోయినా పట్టించుకోలేదు
- కలుషిత నీటిని తాగి మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌తో చనిపోతున్నారు
- నీరు కలుషితమైందని కలెక్టర్‌కి నెల క్రితమే వైఎస్సార్‌సీపీఫిర్యాదు
- అయినా గ్రామాన్ని సందర్శించి రక్షణ చర్యలు చేపట్టలేదు
- వైఎస్సార్‌సీపీబృందం వస్తుందని తెలిసి ఎమ్మెల్యే, మంత్రి హడావుడి
- ఆరోగ్య శాఖ మంత్రి ఏం చేస్తున్నారో ఎవరికీ తెలియదు
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం అందజేయాలి
- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన వైఎస్సార్‌సీపీనాయకులు




**తురకపాలెం**

గుంటూరు రూరల్ మండలం తురకపాలెం గ్రామంలో గడిచిన రెండు నెలలుగా జ్వరాల బారిన పడి దాదాపు 40 మందికి పైగా చనిపోయిన ఘటనపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ ఆదేశాలతో మాజీ మంత్రి, గుంటూరు జిల్లా వైఎస్సార్‌సీపీఅధ్యక్షులు అంబటి రాంబాబు నేతృత్వంలో వైయస్సార్సీపీకి చెందిన డాక్టర్లు, నాయకులతో కూడిన ప్రతినిధుల బృందం తురకపాలెం గ్రామాన్ని సందర్శించింది. గ్రామంలో మృతుల కుటుంబాలతో మాట్లాడి, మరణాలకు గల కారణాలపై వివరాలు సేకరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. తాగునీరు కలుషితం అవ్వడం వల్లే గ్రామస్తులు అస్వస్తతకు గురై, మృత్యువాత పడుతున్నారని తమ ప్రాథమిక పరిశీలనలో తేలినట్లు వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం ప్రతినిధులు తెలిపారు. నీరు కలుషితం అవుతోందని నెల రోజుల - మిగతా3లో


# రాష్ట్రపతి కారుకు జీఎస్టీ మినహాయింపు?

- కొత్త వాహనం ఖరీదు రూ.3.66 కోట్లు
- రాష్ట్రపతి వాహనశ్రేణిని క్రమం తప్పకుండా అప్‌గ్రేడ్ చేస్తుంటారు
- భద్రతా కారణరీత్యా వీటిల్లోకి విలాసవంతమైన, కస్టమ్ బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను మాత్రమే తీసుకొంటారు.



# మీరు అంతర్గత కలహాలకు చెక్ పెడితే అధికారం మనదే

**చెన్నై:** తమిళనాడు బీజేపీలో అంతర్గత కలహాలకు చెక్ పెట్టి కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా రాష్ట్ర బీజేపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర రాజకీయ పరిస్థితులను వివరించేందుకు అమిత్‌షాతో రాష్ట్ర బీజేపీ నేతలు న్యూఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఎన్డీయే కూటమిలో ఉన్న మిత్రపక్షాల సహకారంతో మరికొన్ని పార్టీలను కలుపుకుని కూటమి బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై అమిత్‌షా రాష్ట్ర నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం అన్ని పార్టీలు ఏర్పాట్లు ముమ్మరం చేయగా, అమిత్‌షా కూడా ఇప్పటికే రెండు సార్లు రాష్ట్రానికివచ్చి అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి, కూటమిలోని మిత్రపక్షాల నేతలతో సమావేశమై కూటమి ఖరారుచేసి వెళ్లారు. అమిత్‌షా ఇచ్చి ప్రోత్సాహంతో రాష్ట్ర బీజేపీ అన్ని జిల్లాల్లో బూత్ కమిటీలను పటిష్ఠం చేసేలా తిరునల్వేలిలో తొలి మహానాడును విజయవంతంగా నిర్వహించింది. మరోవైపు అన్నాడీఎంకే-



బీజేపీ కూటమి విజయం కోసం మాజీముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి చేపట్టిన రాష్ట్రవ్యాప్త పర్యటన దాదాపు 50 శాతానికి పైగా పూర్తయ్యింది.

ఈ కూటమిని ఎలాగైనా చీల్చేందుకు ఇండియా కూటమిలోని రాష్ట్రనేతలు బీజేపీకి వ్యతిరేకంగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎన్నికల్లో ఓటు చోరీ జరుగుతోందంటూ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన పోరాటాలకు అధికార డీఎంకే మద్దతు తెలియజేయడంతో పాటు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా బిహార్‌లో జరిగిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. దీని వలన రాష్ట్రంలో బీజేపీ కూటమికి వ్యతిరేకంగా చేపడుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టడం ఎలా? కూటమిని మెజారిటీ సీట్లలో గెలిపించేందుకు వ్యవహరించాల్సిన తీరు, ఓటర్లను ఆకట్టుకునేలా సాగించాల్సిన ప్రచార యుక్తి, బూత్ కమిటీల పనితీరు.. తదితర అంశాలపై రాష్ట్ర బీజేపీ నేతలకు అమిత్‌షా మెళుకువలు నేర్పినట్లు సమాచారం. బీజేపీ నేతల్లో ఏర్పడిన అభిప్రాయభేదాలను పక్కనబెట్టి పార్టీ ఓటు బ్యాంకు పెంచే దిశగా కృషిచేయాలని బీజేపీ శ్రేణులకు ఆయన సూచనలిచ్చినట్లు తెలిసింది. అమిత్‌షా ఆహ్వానం మేరకు న్యూఢిల్లీలో జరిగిన ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, మాజీ అధ్యక్షురాలు తమిళిసై సౌందంర్‌రాజన్, సీనియర్ నాయకులు హెచ్.రాజా, కేశవ వినాయగం, బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి అరవింద్‌మేనన్, కో-ఇన్‌ఛార్జి డాక్టర్ పొంగులేటి సుధాకర్‌రెడ్డితో పాటు పలువురు ముఖ్యనేతలు హాజరు కాగా, అన్నామలై ఈ సమావేశంలో పాల్గొనలేదని బీజేపీ వర్గాలు తెలిపాయి.

## జాతీయ రహదారి 2ను తెరిచేందుకు కుకీలు అంగీకారం..

# మణిపూర్‌లో శాంతికి ఊతం

**ఇంఫాల్:** మణిపూర్‌లోని కీలకమైన జాతీయ రహదారి-2ను తిరిగి తెరిచేందుకు కుకీలు అంగీకరించారు. ఆ రాష్ట్ర జీవనాధారమైన ఈ జాతీయ రహదారిని ప్రయాణికులు, సరుకు రవాణా కోసం తెరిచేందుకు కుకీ, జోమి తెగలకు చెందిన సామూహిక వర్గం నిర్ణయించింది. ప్రధాని మోదీ త్వరలో మణిపూర్‌ను సందర్శించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో జాతీయ రహదారి 2లో స్వేచ్ఛా కదలికలకు అనుమతిస్తామని చురాచంద్‌పూర్‌కు చెందిన కుకీ జో కౌన్సిల్ ఇచ్చిన హామీని కేంద్ర హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ గురువారం ధృవీకరించింది. మణిపూర్‌లోని రెండు డజన్లకు పైగా ఉన్న కుకీ, జోమి, హ్మార్ తిరుగుబాటు గ్రూపులకు చెందిన రెండు సంయుక్త సంస్థలతో వివాదాస్పదమైన సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్ (ఎస్‌వోఎస్) ఒప్పందాన్ని పునరుద్ధరించినట్లు ప్రకటించింది. కాగా, మణిపూర్ ప్రాదేశిక సమగ్రతకు భంగం వాటిల్లకుండా శాశ్వత శాంతి, స్థిరత్వాన్ని తీసుకురావడానికి చర్చల పరిష్కారం అవసరమని కుకీ తిరుగుబాటు గ్రూపులు, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం భావించాయి. ఈ నేపథ్యంలో గురువారం ఢిల్లీలో జరిగిన త్రైపాక్షిక సమీక్షా సమావేశంలో ఈ మేరకు కొత్త ఒప్పందంపై సంతకం చేశారు. మరోవైపు కీలకమైన జాతీయ రహదారి మార్గంలో శాంతి కోసం భద్రతా దళాలతో కలిసి పనిచేస్తామని కుకీ-జో



కౌన్సిల్ పేర్కొంది. తమ శిబిరాలను సంఘర్షణ ప్రాంతాల నుంచి దూరంగా తరలించడానికి అంగీకరించింది. అలాగే సమీపంలోని సీఆర్పీఎఫ్ లేదా బీఎస్‌ఎఫ్ శిబిరాలకు ఆయుధాలను తరలించేందుకు కూడా ఒప్పందం కుదిరింది. దీంతో జాతుల ఘర్షణలతో అల్లాడిన మణిపూర్‌లో ఈ కొత్త ఒప్పందం శాంతికి ఊతమియ్యనున్నది.

## 'భారత్‌పై టారిఫ్ విధించకపోతే అమెరికా అంతమే'.. సుప్రీంకోర్టులో ట్రంప్

**వాషింగ్టన్:** ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని ఆపి.. ఇరు దేశాల్లో మధ్య శాంతిని నెలకొల్పేందుకు తాను భారత్‌పై టారిఫ్‌లు విధించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశ సుప్రీంకోర్టుకు తెలిపారు. సుంకాలు విధించడం వల్లే దేశం ఆర్థికంగా ముందంజలో ఉంది.. లేదంటే అంతం అవుతుందని బదులిచ్చారు. భారత్‌తో పాటు ప్రపంచంలో పలు దేశాలపై 1977 ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్స్ పవర్స్ యాక్ట్ నిబంధనలకు మించి ఎక్కువ మొత్తంలో టారిఫ్‌లు విధించడాన్ని క్రిందికోర్టు తప్పుబట్టింది. దీంతో ఆ కేసు సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. టారిఫ్‌లపై ట్రంప్ ప్రభుత్వం తరుఫున సొలిసిటర్ జనరల్ జాన్ సౌర్ తన వాదనల్ని వినిపిస్తున్నారు. తనవాదనల్లో ఉక్రెయిన్‌లో శాంతి కోసం మా ప్రయత్నాల్లో కీలకమైన అంశం. ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధం కొనసాగడానికి కారణం భారత్. భారత్.. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తుంది. అమ్మకాల



ద్వారా వచ్చిన నిధుల్ని యుద్ధం కోసం ఖర్చు పెడుతున్నారు. ఇది ఏమాత్రం సమంజసం కాదు. అందుకే రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకుగాను భారత్‌పై సుంకాలు విధించాం. ఇప్పుడీ టారిఫ్‌ల విషయంలో ఏమాత్రం వెనక్కి తగ్గించినా ఆర్థికంగా అమెరికాకు మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. సుంకాలతో అమెరికా ధనిక దేశం. సుంకాలు లేకపోతే పేద దేశం. ఇప్పటికే దేశాలపై సుంకాల్ని ఉపసంహరించుకుంటే దేశ రక్షణ-పారిశ్రామిక రంగం బలహీనపడుతుంది. వార్షిక వాణిజ్య లోటులో 1.2 ట్రిలియన్ల డాలర్ల వరకు నష్టం వాటిల్లుతుంది. కొనసాగుతున్న విదేశీ చర్చలపై అనిశ్చితి నెలకొంటుందని' అది వాదించింది. సుంకాల కారణంగా..ఆరు ప్రధాన వాణిజ్య భాగస్వాములు, 27 యూరోపియన్ యూనియన్ దేశాలతో కుదుర్చుకున్న ఫ్రేమ్‌వర్క్ ఒప్పందాలు అమెరికాను ప్రపంచ స్థానాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొంది. ఏడాది క్రితం అమెరికా అంతమైన దేశం. మరి ఇప్పుడు.. వ్యాపారం చేస్తూ లాభాల్ని అర్జించిన దేశాలు చెల్లించే ట్రిలియన్ల డాలర్ల టారిఫ్‌ల కారణంగా.. అమెరికా మళ్ళీ అన్నీ రంగాల్లో బలమైన, ఆర్థికంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటుందని తెలిపింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును వాయిదా వేసింది.

## వారు జట్టు కడుతున్నారు.. సిద్ధంగా ఉండండి పెంటగాన్‌కు ట్రంప్ ఆదేశాలు

ఇంటర్నెట్‌డెస్క్: చైనా అధినేత జిన్‌పింగ్ రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఒకే వేదికపై కనిపించడం అమెరికా అగ్రనేత ట్రంప్‌ను కలవరపాటుకు గురిచేసింది. అవసరమైతే చైనా, రష్యాలను అడ్డుకొనేందుకు సిద్ధంగా ఉండాలని పెంటగాన్‌ను ఆయన ఆదేశించారు. అమెరికా సేనల్లో భారీస్థాయిలో మార్పులు చేయాలని సూచించారు. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఓ ఛానల్‌తో మాట్లాడుతూ తనకు ట్రంప్ నుంచి ఈమేరకు ఆదేశాలు వచ్చినట్లు అంగీకరించారు. మిలిటరీలో భారీ పునర్ వ్యవస్థీకరణను చేపట్టనున్నట్లు వెల్లడించారు. అదేమీ యుద్ధం కోరుకుంటూ చేసేది కాదని వివరణ ఇచ్చారు. చైనా, రష్యా మరేదైనా దేశం విషయంలో తమ పాలసీ స్పష్టంగా ఉంటుందని పేర్కొన్నారు. నిన్న బీజింగ్‌లో విక్టరీ డే పరేడ్ సందర్భంగా చైనా ఆయుధ ప్రదర్శన అనంతరం ట్రంప్ తీవ్ర ఆరోపణలు చేశారు. చైనా, ఉత్తర కొరియా, రష్యా దేశాలు అమెరికా కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నాయన్నారు. కానీ, అవి ఎటువంటివో మాత్రం ఆయన వెల్లడించలేదు. చైనాను విదేశీ పాలకుల నుంచి విడిపించడంలో అమెరికా కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఆ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమెరికన్ సైనికులను జిన్‌పింగ్ గుర్తిస్తారా, లేదా అనేది పెద్ద ప్రశ్న అని ట్రంప్ పేర్కొన్నారు.

## దీదీ ఘాటు వ్యాఖ్యలతో రణరంగంగా బెంగాల్ అసెంబ్లీ

బీజేపీ ఎమ్మెల్యేల జై శ్రీరాం నినాదాలతో, అరుపులతో, ఈడ్చివేతలతో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ రణరంగాన్ని తలపించింది. ప్రతిపక్షంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు చేయగా.. అడ్డుకునేందుకు వాళ్ల తీవ్రంగా ప్రయత్నించారు. ఈ క్రమంలో పరిస్థితి అదుపు తప్పడంతో మార్షల్స్ సాయంతో బీజేపీ ఎమ్మెల్యేలను స్పీకర్ బయటకు పంపించేశారు. బీజేపీపై మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు.. ప్రతిపక్ష బీజేపీ ఆందోళనలతో బెంగాల్ అసెంబ్లీ గురువారం అట్టుడికిపోయింది. ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలస కూలీల పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ టీఎంసీ ప్రభుత్వం ఓ తీర్మానం ప్రవేశపెట్టింది. అయితే ఈ తీర్మానంపై ప్రసంగిస్తూ.. సీఎం మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలే చేశారు. బీజేపీని బెంగాల్ వ్యతిరేక పార్టీగా అభివర్ణించిన ఆమె.. ఓట్ల చోరీతో అతిపెద్ద దోపిడీకి పాల్పడిందని ఆరోపించారు. పార్లమెంట్‌లోనూ టీఎంసీ ఎంపీలను సీఐఎస్‌ఎఫ్ బలగాలను ఉపయోగించి ఏ విధంగా వేధించారో అంతా చూశారని అన్నారామె. బెంగాలీలను మోదీ, అమిత్ షాలు వేధిస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారామె. "బీజేపీ అవినీతి పార్టీ. ఓట్ల దొంగ. అతిపెద్ద దోపిడీ పార్టీ. బీజేపీ నుంచి బెంగాల్‌ను, దేశాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉంది అని ఆమె ప్రసంగించారు. ఆ సమయంలో బీజేపీ ఎమ్మెల్యేలు "జై శ్రీరాం" నినాదాలతో ఆమె ప్రసంగానికి అడ్డు తగిలారు. దీంతో ఆమె మరింత స్వరం పెంచారు. "రాసిపెట్టుకోండి. బెంగాల్ అసెంబ్లీలో బీజేపీకి ఒక్క ఎమ్మెల్యే కూడా లేకుండా పోతాడు. మీరు చేసే రాజకీయాలకు.. అధికార పీఠం నుంచి ప్రజలు మిమ్మల్ని దించేస్తారు. మోదీ షా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కుప్పకూలడం ఖాయం" అని అన్నారామె. బీజేపీ ఎమ్మెల్యేల ప్రవర్తన అన్‌పార్లమెంటరీగా ఉందన్న ఆమె.. బీజేపీ పాలిత



రాష్ట్రాల్లోనే బెంగాలీలపై దాడులు జరుగుతున్నందున అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ తరుణంలో.. బీజేపీ సభ్యులు మరింతగా ఊగిపోయారు. టీఎంసీ సభ్యులతో వాగ్వాదానికి దిగడంతో ఒకరినొకరు తోసేసుకున్నారు. దీంతో.. చీఫ్ విప్ డాక్టర్ శంకర్ ఘోష్ సహా బీజేపీ ఎమ్మెల్యేలను ఇవాళ్టి సెషన్ నుంచి స్పీకర్ సస్పెండ్ చేశారు. అయితే.. ఆయన బయటకు వెళ్లేందుకు నిరాకరించడంతో మార్షల్స్ సాయంతో బయటకు బలవం తంగా పంపించేశారు. ఈ క్రమంలో ఆయన స్పృహ కోల్పో వడంతో ఆస్పత్రికి తరలించారు. మరోవైపు.. ఈ పరిణామం తో ప్రతిపక్ష నేత సువేందు అధికారి హుటాహుటిన అసెంబ్లీ వద్దకు చేరుకున్నారు. మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. టీఎంసీ కేడర్‌ను గూండాలుగా అభివర్ణించారు. టీఎంసీ గూండాలు శంకర్ ఘోష్‌పై భౌతిక దాడికి పాల్పడ్డారని ఆరోపించారాయాన. మమతా బెనర్జీనే అతిపెద్ద దొంగ అని అన్నారు. ఇదిలా ఉంటే.. బెంగాల్ అసెంబ్లీ స్పెషల్ సెషన్ కార్యకలాపాలకు అడ్డుతగిలారని సువేందు అధికారిని ఇదివరకే సభ నుంచి సస్పెండ్ చేశారు.

## దేశ ప్రజలకు ప్రధాని మోదీ శుభవార్త.. కొత్త జీఎస్టీ అమల్లోకి వచ్చేది అప్పుడే




**న్యూఢిల్లీ:** యూపీఏ హయాంలో ప్రజలపై పన్నుల భారం ఎక్కువగా ప్రధాని మోదీ అన్నారు. సామాన్యులపై నిత్యావసర వస్తువుల భారం తగ్గించేలా జీఎస్టీ రేట్ల స్వరూపంలో కేంద్రం కీలక మార్పులు చేసింది. ఈ తరుణంలో కొత్త జీఎస్టీ స్లాబ్‌లపై ప్రధాని మోదీ స్పందించారు. జీఎస్టీ స్లాబ్ సంస్కరణలతో అందరికి ప్రయోజనం.దేశ చరిత్రలో ఇదో మైలురాయి. జీఎస్టీ సంస్కరణలతో దేశం మరింత బలపడుతుంది. నిత్యవసర వస్తువులు తగ్గుతాయి. సమయాన్ని బట్టి సంస్కరణలు అవసరం. యూపీఏ హయాంలోనే అధిక పన్నులు. గతంతో పన్నుల రూపంలో కాంగ్రెస్ నేతలు దోచుకున్నారు. దేశ చరిత్రలో ఇదొకమైలురాయి. దేశ ప్రజల దుర్భర జీవితానికి కాంగ్రెస్ కారణం. జీఎస్టీ స్లాబుల సవరణలతో జీఎస్టీ సంస్కరణలతో దివాళి గిఫ్ట్ ఇచ్చాం అని అన్నారు.

## రాష్ట్రపతి కారుకు జీఎస్టీ మినహాయింపు?



**ఇంటర్నెట్‌డెస్క్:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కాన్వాయ్‌లోకి సరికొత్త వాహనం చేరనుంది. ప్రస్తుతం ఆమె మెర్సిడెస్ బెంజ్-ఎస్600 పుల్‌మ్యాన్ లిమోజిన్‌ను వాడుతున్నారు. దీనిని సరికొత్త బీఎండబ్ల్యూ కారుతో భర్తీ చేయనున్నారు. కొత్త వాహనం ఖరీదు రూ.3.66 కోట్లు. రాష్ట్రపతి వాహనశ్రేణిని క్రమం తప్పకుండా అప్‌గ్రేడ్ చేస్తుంటారు. భద్రతా కారణలరీత్యా వీటిల్లోకి విలాసవంతమైన, కస్టమ్ బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను మాత్రమే తీసుకొంటారు. అందులోభాగంగానే ఈ కొత్త కారు రానుంది. సాధారణంగా ఈ హైఎండ్ కారును ఎవరైనా దిగుమతి చేసుకొంటే భారీ పన్నులు విధిస్తారు. దీనికితోడు 28 శాతం (సరికొత్త రేట్ల ప్రకారం అయితే 40%) జీఎస్టీ లేదా ఐజీఎస్టీ విధిస్తారు. ఇక బేసిక్ కస్టమ్స్ డ్యూటీ, అదనపు సెస్సు కలిసి ధర తడిసి మోపెడవుతుంది. కానీ, దేశ రాష్ట్రపతికి అవసరమైన వాహనం కావడంతో జీఎస్టీ కౌన్సిల్ ఐజీఎస్టీ, సెస్సు నుంచి దీనికి ప్రత్యేక మినహాయింపును ప్రతిపాదించింది. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇటీవల ఆమోదముద్ర పడింది. ఇలా మినహాయింపు ఇవ్వడం చాలా అరుదు. కేవలం ప్రత్యేక కేసులు, ప్రజాప్రయోజనాలు ఉన్న సమయంలో వాణిజ్యేతర వాహనాలకు మాత్రమే ఇలాంటి మినహాయింపు లభిస్తుంటుంది. ఈ క్రమంలో రాష్ట్రపతి సెడాన్ కారును దేశ ఆస్తిగా భావిస్తారు. తాజా చర్యతో ప్రెసిడెంట్ సెక్రటేరియట్ ఎటువంటి పన్నులు చెల్లించకుండా వాహనం కొనుగోలు చేసే అవకాశం లభించింది. ప్రస్తుతం వాడుతున్న ఎస్600 పుల్‌మ్యాన్ గార్డ్ భద్రతా ఫీచర్లకు పేరున్న కారు. దీనిలో బాలిస్టిక్, హెవీ ఆర్మర్ ప్లేటింగ్, మల్టీ లేయర్ బుల్లెట్ ప్రూఫ్ గ్లాస్, సెల్ఫ్ సీలింగ్ ఇంధన ట్యాంక్, ప్రత్యేకమైన టైర్లు, ఆక్సిజన్ సప్లై సిస్టమ్ వంటివి ఉన్నాయి.

## అదేం సీక్రెట్ కాదు..




**ఇంటర్నెట్‌డెస్క్:** షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో పాల్గొనేందుకు చైనా లో పర్యటించిన భారత ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లు ద్వైపాక్షికంగా భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇరువురు అధినేతలు ఒకే కారులో కొంత దూరం మాట్లాడుకుంటూ ప్రయాణించారు. ఈ క్రమంలో వారు ఏం మాట్లాడుకున్నారనే దానిపై సర్వత్రా చర్చ జరిగింది. దీనిపై తొలిసారిగా పుతిన్ స్పందించారు. చైనా పర్యటన పూర్తి చేసుకున్న పుతిన్ మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా మోదీతో కారులో జరిగిన సీక్రెట్ సంభాషణ గురించి ఓ విలేకరి ఆయన్ను ప్రశ్నించారు. దీనికి పుతిన్ బదులిస్తూ.. 'అదేం పెద్ద రహస్యం కాదు. అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చల గురించి మోదీకి వివరించాను' అని పేర్కొన్నారు.
కాగా.. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించే అంశంపై ట్రంప్, పుతిన్‌లు ఇటీవల అలాస్కాలో సమావేశమయిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఈ ఇద్దరు నేతలు కారులో ప్రయాణించారు. ఆ కారులో అమెరికా అధినేతతో జరిగిన సంభాషణ వివరాలు కూడా ఇప్పుడు పుతిన్ పంచుకున్నారు. ట్రంప్‌తో తన సంభాషణ బ్రోకెన్ ఇంగ్లీష్‌లోనే జరిగిందని తెలిపారు. తాము 30 సెకన్లు మాత్రమే మాట్లాడుకున్నామని.. ట్రంప్ ఆరోగ్యంగా ఉండటం చూసి సంతోషంగా ఉన్నానని అతనితో చెప్పినట్లు వెల్లడించారు. ఎస్‌సీవో సదస్సుకు పుతిన్ తన వాహన కాన్వాయ్‌ను తీసుకొచ్చారు. పది నిమిషాలు నిరీక్షించి మరీ.. మోదీని పుతిన్ తన కారులో తీసుకెళ్లారు. దాదాపు ముప్పావుగంటసేపు ఇరువురి నేతలు ఏకాంతంగా మాట్లాడుకున్నారని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. పుతిన్‌తో కారులో ప్రయాణించిన ఫొటోను మోదీ నాడు ఎక్స్‌లో పంచుకున్నారు. తమ మధ్య చర్చలు ఎప్పుడూ వివేకంతో జరుగుతాయని, ఈసారీ అద్భుతంగా సాగాయని తెలిపారు. అమెరికా సుంకాల బాదుడు నేపథ్యంలో వీరి ద్వైపాక్షిక భేటీ తీవ్ర చర్చనీయాంశమైంది.

# యూరియా కృత్రిమ కొరత అవాస్తవం

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ లక్ష్యమని, యూరియా సరఫరాలో అవినీతి, అక్రమాలకు అవకాశం లేకుండా పారదర్శక విధానాన్ని అమలు చేస్తూ, ఎక్కడ సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించేలా వ్యవస్థను ఏర్పాటు చేశామని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా సమృద్ధిగా లభ్యమవుతుందని, తప్పుడు కథనాలు, మాటలు నమ్మొద్దని సూచించారు. యూరియా సరఫరా లో గత వైసిపి ప్రభుత్వం కన్నా 48,478 మెట్రిక్ టన్నుల యూరియాను అధికంగా మార్క్ ఫెడ్ ద్వారా రైతులకు పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. కత్రిమ కొరత సష్టించి బ్లాక్ మార్కెట్ కు తరలించామనే వార్త పూర్తిగా అవాస్తవమని అన్నారు. గత ప్రభుత్వం లో మార్క్ ఫెడ్ ద్వారా సొసైటీలకు ఎరువుల సరఫరా నిర్వీర్యం చేస్తే కూటమి ప్రభుత్వం మార్క్ ఫెడ్ ను గాడిలో పెట్టి సొసైటీలకు అధిక మొత్తంలో యూరియా సరఫరా చేసి గ్రామీణ రైతాంగానికి అందుబాటులో ఉంచిన విషయం గుర్తించాలని తెలిపారు. గతానికి భిన్నంగా మార్క్ ఫెడ్ : ప్రైవేట్ పంపిణీ నిష్పతి ని 50 : 50 నుండి 70:30 పెంచామని, మార్కె ఫెడ్ ద్వారా (ఆర్ ఎస్ కే, పీఏసీఎస్) 20% ఎక్కువగా యూరియాను పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది దక్కుతుందన్నారు. 2021- 22 నుండి 2023 - 24 వరకు గత వైసిపి మూడు సంవత్సరాల సరాసరి యూరియా సరఫరా కేవలం 1,55,617 మెట్రిక్ టన్నులు కాగా ఈ ఒక్క సంవత్సరం(2025- 26)లో ఆగస్టు చివరి నాటికి 2,04,096 మెట్రిక్ టన్నుల యూరియాను



రైతులకు సరఫరా చేసామని అన్నారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం యూరియా సరఫరా 31% శాతం గతం కంటే ఎక్కువ అని తెలిపారు. ఏ ఒక్క రైతుకు యూరియా అందని పరిస్థితి రాకూడదనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షఅని, రైతు శ్రేయస్సు కూటమి ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. విజిలెన్స్ రెవెన్యూ అధికారుల నిరంతర నిఘా, క్రమం తప్పని తనిఖీల ద్వారా అందుబాటు ధరలోనే మార్కెట్ లో యూరియా లభిస్తుందని, ఎటువంటి బ్లాక్ మార్కెట్ లేదని స్పష్టం చేశారు. ఎటువంటి రాద్ధాంతం చేయకుండా క్రమశిక్షణతో వరుసగా లైన్ లో సాగుతూ ఎరువులను తీసుకుంటున్న రైతులను మెచ్చుకుంటూ వాడుక భాషలో అందరికి అర్థమయ్యే విధంగా బఫె మాదిరిగా అన్న పదానికి వక్రభాష్యం పలకటం వైసీపీ వారి చౌక బారుతనానికి నిదర్శనని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపించి ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదింపులు జరపడం ద్వారా మన రాష్ట్రానికి క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ఇతర రాష్ట్రాల కంటే అధిక మొత్తంలో యూరియాను కేంద్రం కేటాయించిం దని తెలిపారు. ఇప్పటివరకు గత ఏడాది కన్నా 87,880 మెట్రిక్ టన్నుల యూరియాను వివిధ పంటలకు రాష్ట్ర రైతాంగం వినియోగించిందన్నారు. రాష్ట్రంలో యూరియా సరఫరా, పంపిణీ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని, ఎక్కడ నిరసనలు లేవని ,వాటిని అణిచివేసే ధోరణి ఉత్పన్నం కాదని ఈ ప్రభుత్వం అటువంటి అణిచివేత పనులు చేయదని తేల్చిచెప్పారు. నల్లబర్లీ పొగాకు ,కోకో ,తోతాపురి మామిడి ,ఉల్లి ధరల విషయాలలో ఆ పంటలకు మద్దతు ధర లేకపోయినా సీఎం చంద్రబాబు నాయుడు చొరవతో వాటిని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసిన విషయాన్ని గోవర్ధన్ రెడ్డి గుర్తించాలని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈకేవైసీ చేయించుకున్న 47,161 మంది రైతులకు గురువారం మొదటి విడత లబ్ది రూ. 5000 చొప్పున మొత్తం 23.58 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు.

# ‘ప్రభుత్వ నిరక్ష్యంతోనే తురకపాలెంలో మరణమృదంగం’

-మొదటిపేజీ తరువాయి

కిందటే వైఎస్సార్‌సీపీ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఏ మాత్రం పట్టించుకోలేదని పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం గ్రామంలోని ప్రజలకు రక్తపరీక్షలు జరిపించాలని, అస్వస్తతకు గురైన వారికి గుంటూరు జీజీహెచ్‌లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి, నిపుణులైన వైద్యులతో చికిత్స అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇంకా ఎవరెవరు ఏం మాట్లాడారంటే...

**స్పెషలిస్ట్ డాక్టర్లను రప్పించాలి**

గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో రెండు నెలలుగా దాదాపు 40 మందికి పైగా జ్వరం బారిన పడి అకస్మాత్తుగా చనిపోతున్నారు. మృతుల్లో 27 ఏళ్ల నుంచి 45 ఏళ్ల వారు కూడా ఉండటం కలవరపరుస్తోంది. వైఎస్సార్‌సీపీ తరఫున మృతుల కుటుంబాలను సందర్శించి వారితో మాట్లాడటం జరిగింది. వైయస్సార్సీపీ తరపున గ్రామాన్ని సందర్శించి దీనికి గల కారణాలపై అన్వేషణ చేస్తే గ్రామానికి సరైన మంచినీటి సదుపాయం లేదని అర్థమైంది. క్వారీ గుంతల్లో నుంచి పైపులైన్ ద్వారా ఓవర్ హెడ్ ట్యాంకుకి నీటిని సరఫరా చేస్తున్నారు. ఆ నీరు తాగిన వారే రోగాల బారిన పడి చనిపోతున్నట్టు ప్రాథమిక అంచనాకు వచ్చాం. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితి లేదు. గుంటూరు నగరానికి ఈ గ్రామం నుంచి రోజూ 45 లక్షల నీరు వెళ్తున్నా, వీరికి మాత్రం సురక్షితమైన మంచినీరు దొరకడం లేదు. మృతులకు చికిత్స చేసిన డాక్టర్లతో మాట్లాడితే మిలినియోసిస్ అనే కొత్త బ్యాక్టీరియా ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతోందని రిపోర్టులు ద్వారా తెలుస్తోందని చెప్పారు. అపరిశుభ్ర పరిసరాలు, వాతావరణం, తాగునీటి కారణంగానే ఈ బ్యాక్టిరియా వ్యాప్తి చెంది మరణాలు సంభవిస్తున్నట్టు స్పష్టంగా అర్థమైపోతోంది. తక్షణమే ప్రభుత్వం ఓవర్‌హెడ్ ట్యాంక్ నీటి సరఫరాను ఆపేసి సురక్షిత మంచినీటి సరఫరా చేయాలని వైఎస్సార్‌సీపీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఇక్కడున్న క్యాంపుల వల్ల గ్రామానికి ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో పీహెచ్ సీ డాక్టర్లతో ఏం ప్రయోజనం ఉండదు. మెడికల్ కాలేజీ నుంచి జనరల్ మెడిసిన్, మైక్రోబయాలజీ డిపార్ట్‌మెంట్ల నుంచి స్పెషలిస్ట్ డాక్టర్లు రావాలి. గుంటూరు జనరల్ ఆస్పత్రిలో ఈ గ్రామస్తుల కోసం ప్రత్యేక వార్డును ఏర్పాటు చేయాలి. సాధారణ మందుల ద్వారా ఈ వ్యాధిని అరికట్టడం సాధ్యమయ్యే పనికాదు. బాధితులకు మంచి మందులు తెప్పించి అందించాలి. ఇన్ఫెక్షన్ రాకుండా గ్రామస్తులు కూడా కనీస జాగ్రత్తలు తీసుకోవాలి. నీటిని మరిగించి తాగాలి. స్నానం చేసే నీటిలో కూడా డెటాల్ వేసుకోవాలి.

**మైనింగ్ గుంతల్లో నీరు సరఫరా చేయడం వల్లే**

సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి

గత రెండు నెలలుగా తురకపాలెం గ్రామంలో జ్వరాల బారిన పడి దాదాపు 40 మందికి పైగా చనిపోయారు. జ్వరాల బారిన పడి వారం రోజుల్లోనే చనిపోతున్న ఘటనలు రెండు నెలలుగా జరుగుతున్నాదానికి కారణాలను ప్రభుత్వం ఇంతవరకు కనుక్కోలేకపోయింది. పీహెచ్‌సీ డాక్టర్లతో



మాట్లాడితే శాంపిల్స్ పంపినా ఇంకా రిపోర్టులు రాలేదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీతరఫున గ్రామాన్ని సందర్శించి మృతుల కుటుంబాలను కలిసి వివరాలను సేకరించాం.

వారు చెప్పిన దాని ప్రకారం జ్వరం రావడం, నాలుగైదు రోజుల తర్వాత తగ్గడం మళ్లీ రావడం, ఒళ్లు నొప్పులు, కండరాలు నొప్పులు వేధిస్తున్నాయని చెబుతున్నారు. ఆ తర్వాత తీవ్రమైన ఆయాసం, గుండెనొప్పి రావడంతో పాటు మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌తో చనిపోతున్నట్టు తెలిసింది. ఏడెనిమిది మంది ప్రభుత్వ ఆస్పత్రిలో కొంతమంది ప్రైవేట్ ఆస్పత్రిలో చనిపోయారని గ్రామస్తులు చెబుతున్నారు. కొంతమంది జ్వరం తగ్గిందని ఇంటికొచ్చినా మళ్లీ సమస్య రావడంతో ఆస్పత్రికి వెళ్లేలోపే మరణించిన సంఘటనలు కూడా ఉన్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామంలోని కాలువలు, వీధులన్నీ అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. రెండు నెలలుగా గ్రామస్తులంతా అపరిశుభ్రమైన వాతావరణ పరిస్థితుల్లో జ్వరాల బారిన పడి చనిపోతున్నా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదు. ప్రభుత్వం తక్షణం స్పందించి రక్షణ చర్యలు తీసుకోకపోతే మరణాలు మరిన్ని సంభవించే ప్రమాదం కూడా లేకపోలేదు. గ్రామస్తులు కూడా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే నీటినే తాగుతున్నామని చెబుతున్నారు. గ్రామం నుంచి రోజుకి 45 లక్షల లీటర్ల నీటిని బోర్ల ద్వారా తోడేసి అక్రమంగా సరఫరా చేస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. మైనింగ్ గుంతల్లో నుంచి తోడిన నీటిని తాగడం వల్లే ఇలాంటి సమస్యలు తలెత్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీప్రభుత్వంలో మాదిరిగా విలేజ్ క్లీనిక్స్ అందుబాటులో ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ప్రభుత్వం తక్షణం గ్రామస్తుల నుంచి బ్లడ్, యూరిన్ శాంపిల్స్ తీసుకుని కల్చర్ టెస్టు చేయాలని వైఎస్సార్‌సీపీతరఫున డిమాండ్ చేస్తున్నాం.

**జ్వరంతో మొదలై మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌తో చనిపోతున్నారు**

డాక్టర్ అశోక్

తురకపాలెంలో వరుస మరణాలకు గల కారణాలను అన్వేషించడానికి వైఎస్సార్‌సీపీతరఫున గ్రామాన్ని సందర్శించడం జరిగింది. చనిపోయిన ప్రతిఒక్కరూ జ్వరం, ఆయాసంతో బాధపడిన వారే. మృతులంతా మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌తో వారం రోజుల్లోనే చనిపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఇక్కడ జరుగుతున్న మరణాల మీద ప్రత్యేకంగా దృష్టిపెట్టాలి. ఈ గ్రామంలోని బాధితుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా స్పెషాలిటీ మెడికల్ వార్డును ఏర్పాటు చేసి చికిత్సలు అందించాలి. గ్రామస్తులకు అవగాహన కల్పించాలి. గ్రామంలో మట్టి, నీరు కలుషితం జరుగుతోందని గుర్తించాం. గ్రామస్తులకు సురక్షితమైన తాగునీటిని సరఫరా చేయాలి. పారిశుద్ధ్య పరిరక్షణ మీద కూడా ప్రభుత్వం దృష్టిపెట్టాలి.

**నెల క్రితమే కలెక్టర్‌కి వైఎస్సార్‌సీపీఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు**

గుంటూరు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు అంబటి రాంబాబు

తురకపాలెంలో జరుగుతున్న మరణమృదంగంపై ప్రభుత్వం సీరియస్‌గా విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఒకే గ్రామంలో ఒకే రకమైన వ్యాధితో 40 మందికి పైగా చనిపోవడం మామూలు విషయం కాదు. వైఎస్సార్‌సీపీతరఫున మేము గ్రామానికి వస్తున్నామని తెలిశాకనే ప్రభుత్వం స్పందించింది. మాకున్న ప్రాథమిక సమాచారం ప్రకారం గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. గ్రామంలో బోర్ల ద్వారా తోడిన నీటిని ట్యాంకర్ల ద్వారా బయటకు సరఫరా చేస్తున్నారు. గ్రామస్తులకు మాత్రం (సంజీవయ్య గుంట) నుంచి క్వారీ గుంతల్లో నీటిని సరఫరా చేస్తున్నారని గుర్తించాం. ఈ గుంతల్లోకి నీరు కొండల్లో నుంచి వస్తుంది. ఆ నీటితోపాటు బ్లాస్టింగ్ మెటీరియల్ కూడా కలిసి నీరు కలుషితమవుతోంది. దీనిపై జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి దృష్టి పెట్టాలి. మేం గ్రామంల పర్యటిస్తే తప్ప ఆరోగ్యశాఖ మంత్రిలో కదలిక రాలేదు. అధికారుల మీద నిప్పులు చెరిగారని టీవీల్లో బ్రేకింగులు వేసుకుంటున్నారు. కలుషిత నీటి సరఫరా జరుగుతోందని నెల క్రితమే జిల్లా కలెక్టర్‌కి నెల రోజుల క్రితమే వైఎస్సార్‌సీపీతరఫున ఫిర్యాదు చేసినా స్పందించలేదు. తక్షణమే గ్రామానికి ఆరోగ్యశాఖ మంత్రిని పంపించాలి. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం అందించాలి. ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని సరఫరా చేయాలి. బాధితులకు న్యాయం జరిగేదాకా వైఎస్సార్‌సీపీ పోరాడుతుంది.

**మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి**

**మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి**

మా పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ ఆదేశాలతో నిద్రపోతున్న ప్రభుత్వాన్ని మేల్కొల్పడానికి వైయస్సార్సీపీ బృందం గ్రామంలో పర్యటించింది. మేం వస్తున్నామని తెలిసి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పర్యవేక్షణలో హడావుడిగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. దీనివల్ల ఏం ప్రయోజనం ఉండదని వారికి కూడా తెలుసు. గుంటూరు పక్కనే కూతవేటు దూరంలో తురకపాలెం గ్రామంలో రెండు నెలలుగా అకాల మరణాలు సంభవిస్తున్నా పట్టించుకోని దుస్థితికి ప్రభుత్వం సిగ్గుపడాలి. మృతుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. బాధితులకు న్యాయం జరిగేదాకా వైఎస్సార్‌సీపీపోరాడుతుంది. తురకపాలెం గ్రామ పరిస్థితులపై ప్రభుత్వం రిపోర్టు ఇవ్వాలి. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా సురక్షితమైన నీటిని సరఫరా చేయాలి’ అని డిమాండ్ చేశారు.

# హమ్మయ్య..కొంత ఉపశమనం...

**కడప :** వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్ కుటుంబ సభ్యులు, వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ కి చేరుకుని ఘన నివాళులర్పించారు. ఆయన వర్ధంతి సందర్భంగా కుటుంబ సబ్యులు, వైసీపీ నేతల నివాళి ప్రతి ఏడాదీ జరిగేదే అయినా ఈసారి మాత్రం కాస్త ప్రత్యేకం. వైఎస్‌ఆర్ కుటుంబం ముక్కలు చెక్కలైపోయిందనే వార్తల నేపథ్యంలో.. ఆ ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టారు విజయమ్మ. కొడుకు జగన్ ని, కోడలు భారతిని దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా ముద్దు పెట్టుకున్నారు. తమ మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవనే సంకేతాలిచ్చారు. వైఎస్‌ఆర్ కుటుంబంలో జగన్, షర్మిల మధ్య ఆస్తి తగాదాలు మొదలై ఇద్దరూ వేరుపడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రాజకీయ వైరుధ్యం కూడా మొదలైంది. వైఎస్ వివేకా మరణంతో మరింత గ్యాప్ పెరిగింది. ఇక విజయమ్మ ఈ ఎపిసోడ్ లో కుమార్తె షర్మిలకే మద్దతివ్వడం, ఓ దశలో కంపెనీల్లో వాటాల విషయంలో జగన్ తో విభేదించడం, కోర్టుకెక్కడంతో వైఎస్‌ఆర్ కుటుంబం టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. రాజకీయ ప్రత్యర్థులకు అనుకోని అస్త్రాలను చేతికందించింది. ఇటీవల కాలంలో వైఎస్‌ఆర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు కుటుంబ సభ్యులంతా ఇడుపులపాయకు చేరుకున్నా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉండేది పరిస్థితి. ఆమధ్య విజయమ్మ పుట్టినరోజు సందర్భంగా, మదర్స్ డే సందర్భంగా జగన్ సోషల్ మీడియా ద్వారా ఆమెకు శుభాకాంక్షలు చెప్పకపోవడం మరింత సంచలనంగా మారింది. అన్న-చెల్లి మధ్యే కాదు.. తల్లి-కొడుకు మధ్య కూడా మాటల్లేవనే ప్రచారం మొదలైంది. తల్లిని, చెల్లిని తన్ని తరిమేసిన జగన్ అంటూ ప్రత్యర్థి వర్గం తీవ్ర విమర్శలు చేస్తున్నా కవర్ చేసుకోలేని పరిస్థితి వైఎస్ కుటుంబానిది. సడన్ గా ఏమైంది..? గొడవలు మొదలయ్యాక ఇటీవల వైఎస్‌ఆర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు కుటుంబమంతా ఒకేసారి కలసిన దాఖలాలు లేవు. ఒకవేళ కలసినా ఎవరికి వారే అన్నట్టుగా ఉండేవారు. కానీ ఈసారి సడన్ గా విజయమ్మ చొరవ తీసుకుని జగన్ తోపాటు భారతిని కూడా దగ్గరకు తీసుకోవడం ఆసక్తిగా మారింది. అసలు అత్తా కోడళ్లకు గొడవలు ఉన్నాయనే ప్రచారం నేపథ్యంలో వారిద్దరూ అన్యోన్యంగా ఉండటం వైసీపీలో సంతోషాన్ని నింపిందని చెప్పాలి. ఇక సాక్షి మీడియా కూడా ఈ ఫొటోల్ని హైలైట్ చేస్తూ వార్తలిస్తోంది. సోషల్ మీడియాలో సంబరం.. విజయమ్మ-జగన్ కలసిపోయారని, వైఎస్‌ఆర్ ఫ్యామిలీలో విభేదాలు సమసిపోయాయని సోషల్ మీడియాలో జగన్ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. అయితే షర్మిలతో ఆస్తి తగాదాలు తేలే వరకు ఈ వ్యవహారం నివురుగప్పిన నిప్పులా ఉంటుందనే చెప్పాలి. షర్మిల-జగన్ కలిస్తే అది సంచలనం కానీ, తల్లీ కొడుకులు కలవడంలో వింతేముంది అని ప్రత్యర్థులు కామెంట్లు చేస్తున్నారు. ఈ కామెంట్ల సంగతి ఎలా ఉన్నా.. వైఎస్‌ఆర్ వర్ధంతి సందర్భంగా వైసీపీకి విజయమ్మ పెద్ద ఊరటనిచ్చారనే చెప్పాలి. మెల్లగా షర్మిల కూడా అన్నతో సయోధ్యకు వస్తారని, వారిద్దరూ ఒక్కటైతే ప్రత్యర్థుల విమర్శలను గట్టిగా తిప్పికొట్ట వచ్చని వైసీపీ నేతలు అంచనా వేస్తున్నారు

## 22 నుంచి దసరా ఉత్సవాలు..

## భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు

-మొదటిపేజీ తరువాయి

మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అమ్మవారి దర్శనార్థం లక్షలాది మంది భక్తులు ఇంద్రకీలాద్రికి తరలి వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఏ ఒక్క భక్తుడికి ఇబ్బంది తలెత్తకుండా దుర్గమ్మ వారి దర్శనం సాఫీగా అయ్యేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అందులో భాగంగా త్వరలో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. వారి సలహాలు, సూచనలతో భక్తులు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశానికి నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, జాయింట్ కలెక్టర్, దుర్గ గుడి ఈవో శీను నాయక్‌తోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

దసరా నవరాత్రుల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మను దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా.. వివిధ రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు విజయవాడకు తరలి రానున్నారు. అలా వచ్చే అమ్మవారి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే.

## ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షలు

-మొదటిపేజీ తరువాయి

అమల్లోకి రానుంది. రూ.2.5 లక్షల లోపు ఖర్చులను ఇన్సూరెన్స్ కంపెనీలు భరించనున్నట్లు సమాచారం. ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ రూ.2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వైద్య ఖర్చులు భరించనుంది. ఈ కొత్త పథకం 1.43 కోట్ల పేద కుటుంబాలు, 20 లక్షల ఇతర కుటుంబాలకు వర్తించనుంది.

మరోవైపు, పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానంలో రాష్ట్రంలో 10 కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలలో కొత్త వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి ఆర్ఎఫ్‌పీ జారీ చేసేందుకు కేబినెట్ అనుమతించింది.

అలాగే కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. నిల్వలు ఉండీ యూరియా అడ్జస్ట్ చేయలేకపోతున్నారని.. వైసీపీ అసత్య ప్రచారాన్ని కంట్రోల్ చేయడంపై దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించినట్లు సమాచారం. వైసీపీ దుష్ప్రచారాలపై మంత్రులు, ఎమ్మెల్యేలు తక్షణమే స్పందించాలని సూచించారు. సుగాలీ ప్రీతి కేసులో సీబీఐ విచారణ జరపాలని.. ఈ మేరకు సీబీఐ డైరెక్టర్ కు లేఖ రాయాలని సీఎం అధికారును ఆదేశించారు. సోషల్ మీడియా అడ్మిన్ బాధ్యతాయుతంగా ఉండేలా చూడాలని సూచించారు. కుప్పం కాలువలోకి నీళ్లు రావడం లేదంటూ సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు.

**ఎన్డీయే భాగస్వామ్య పక్షాలపై విమర్శలు వస్తే గట్టిగా తిప్పికొట్టాలి: సీఎం చంద్రబాబు**

ఎన్డీయే భాగస్వామ్య పక్షాలపై ఎలాంటి విమర్శలు వచ్చినా గట్టిగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సహచరులకు సూచించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం రాజకీయ అంశాలపై చర్చ జరిగింది. ప్రధాని మోదీ తల్లిపై రాహుల్ గాంధీ విమర్శలను సకాలంలో తిప్పికొట్టాల్సి ఉందన్నారు. కూటమి పార్టీలుగా పరస్పరం సహకరించుకుంటూ.. ఎవరిపై ఎలాంటి విమర్శ వచ్చినా సమర్థంగా తిప్పికొడదామని తెలిపారు. కిలేడీ అరుణ వ్యవహారంలో అధికారులు సరైన రీతిలో స్పందించకపోవడం వల్లే నేతలు నింద పడాల్సి వస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. అరుణ.. రౌడీషీటర్ శ్రీకాంత్‌కు పెరోల్ ఇప్పించిన ఘటనలో అధికారులు కూడా స్పందించి ఉండాల్సిందన్నారు. సుగాలి ప్రీతి అంశంలోనూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంపై అధికారులు మాట్లాడితే బాగుండేదని మనోహర్ అభిప్రాయపడ్డారు.

## రెచ్చిపోతున్న సింహపురి గ్యాంగ్ లు

**నెల్లూరు :** నెల్లూరు ఒకప్పుడు ప్రశాంతంగా ఉండేది. పచ్చని పొలాలు.. పెన్నా నీటితో పండే ధాన్యపు సిరులతో కళకళలాడేది. అలాంటి నెల్లూరు ఇటీవల కాలంలో రౌడీషీటర్లకు నిలయంగా మారింది. నెల్లూరు కంటే పొరుగున ఉన్న ఒంగోలులో రౌడీషీటర్లు 1980వ దశకంలో ఎక్కువగా ఉండేవారు. సుపారీ గ్యాంగ్ లు కూడా ఒంగోలులో ఎక్కువగా ఉండేవి. హత్యలు, అత్యాచారాలు ఎక్కువగా ఒంగోలు ప్రాంతంలోనే జరిగేవి. కానీ మారుతున్న కాలక్రమంలో ఇప్పుడు ఆ జబ్బు ఒంగోలు నుంచి పక్కనే ఉన్న నెల్లూరుకు అంటుకున్నట్లే కనిపిస్తుంది. నెల్లూరులో రౌడీషీటర్లు ఎక్కువగా కనిపిస్తున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లోనూ సుపారీ గ్యాంగ్ లుగా నెల్లూరోళ్లనే ఎంచుకుంటున్నారు. ఒంగోలు కొద్దిగా శాంతి భద్రతల విషయంలో సరైన దారిలో పయనిస్తుండగా నెల్లూరు మాత్రం గాడి తప్పిందన్న వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చెన్నైకి సమీపంలో ఉన్న నెల్లూరులో ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడే వారు ఎక్కువ. అలాగే బంగారు వ్యాపారులు కూడా అధికమే. అనేక మంది కళాకారులకు కూడా నాడు నెల్లూరు నిలయంగా ఉండేది. దివంగత ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం అక్కడ జన్మించి తన పాటలతో దేశాన్ని ఉర్రూతలూగించారు. ఇక సినిమా నటులకు కూడా నెల్లూరులో కొరతలేదు. చెన్నై పక్కనే ఉండటంతో ఉపాధి కోసం కూడా యువత ఎక్కువగా అక్కడకు వెళ్లి కష్టపడి పనిచేసుకుంటూ జీవనం సాగించే వారు. కానీ నెల్లూరులో నేడు రౌడీ గ్యాంగ్ లు పెరిగిపోయాయి. రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ రౌడీషీటర్లు చెలరేగిపోతున్నారంటున్నారు. ఇటీవల నెల్లూరు సుపారీ గ్యాంగ్ ఒంగోలులో తెలుగుదేశం పార్టీ నేత వీరయ్య చౌదరి హత్యలోనూ నెల్లూరు గ్యాంగ్ ప్రమేయం ఉందని అందరికీ తెలిసిందే. అలాగే మలక్ పేట్ లో జరిగిన చందు రాథోడ్ హత్య కేసులో కూడా నెల్లూరోళ్ల ప్రమేయం ఉందని పోలీసులు అనుమానించారు. ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ హత్యలు జరిగినా నెల్లూరు రౌడీ షీటర్ల ప్రమేయం ఉండటం కొంత ఆందోళన కలిగిస్తుంది. అక్కడ శాంతిభద్రతల వైఫల్యంతో పాటు రాజకీయ నాయకుల వైఖరి గతంలో కంటే మార్పు కారణమన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇటీవల రౌడీషీటర్ శ్రీకాంత్, అరుణల వ్యవహారం కూడా నెల్లూరులో కలకలం రేపింది. ఈ ఇద్దరి వెనక రాజకీయ నేతలు, పోలీసు అధికారుల ప్రమేయం ఉందన్న విషయమూ గుర్తించారు. శ్రీకాంత్ పెరోల్ విషయమూ వివాదంగా మారిన నేపథ్యంలో తాజాగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని హతమారిస్తే డబ్బులే డబ్బులంటూ రౌడీషీటర్లు మాట్లాడుకున్న వీడియో వైరల్ గా మారింది. ఈ వీడియోలో శ్రీకాంత్ అనుచరుడు జగదీష్ తో పాటు మరికొందరు అనుచరులున్నారు. దీంతో నెల్లూరు రౌడీషీటర్లకు అడ్డాగా మారిందని పోలీసు రికార్డుల్లోకి కూడా ఎక్కింది. అయితే రౌడీషీటర్లు, రౌడీ మూకలు, సుపారీ గ్యాంగ్ లు పేట్రేగిపోవడానికి ప్రధాన కారణం పోలీసుల వైఫల్యమేనన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## ఛేనేతల కోసం కార్యక్రమం....

**గుంటూరు :** ఏపీ ప్రభుత్వం చేనేత రంగాన్ని ప్రోత్సహించే దిశగా కీలక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలను ఇంటి వద్దకే డెలివరీ చేసేలా చర్యలు తీసుకుంది. ఈ విషయాన్ని మంత్రి సవిత వెల్లడించారు. ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలు, రెడీ మేడ్ దుస్తులను ఆఫ్ లైన్, ఆన్ లైన్‌లోనూ అందుబాటులోకి తెస్తున్నట్లు మంత్రి సవిత వివరించారు. చేనేత రంగం అభ్యున్నతి కోసం ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో నేతన్నల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని ఆదుకునేందుకు పలు సంస్కరణలు చేపడుతోంది. చేనేత కార్మికుల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తోంది. అలాగే పవర్ లూమ్స్ యజమానులకు కూడా నెలకు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తున్న సంగతి తెలిసిందే. వీటితో పాటుగా థ్రిఫ్ట్ ఫండ్‌కు నిధులు కేటాయింపు ద్వారా చేనేతలకు ఆర్థిక భరోసాను అందిస్తోంది. చేనేత రంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చేనేత వస్త్రాలకు జీఎస్టీ భారం కూడా భరించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నేత కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలు అందించటంతో పాటుగా.. చేనేత వస్త్రాల వినియోగాన్ని పెంచేందుకు ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలను డోర్ డెలివరీ ద్వారా ఇంటి వద్దకే అందించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని మంత్రి సవిత వెల్లడించారు.త్వరలోనే చేనేత వస్త్రాలు ఇంటి ముందుకు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేతకు మహర్దశ ప్రారంభమైందన్నారు.

## సంపాదకీయం

# దాతృత్వానికి ప్రతీక

అమ్మ అంటే త్యాగం. అమ్మ అంటే నమ్మకం. అమ్మ అంటే కరుణ. అమ్మ అంటే అనంతమైన ప్రేమ. కన్న తల్లి బిడ్డల కడుపు చూస్తుంది. అమ్మ చేతి స్పర్శ విశ్వాసాన్ని కూర్చే ఔషధం. ప్రేగు బందం పెనవేసుకున్న అమ్మకు మించిన దైవం లేదు. అమ్మ హస్తం అమృత తుల్యం. కన్న తల్లి ప్రేమను కురిపించడం సర్వసాధారణం. అమ్మ కాని అమ్మలు కూడా తల్లిని మరిపించి, సకల సపర్యలు చేస్తే అదో అద్భుతం, కనివిని ఎరుగని విశేషం. అవసరార్థులు, ఆకలితో అలమటించే అభాగ్యులు, తీవ్ర రోగాల బారిన పడి జీవచ్ఛవంలా బతుకులను ఈడుస్తున్న కడు పేదలకు తానే కన్న తల్లిగా మారి, సకల సపర్యలు చేసి, వారి ముఖాల్లో చిరునవ్వులు చూడగలగడం ఆమెకే సొంతం. ఆమె జీవితం అవసరార్థులకే అంకితం. ఆమె ఓ ప్రపంచ శాంతిదూత, ఓ ఆపన్నహస్తం, స్వచ్ఛంద నేస్తం. ఆమె ఎవరో కాదు పేరులోనే తల్లిని ఇముడ్చుకున్న మహోన్నత మహిళ, మదర్ థెరిస్సా. అసాధారణ, అత్యుత్తమ శ్రేణి మహిళ మదర్ థెరిసా పేద బడుగు బలహీన వర్గాల శ్రేయస్సుకు పాటుపడిన కారణంగా ప్రపంచ దాతృత్వ గుణానికి ప్రతీకగా నిలిచిన నొబెల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ థెరిసా వర్ధంతి సందర్భంగా 2012 నుంచి ప్రతి ఏట 05 సెప్టెంబర్ రోజున "అంతర్జాతీయ దాతృత్వ దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ చారిటీ)" పాటించారని ఐరాస నిర్ణయించడం ముదావహం. సామాజిక బాధ్యతను తట్టి లేపడం, దాతృత్వ చర్యలకు ప్రేరణనివ్వడంతో పాటు మానవాళి ఎదుర్కొంటున్న పేదరికం, ఆకలి చావులు, విద్య, సంక్షేమం లాంటి సమస్యల పట్ల పౌర సమాజాన్ని జాగృత పరచడం లాంటి కార్యక్రమాలను ఈ వేదికగా నిర్వహిస్తున్నారు. చిన్న చిన్న సేవలు కూడా పెద్ద మార్పుకు నాంది పలుకుతాయని కూడా ప్రచారం చేయడం జరుగుతుంది. పేదరిక నిర్మూలన, పీడిత జనాల రక్షణ, ఆకలి కేకలకు అన్నం ముద్ద అందించడం, గాయపడిన గుండెలకు సాంత్వన కూర్చడం, సహానుభూతితో సమస్యలకు పరిష్కారం చూపడం లాంటి లక్ష్యంతో మదర్ థెరిసా తన జీవితాన్ని ఆసాంతం అవసర ప్రజా సేవకు అంకితం చేసారు. మదర్ థెరిసా జీవితం దాతృత్వ ఔదార్య స్ఫూర్తిని రగిలించడం జరుగుతోంది. అంతర్జాత దాతృత్వ దినం - 2025 ఇతివృత్తంగా "పేదరిక నిర్మూలనలో ప్రపంచ సంఘీభావం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతోంది. 26 ఆగస్టు 1910 పుణ్య గడియల్లో స్కోప్జే, మర్సిడోనియాలో జన్మించిన మదర్ థెరిస్సా అసలు పేరు "అగ్నెస్ గోంక్సహ బొజాక్సిహివూ". ఆమె 27 ఆగస్టు రోజున బాప్టిజమ్ స్వీకరించడం జరిగింది. చిన్నారి చిన్నతనంలా నుంచే మిషనరీల్లో సేవలు చేయడం ప్రారంభించింది. అవసరార్థులు, అనాథలు, దీర్ఘకాలిక రోగులకు సేవలు చేయడానికి 1928లో ఇంటిని వదిలి 'సిస్టర్స్ ఆఫ్ లొరెటో'లో చేరి ఇండియాలో సేవలు అందించడానికి అంకితం అయి పోయింది. నన్స్ విభాగంలో శిక్షణ అనంతరం కలకత్తాలోని పాఠశాలలో టీచర్‌గా 1931 నుంచి 1948 వరకు సేవలు అందించింది. ఈ కాలంలో పేదరికాన్ని చూసి చలించిపోయి, శాశ్వతంగా సేవామార్గాన్ని నిర్ణయించుకుంది. 1950లో "మిషనరీస్ ఆఫ్ చారిటీ, కలకత్తా"ను ఏర్పాటు చేసి ఒక సమూహాన్ని ఏర్పరచుకొని మురికి వాడల్లో మగ్గుతున్న కడు పేదలకు స్వచ్ఛందంగా సేవలు చేయడం, విద్య బోధించం, ఆకలి తీర్చడం, రోగులకు ఉపశమన సేవలు చేయడం ప్రారంభించింది. తను నిర్మించిన మిషనరీ సామ్రాజ్యం 130కి పైగా దేశాలకు విస్తరించి లక్షలాది సేవకులకు కేంద్రంగా మారింది. ఇండ్లు లేని వీధి బాలలకు తానే అమ్మగా మారి సకల సపర్యలు చేసి, మానవతకు నిలువెత్తు రూపంగా నిలిచింది. మదర్ అమూల్య సేవలకు ప్రతిగా ప్రపంచ పౌర సమాజం పలు పురస్కారాలు ఆమెను వరించాయి. వాటిలో ప్రధానమైనవిగా భారత ప్రభుత్వ పద్మశ్రీ, జాన్ పోప్ శాంతి బహుమతి, కెన్నెడీ అవార్డు, జవహర్‌లాల్ నెహ్రూ అంతర్జాతీయ పురస్కారం, యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్, నోబెల్ శాంతి బహుమతి, భారత రత్న, ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్, అమెరికా గౌరవ పౌరసత్వం, కాంగ్రెషనల్ గోల్డ్ మెడల్ లాంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు ఉన్నాయి. ఐదు భాషల్లో అనర్గళంగా మాట్లాడగల మదర్ థెరిసా 1979లో నోబెల్ శాంతి పురస్కారాన్ని అందుకొని 2015లో పోప్ ఫ్రాన్సిస్ చేత "సేయింట్ థెరిసా ఆఫ్ కలకత్తా"గా గుర్తించబడింది. 05 సెప్టెంబర్ 1997 రోజున అమరత్వం పొందింది మథర్ థెరిసా. ఆమె వర్ధంతిని "అంతర్జాతీయ చారిటీ దినం"గా పాటించడం జరుగుతున్నది. పలు దేశాల్లో థెరిసా పేరున సంస్థలు, వీధులు, యూనివర్సిటీ, కాలేజీలు, పాఠశాలలు కూడా నెలకొల్పడం జరిగింది. మానవీయ సేవలకు తన జీవితాన్ని అంకితం చేయడమే కాకుండా లక్షల మంది సేవకుల దళాలను ఏర్పాటు చేసి అమూల్య సేవలను నిరు పేదలకు అందించి, నేటి తరానికి దారి దీపంగా నిలుస్తున్నారు.

# ఉపాధ్యాయులు... జ్ఞానజ్యోతి వెలిగించే దీపస్తంభాలు

భారత దేశంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు. ఈ సంప్రదాయం వెనుక ఉన్న మూలకారణం విశిష్ట తాత్వికుడు, గొప్ప విద్యావేత్త, భారతరత్న గ్రహీత, భారతదేశ రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం. ఆయన ఒకసారి "నా పుట్టినరోజు ప్రత్యేకంగా జరపాల్సిన అవసరం లేదు. కానీ నా సేవలను గౌరవించాలనుకుంటే ఆ రోజు దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోండి" అని అన్న సందర్భం నుండి ఈ దినోత్సవానికి శ్రీకారం చుట్ట బడింది. అప్పటి నుండి ప్రతి ఏడాది కోట్లాది మంది విద్యార్థులు తమ గురువులను సత్కరిస్తూ కృతజ్ఞతా నివాళి అర్పించడం ఆనవాయితీగా మారింది. భారతీయ సంప్రదాయంలో ఉపాధ్యాయుని స్థానం అత్యున్నతమైనది. తల్లిదండ్రులు మనకు జీవనాన్ని ఇస్తే ఉపాధ్యాయులు ఆ జీవనానికి జ్ఞానం, దిశా నిర్దేశం అందిస్తారు. శిష్యుడి ఆలోచన విధానాన్ని తీర్చిదిద్దడమే కాకుండా నీతి, నైతికతలు, విలువలు, సాంస్కృతిక వారసత్వాన్ని బోధించడం ఉపాధ్యాయుని గొప్ప కర్తవ్యంగా భావించ బడింది. అందుకే పురాణాలలో, శాస్త్రాలలో "గురు బ్రహ్మ:, గురు విష్ణుః, గురు దేవో మహేశ్వరః" అని ఉపాధ్యాయుని స్థాయిని దైవస్థాయిలో ఉంచారు. భారతీయ చరిత్రలో అనేక మంది గురువులు సమాజానికి దిశా నిర్దేశకులుగా నిలిచారు. చాణక్య చంద్రగుప్తుని సామ్రాజ్య నిర్మాతగా తీర్చిదిద్దాడు. ఆదిశంకరాచార్యులు భారతీయ ఆధ్యాత్మికతను పునరుద్ధరించారు. ఆధునిక యుగంలో జ్యోతిరావు ఫూలే, సావిత్రీబాయి ఫూలే విద్యా హక్కుల కోసం, ముఖ్యంగా స్త్రీలకు విద్యను అందించేందుకు పోరాడారు. స్వాతంత్ర్యం తర్వాత తొలి విద్యా మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యా విధానానికి బలమైన పునాదులు వేశారు. ఈ తరహా మహనీయుల కృషి ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని మరింత పెంచింది. ఈ రోజుల్లో భారతదేశంలో సుమారు 47 లక్షల మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. ప్రతి సంవత్సరం వారి కృషిని గుర్తించి రాష్ట్రపతి చేత జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేస్తారు. 1962 నుండి ఈ సంప్రదాయం కొనసాగుతూ వస్తోంది. 2024లోనే 130 మంది ఉపాధ్యాయులు ఈ గౌరవాన్ని అందుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండీ ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో ఉపాధ్యాయులు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఒక విశిష్ట ఘట్టం. ఈ



అవార్డులు ఉపాధ్యాయుల సమర్పణకు, శ్రమకు సామాజిక గుర్తింపును కల్పిస్తున్నాయి. అయితే నేటి యుగంలో ఉపాధ్యాయ వృత్తి సవాళ్లతో నిండినదే. సాంకేతిక పరిణామం వలన విద్యార్థులకు అపారమైన సమాచారం అందుబాటు లోకి వచ్చింది. కానీ ఆ సమాచారాన్ని సరైన జ్ఞానంగా మార్చి, ఉపయోగకర దిశలో వినియోగించడం నేర్పేది మాత్రం ఉపాధ్యాయుడే. తల్లిదండ్రులు, సమాజం నుంచి విద్యార్థులపై అధిక మార్కులు, ర్యాంకుల కోసం ఒత్తిడి పెరుగుతున్న క్రమంలో ఉపాధ్యాయులు కేవలం బోధకులే కాకుండా మానసిక బలాన్ని అందించే మార్గదర్శకులుగా మారాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంతాల్లో వనరుల కొరత, మౌలిక సదుపాయాల లేమి కారణంగా అక్కడి ఉపాధ్యాయులు అనేక పాత్రలు పోషిస్తూ విద్యా యజ్ఞాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. జాతీయ విద్యా విధానం 2020 ప్రవేశంతో పాఠ్య పద్ధతుల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుం టున్నాయి. విద్యార్థి కేంద్రిత బోధన, నైపుణ్యాభివృద్ధి, సృజనాత్మక ఆలోచనలపై దృష్టి పెట్టాల్సిన అవసరం వచ్చింది. ఈ కొత్త విధానాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు సరికొత్త శిక్షణలు పొందుతూ, సాంకేతిక వనరులు వినియోగిస్తూ ముందుకు సాగుతున్నారు. విద్యావేత్త డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఒకసారి "ఒక గొప్ప ఉపాధ్యాయుడు దేశ భవిష్యత్తును నిర్మించ గలడు. విద్యార్థి మనసులో మంట వెలిగించగల శక్తి గురువుకే ఉంటుంది" అన్నారు. మహాత్మా గాంధీ "విద్య అనేది మనిషి శరీర, మానసిక, ఆత్మిక పరిమాణాల సమగ్ర అభివృద్ధి" అని చెప్పిన మాట ఉపాధ్యాయుని పాత్రను మరింత స్పష్టంగా తెలియజేస్తుంది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు తమ గురువులను సత్కరించడం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ఒక సంప్రదాయంగా మారింది. విద్యార్థులు ఒక రోజు పాటు ఉపాధ్యాయుల పాత్రను పోషించడం ద్వారా గౌరవాన్ని వ్యక్తపరుస్తారు. ఇది గురువుల పట్ల కృతజ్ఞతా భావాన్ని మాత్రమే కాక, ఉపాధ్యాయ వృత్తి గొప్పదనాన్ని గుర్తు చేస్తుంది. సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందినా, కృత్రిమ మేధస్సు ఎంత విస్తరించినా ఉపాధ్యాయుని స్థానాన్ని మరెవ్వరూ భర్తీ చేయలేరు. యంత్రాలు సమాచారం అందించగలవు కానీ ఆ సమాచారాన్ని సద్వినియోగం చేసుకోవడం నేర్పేది మాత్రం ఉపాధ్యాయుడే. అందువల్ల ఉపాధ్యాయ దినోత్సవం కేవలం ఒక వేడుక కాదు. ఇది సమాజాన్ని జ్ఞానవంతం చేసి, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయుల మహోన్నత సేవలకు సమాజం తరపున అర్పించే కృతజ్ఞతా నివాళి.

# గురుః సాక్షాత్ పరబ్రహ్మా!

ఒక సామాన్య మానవున్ని ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేర్చగల ధీర మేధావి గురువు. తొలి అక్షరం దిద్దించడం, వ్యక్తిత్వ వక్రగుణాలను సవరిస్తూ, సన్మార్గాలను చూపుతూ, అత్యున్నత స్థాయికి ఎదిగే వరకు మన వెంట నిడిచి, వెన్నెముకలా నిలిచి, నిరాశలో ఆశల విత్తులు నాటుతూ, కొవ్వత్తిలా తను కరిగిపోతూ రేపటి తరానికి దారి దీపంగా నిలుస్తూ, తడబడినపుడు ఊత కర్రగా మారగల మహోన్నత దైవ రూపం, నడిచే ఆదర్శాల నిధి గురువు మాత్రమే. పాఠ్యాంశాలను బోధిస్తూ, వెన్నుతట్టి నడక, నడతల్ని నేర్పుతూ, జ్ఞానోదయాన్ని కలిగించగల నిస్వార్థ జీవి ఉపాధ్యాయుడు. ఢిల్లీకి రాజైన సద్గురువుకు పాదాభివందనం చేసేది భాద్యతగల శిష్యుడే. పెరిగే మొక్కకు ఊత కర్ర ఉపాధ్యాయుడు. భగవంతుడితో భక్తుడి సంబంధం లాంటిదే గురు శిష్యుల పరమ పవిత్ర సంబంధం. గురువులు సృష్టి కర్త వంటి వారు. విద్యార్థికి జ్ఞానాన్ని అందించి, కొత్త విషయాలను నేర్పించే పాత్రను పోషిస్తారు. గురువు మార్గ నిర్దేశనం చేస్తూ, మోక్షం వైపు నడిపిస్తారు. గురువు పరంధాముడు, అజ్ఞాన చీకట్లను చిదిమేసి జ్ఞానోదయం కలిగించే వారు. గురువు పరివర్తకుడు, భవిష్యత్తు తీర్చిదిద్దే మేధావి. ఉపాధ్యాయుడు రేపటి తరం నిర్మాతలు. తరగతి గదుల్లోనే జాతి నిర్మాణం జరుగుతుంది. గురువుకను నమ్మిన శిష్యుడికి ఎదురుండదు. గురువు ప్రాధాన్యాన్ని గుర్తించిన డా: సర్వేపల్లి రాధాకృష్ణన్ సూచన మేరకు తన పుట్టిన రోజును భారతదేశ "జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం (నేషనల్ టీచర్స్ డే)"గా పాటించడం 1992 నుంచి ఆనవాయితీగా మారింది. విజ్ఞానం, లోక జ్ఞానం, వ్యక్తిత్వ వికాసం, వివేకం, విద్యాబుద్ధులు, శాస్త్రీయ దృక్పథం, మంచి అలవాట్లు, ప్రేరణ కల్పించడం, పొరపాట్లను నిర్దయగా సవరించడం, కెరీర్ నిర్మించడం లాంటి బహుముఖీల లక్ష్యాలను మదిలో నింపుకొని తమ విధులను సక్రమంగా, పవిత్రంగా నిర్వహించే గురువులు శిష్యుల దృష్టిలో బ్రహ్మ సమానులే. పుస్తకాల్లో పాఠాలను మాత్రమే బోధించే వారు సాధారణ ఉపాధ్యాయులు. పాఠ్యాంశాలతో పాటు హృదయపూర్వకంగా విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే మహాముభావులు మాత్రమే సద్గురువులు. పిల్లల్లో దయ, కరుణ, ఉత్సుకత, ధైర్యం, ఆత్మ విశ్వాసం, క్రమశిక్షణ అనబడే విత్తులు నాటి నీడనిచ్చే మహా వృక్షాలుగా మార్చగల మహోన్నతులు సద్గురువులు. ఓపిక, బేషరతు త్యాగాల ప్రతిరూపం ఉపాధ్యాయులు. 05




సెప్టెంబర్ 1888 రోజున తికుత్తని, తమిళనాడులో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన రాధాకృష్ణన్, చిన్నతనం నుంచే అత్యుత్తమ విద్యార్థిగా పేరు తెచ్చుకున్నారు. పాఠశాల విద్య అనంతరం మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో ఉన్నత విద్య పూర్తి చేశారు. అనంతరం మైసూర్ యూనివర్సిటీ, కలకత్తా యూనివర్సిటీల్లో అధ్యాపకుడిగా సేవలు అందించిన పిదప ఆంధ్ర, ఢిల్లీ, బెనారస్ హిందూ యూనివర్సిటీలకు విసిగా సేవలు అందించారు. ఆక్సఫర్డ్, చికాగో యూనివర్సిటీలతో పాటు యునెస్కో బోర్డులో తన సత్తా చాటారు. డా: రాధాకృష్ణన్ అద్వితీయ మేధో సంపత్తిని గుర్తించిన భారత ప్రభుత్వం 1952లో భారత ఉపరాష్ట్రపతిగా ఎంపిక చేసుకోవడం జరిగింది. అదే క్రమంలో 1954లో దేశ రెండవ రాష్ట్రపతిగా 1967 వరకు విశేష సేవలు అందించారు. యునెస్కో చొరవతో 05 అక్టోబర్న ప్రతి ఏట "ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం" జరుపుకోవడం కూడా కొనసాగుతున్నది. 1954లో భారత రత్న స్వీకరించిన రాధాకృష్ణన్, 16 పర్యాయాలు నోబెల్ సాహిత్య బహుమతికి, 11 సార్లు నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ అయ్యారు. ఫిలాసఫీలో లోతైన పరిజ్ఞానం కలిగిన రాధాకృష్ణన్, తన జీవితకాలంలో పలు ప్రఖ్యాత పుస్తకాలు రచించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం వేదికగా మన గురువులకు కృతజ్ఞతలు తెలపడం, వారి దీవెనలు పొందడం, వారిని మనస్ఫూర్తిగా సన్మానించడం, సుదూర ప్రాంతాల్లో ఉన్న ఉపాధ్యాయులకు ప్రేమపూర్వకంగా ఉత్తరాలు రాయడం, విద్యాలయాల్లో సెల్ఫ్ గవర్నమెంటు డే పాటించడం, వారి సేవలను కొనియాడడం, విద్యాలయాల్లో పలు పోటీలను నిర్వహించడం లాంటి పలు కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. నిస్వార్థ ప్రేమ, గౌరవం, కృతజ్ఞతలను తెలు పడానికి ఈ వేదిక ఎంతగానో ఉపకరిస్తుందని గమనించాలి. కంచే చేనును మెసినట్లు, నేటి ఉపాధ్యాయుల్లో కొందరు విధులను నిర్లక్ష్యం చేయడం, విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించడం, విధి నిర్వహణలో ఆల్కహాల్ సేవించడం, కాలక్షేపం కోసం ఉద్యోగం చేయడం, అభ్యంతరకరంగా ప్రవర్తించడం అత్యంత విచారకరం. రేపటి తరం నిర్మాతలుగా నేటి ఉపాధ్యాయులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి డిజిటల్-ఏఐ తరగతి గదుల్లో సాంప్రదాయంతో బోధనలు చేయడానికి ముందుకు రావాలని, ప్రతి విద్యార్థిని బాధ్యతగల పౌరులుగా మార్చడానికి కృషి చేయాలని కోరుకుందాం.

## పత్రికల పంపిణీలో పేపర్ బాయ్స్ నిరుపమాన సేవలు

ఆధునిక సమాజంలో ప్రింట్ మీడియా కన్నా సోషల్ మీడియా వేగవంతంగా ముందుకు సాగుతోంది. స్మార్ట్ ఫోన్ లు అందుబాటు లోకి వచ్చాక డిజిటల్ యుగంలో సామాజిక, డిజిటల్ మాధ్యమాల ప్రభావం నానాటికీ పెరిగిపోతోంది. అప్డేట్స్ తో వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్ మాధ్యమాల ద్వారా విషయం వెనువెంటనే బహిరంగం అవుతుండగా, ప్రింట్ మీడియా వాటి వేగానికి, టెక్నిక్స్ కు పోటీ పడలేక పోతోంది. లైవ్ వీడియోలతో వస్తున్న అంశాలు, బ్రేకింగ్ న్యూస్ కోసం అధిక సంఖ్యాకులు ప్రభావితులు అవుతున్నారన్నది వాస్తవం. నేటి వార్త తెల్లవారి మార్కెట్ లోకి ప్రచురితం అయి వచ్చే సాంప్రదాయ పత్రికల కోసం చాలామంది ఎదిరి చూసే పరిస్థితులు కనిపించడం బాధాకరం. ఒకనాడు నిత్యం ప్రపంచంలో ఏ మూల ఏమి జరిగినా ప్రజలకు వార్తా పత్రికలు మాత్రమే చెరవేసేవి. ప్రభుత్వాలకు ప్రజలకు మధ్యవర్తిత్వం వహిస్తూ వారథులుగా పత్రికలు పని చేసేవి. ప్రజా బాహుళ్యానికి నిత్యం చైతన్య పరుస్తూ, ప్రగతికి బాటలు వేసేవి. అలాంటి స్థితిలో పత్రికలు పాఠకునికి చేర్చడంలో కీలక పాత్ర పోషించింది నిస్సందేహంగా పేపర్ బాయ్. తొలి పేపర్ బాయ్‌గా గుర్తింపు పొందిన బార్నీ ఫ్లాహెర్టీ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా సెప్టెంబరు 4న అంతర్జాతీయ పేపర్‌బాయ్ దినోత్సవం జరుపుతున్నారు. నియమిత స్థలాల్లో పాత్రికేయులు ఆహరహం శ్రమించి, సేకరించి పంపిన వార్తలను ఉప సంపాదకులు సరిచేసి, సంపాదకుని ఆమోద ముద్ర పడిన తర్వాత ముద్రణకు రంగం సిద్ధం చేశాక, ముద్రిత దిన పత్రికలను పాఠకులకు చేరవేయడంలో పేపర్‌బాయ్‌ల కష్టాలు, ఇబ్బందులు అందరికీ తెలిసిందే.

# వైసిపి వీడారు...టిడిపిలో చేరారు

- బుచ్చి రూరల్ మండలంలో వైసిపి ఖాళీ
- ఎమ్మెల్యే ప్రశాంతమ్మ సమక్షంలో టిడిపిలో చేరికలు
- కొత్త పాత టిడిపి నాయకులు పరస్పర సమన్వయంతో పని చేసుకోవాలి.
- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నాయకులు పని చేయాలి.
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.



**సెప్టెంబర్ 4 నెల్లూరు జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి** చంద్రబాబు నాయుడు గారి ప్రజారంజక పాలనకు ఆకర్షితులై వైసిపి నాయకులు టిడిపిలో చేరుతున్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. బుచ్చిరెడ్డి పాళెం రూరల్ మండలం నాగమాంబాపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఒంటేరు శ్రీహరి పులి విజయ్‌కుమార్, యరగల శ్రీనివాసులు, అంబాటి శ్రీనివాసులు, షేక్ నాగూర్, బి. శశిదర్, షేక్ మౌలాలి, గడ్డం శివ, జి. శ్రీనివాసులు, షేక్ షారుఖ్, కరీంపాటి చంద్ర, చినిగి వంశీ, అంబటి చైతన్య, ముక్కు శ్రీనివాసులు తదితర ముఖ్య నాయకులు నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని విపిఆర్ నివాసంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి సమక్షంలో వైసిపి వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ కొత్త పాత నాయకులు పరస్పర సమన్వయంలో కలిసి పని చేసుకోవాలని సూచించారు. ప్రజలతో మమేకమై సచివాలయ సిబ్బంది సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఐకమత్యంగా గ్రామాభివృద్ధికి పాటు పడాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు కొత్తగా టిడిపిలోకి చేరిన వైసిపి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గార్లు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాము టిడిపిలో చేరుతున్నట్టు నాగమాంబాపురం నాయకులు తెలిపారు. వేమిరెడ్డి దంపతుల నాయకత్వంలో పని చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి సీనియర్ నాయకులు బీదా గిరిధర్, బుచ్చి మండల టిడిపి నాయకులు పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, కోడూరు కమలాకర్ రెడ్డి, బత్తల హరికృష్ణ, మోర్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధి గణపతి ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలి

గణనాథుని మండపాన్ని సందర్శించిన దీన్నేపాడు ఇంచార్జ్ వైఎస్ఆర్సిపి యువ నాయకులు గజేంద్ర రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 4 ( ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండలంలో దీన్నేపాడు గ్రామంలో బెస్తపల్లి సిద్ధి గణపతి ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని వైఎస్ఆర్సిపి యువ నాయకులు గజేంద్ర రెడ్డి సందర్శించి వినాయకుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గజేంద్ర రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. సకల విఘ్నాలను తొలగించి దేవుడిగా దేవతలందరిలో తొలి పూజలు అందుకునే విగ్నేశ్వరుడుగా , గణాలన్నింటికీ అధిపతిగా గణపతిగా గణనాధుని కొలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టి పోయిన మోహన్ బాబు , కడప రామచంద్ర, జింక రమేష్, శివ శంకర్, శీను, ఫిరోజి, గణేష్, లక్ష్మయ్య, కృష్ణయ్య, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటిలో విజిలెన్స్ దాడులు

అక్రమ వ్యాపారం చేస్తున్న చౌక దుకాణం సీజ్

**రూ. 2.63 లక్షల విలువైన రేషన్ బియ్యం, పంచదార సీజ్**



**రాయచోటి సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** అక్రమ వ్యాపారం చేస్తున్న చౌక దుకాణం సీజ్ రూ. 2.63 లక్షల విలువైన రేషన్ బియ్యం, పంచదార సీజ్ అన్నమయ్య జిల్లా, రాయచోటి పట్టణం, అలీమాబాద్ వీధిలోని చౌక దుకాణం 10లో విజిలెన్స్ అధికారులు గురువారం ఉదయం ఆకస్మికంగా దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో రూ. 2.63 లక్షల విలువచేసే 5,362 బస్తాల రేషన్ బియ్యం, 341కేజిల పంచదారను విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. ఈ రేషన్ డీలర్ అంజాద్ అలీకి చెందినవిగా అధికారులు తెలిపారు. డీలర్ కాకుండా అబ్రార్ ఉల్ హుక్ అనే వ్యక్తి అక్రమంగా విక్రయిస్తుండగా దాడులు జరిపామన్నారు. ఈ దాడుల్లో కడప విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ సీఐ నాయకుల నారాయణ, డిసిటిఓ బాబు మోసెస్, విజిలెన్స్ అధికారి టిప్పుసుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో డ్రైవింగ్ లైసెన్స్ సైబర్ క్రైమ్స్ పై అవగాహన కార్యక్రమం






**రాయచోటి సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినీ%-%విద్యార్థుల కోసం డ్రైవింగ్ లైసెన్స్ ప్రాముఖ్యత మరియు సైబర్ క్రైమ్స్ నివారణ అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయచోటి పట్టణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్. కుళ్లాయప్ప హాజరై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రతి వాహనదారుడికి చట్టబద్ధమైన డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. లైసెన్స్ లేకుండా వాహనం నడపడం చట్టవిరుద్ధం మాత్రమే కాకుండా ప్రమాదకరం కూడా. యువత తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలి. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం అలవాటు చేసుకోవాలి. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్ ప్రాణాలతో పాటు భవిష్యత్తును కూడా ప్రమాదంలో పడేస్తాయి" అని ఆయన హెచ్చరించారు. అలాగే, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తప్పనిసరిగా పాటించాలని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ వినియోగం చేయరాదని సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన వారిపై తీసుకునే చట్టపరమైన చర్యలను దృశ్యరూపంలో విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ ఆయన తెలిపారు "ప్రస్తుత డిజిటల్ యుగంలో ఫేక్ కాల్స్, ఫిషింగ్ మెసేజ్‌లు, సోషల్ మీడియా మోసాలు, బ్యాంకింగ్ మోసాలు రోజురోజుకి పెరుగుతున్నాయి. వ్యక్తిగత సమాచారం, ఓటీపీ, పాస్‌వర్డ్, ఆధార్, బ్యాంక్ వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దు. అనుమానాస్పద లింకులు, అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్టులను వెంటనే నివారించాలి. ఏదైనా సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్ లేదా లో ఫిర్యాదు చేయాలి" అని ఆయన విద్యార్థులను జాగ్రత్త చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ "ఈ తరహా అవగాహన కార్యక్రమాలు విద్యార్థులలో చట్టపరమైన అవగాహన పెంచి, బాధ్యతాయుత పౌరులుగా సమాజంలో అడుగుపెట్టేలా చేస్తాయి. సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడం, రోడ్డు భద్రతను కాపాడుకోవడం ప్రతి విద్యార్థి కర్తవ్యం" అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్యం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్. కుళ్లాయప్ప గారిని సన్మానించింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ అధికారి రెడ్డయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం అక్రమ రవాణా కేసులు తప్పించుకు తిరుగుతున్న నిందితుడు అరెస్ట్



**మదనపల్లె సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** కర్ణాటక లిక్కర్ కేసులో తప్పించుకు తిరుగుతున్న నిందితున్ని అరెస్టు చేసినట్లు, బి.కొత్తకోట సీఐ కె.గోపాల్ రెడ్డి గురువారం తెలిపారు. మదనపల్లె మండలం, సీటీఎం నేతాజీకాలనీకి చెందిన ఏ.కిరణ్ కుమార్(30) 2023లో కర్ణాటక నుంచి అక్రమంగా మద్యం తరలిస్తుండగా, కేసు నమోదు అయిందన్నారు. ఈ కేసులో తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిని తంబళ్లపల్లి వద్ద అరెస్టుచేసి, స్థానిక కోర్టులో హాజరుపరచగా, రిమాండు విధించినట్లు తెలిపారు.

# గణనాధుని ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలి

పాత రాయచోటి లో కొలువు తీరిన గణపతి మండపాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.





**రాయచోటి సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** గణనాధుని ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాయచోటి పట్టణం పాత రాయచోటి లో కొలువు తీరిన గణపతి మండపాన్ని గురువారం శ్రీకాంత్ రెడ్డి సందర్శించారు. వినాయకుడి కి ప్రత్యేక పూజలు గావించారు. తీర్థ ప్రసాదాలు అందించి శ్రీకాంత్ రెడ్డి ని దుస్సాలువతో సత్కరించారు. గణనాధుని కృపతో ప్రజలందరూ సుభిక్షంగా,సంతోషంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. శ్రీకాంత్ రెడ్డి చేతులమీదుగా అన్నదాన కార్యక్రమ ప్రారంభం అన్నదానం మహాదానమని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా స్థానిక కౌన్సిలర్ గువ్వల లక్ష్మీదేవి, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంను శ్రీకాంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభింప చేశారు. వైఎస్ఆర్ సిపి కార్యకర్త గువ్వల జగదీశ్ నివాసంలో తేనీటి విందు.. వైఎస్ఆర్ సిపి కార్యకర్త గువ్వల జగదీశ్ నివాసంలో ఇచ్చినతేనీటి విందును శ్రీకాంత్ రెడ్డి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తబ్రేజ్, సీనియర్ నాయకులు అష్రఫ్ అలీఖాన్,అన్నా సలీం, బీసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, కొత్తిమీర ప్రసాద్, రాజా గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ తిరుపాల్ నాయుడు, ట్రేడ్ యూనియన్ అశోక్ ,పట్టణ యూత్ అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్ ,జగన్,సాకేరెడ్డి ఆంజనేయులు, నాగసుబ్బయ్య, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వృద్ధురాలు దుర్మరణం




**మదనపల్లి సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** కారు ఢీకొని వృద్ధురాలు దుర్మరణం చెందిన విషాదకర సంఘటన గురువారం మదనపల్లి మండలంలో జరిగింది.. తాలూకా సిఐ కళా వెంకటరమణ కథనం మేరకు.. మండలంలోని తట్టివారి పల్లికి చెందిన లేట్ జె.జయపాల్ భార్య జే. దేవిక (62), తన ఇంటికి సమీపంలో ఉన్న ఓ వైసిపి నాయకుడు ఇంటికి సొంత పనిపై వెళుతుండగా, అక్కడి నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద దేవికను కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దేవిక తీవ్రంగా గాయపడింది. బాధితురాలని కుటుంబీకులు వెంటనే స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం తిరుపతి రుయాకు వెళ్లాలని డాక్టర్లు చెప్పడంతో, రుయాకు తరలించే లోపే దేవిక మృతి చెందినట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ చెప్పారు

## శ్రీ చౌడేశ్వరిఅమ్మ డ్వాక్రా గ్రూప్ లో మూడు లక్షల27 వేల రూపాయలు పై విచారణ జరిపించాలని హ్యూమన్ రైట్స్ డిమాండ్

శెట్టిపల్లి సాయికుమార్ హ్యూమన్ రైట్స్ స్టూడెంట్ సెల్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు



**రాయచోటి సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి సరస్వతి నగర్ శ్రీ చౌడేశ్వరమ్మ డ్వాక్రా గ్రూప్ లో11.1.2024వ తేదీన 12 లక్షల రూపాయలు డ్వాక్రా మహిళలకు లోన్ మంజూరు అయినది. డ్వాక్రాలో పదిమంది సభ్యులు నిబంధనల ప్రకారం ఉండాలి కానీ ఈ గ్రూపులో మాత్రం 9 మంది మాత్రమే ఉండారని చెప్తున్నారు. అయితే 12 లక్షల రూపాయల లో ఒక్కొక్కరికి 97,000 మాత్రమే అకౌంట్లో డబ్బులు జమ చేశారు. ఒక సభ్యురాలి డబ్బులు ఏమయ్యాయో తెలియడం లేదు. మిగిలిన 32,7000 డబ్బులు ఏమి చేశారన్న విషయంపై మెప్మా పిడి గారు విచారణ జరిపించాలి. అదేవిధంగా నెలవారి డాక్రాలో కట్టాల్సినటువంటి డబ్బులు కూడా ఒక నెలలో ఒకలాగా ఇంకొక నెలలో మరొక లాగా డబ్బులు కడుతున్నారు. ఎందుకు ఈ విధంగా కడుతున్నారో అర్థం కాని పరిస్థితి 12 లక్షలు లోను కు ముందు 15800 పొదుపు కోసం మరియు 12 లక్షలు రావాలంటే పాత గ్రూపు ఉండాలని డబ్బులు కట్టించుకున్నారు. మిగతా డబ్బులు ఎక్కడికి పోయిందని అడిగితే పొంతన లేని సమాధానం చెబుతున్నారు ఇలా మరెన్నో గ్రూపులలో జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి తక్షణం ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలి. మెప్మా సిబ్బంది అండదండలు ఉన్నాయి. తక్షణం గ్రూప్ సంబంధించిన మినిట్స్ బుక్కులను పరిశీలన చేసి మిగిలిన డబ్బులు. అన్నింటిపై సమగ్ర విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ స్టూడెంట్ సెల్ గా కోరుతున్నాం ఈ కార్యక్రమంలో భాను, నరేష్ లు పాల్గొన్నారు

## ఓణీల ఫంక్షన్ లో పాల్గొన్న మండిపల్లి



**రాయచోటి సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణం లోని మదనపల్లి రోడ్డు గ్రీన్ ల్యాండ్ కాలనీ కి చెందిన చీపాటి శ్రీనివాసులు రెడ్డి కుమార్తె ఓణీల ఫంక్షన్ కు ముఖ్య అతిధి గా టీడీపీ నాయకులు డాక్టర్ శ్రీ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" గారు పాల్గొని ఆ చిన్నారిని నిండు మనసుతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో పలువురు టీడీపీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

# అప్పుల ఊబిలో ఆంధ్ర రాష్ట్రం

**అప్పులు చేయడంలో దేశంలోనే నెంబర్ 1 చంద్రబాబు గారు**
**అభివృద్ధి శూన్యం అప్పుల్లో చేయడంలో నెంబర్ వన్**
**బాబు గారు అప్పు చేస్తే సింగపూర్ జగన్ గారు అప్పు చేస్తే శ్రీలంక**
**వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిది . సిబ్యాల విజయభాస్కర్**

**రాయచోటి సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** భారతదేశంలోనే అప్పులు చేయడంలో ఆంధ్ర రాష్ట్రం నెంబర్ వన్ గా నిలిపిన చంద్రబాబు గారు వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్.గురువారం మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఐదేళ్ల పాలనలో మూడు లక్షల కోట్ల అప్పు చేస్తే. చంద్రబాబు నాయుడు గారు కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కాకముందే 3 లక్షల కోట్ల అప్పులను దాటిపోయారు అయ్యా చంద్రబాబు గారు ఆరోజు జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ 3 లక్షల కోట్ల అప్పు చేస్తే ఆంధ్ర రాష్ట్రం మరో శ్రీలంక అయింది అన్నారు. మరి ఈరోజు కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలో అవుతున్న ఇప్పటికే మీరు మూడు లక్షల కోట్ల అప్పు తెచ్చారు ఆ డబ్బులు ఏమి చేశారో ఎవరు అడగరు పచ్చ మీడియాకు అసలు కనపడదు. రాష్ట్ర మొత్తం రైతులందరూ రోడ్లమీదకి ఎక్కి ఎరువులకోసం పడిగాపులు కాస్తున్నారు.ప్రతి రైతు పరిస్థితి ఇలాగే ఉన్నది మామిడి రైతులు. ఉల్లి రైతులు. పోవాకు రైతులు. మిర్చి రైతులు. చినా రైతులు. వరి రైతులు.పత్తి రైతులు. ఇలా ప్రతి రైతు రోడ్లెక్కి. ధర్నాలు చేస్తున్న పట్టించుకున్న పాపాన పోలేదు కానీ చంద్రబాబు గారు అప్పులు చేయడం మాత్రం ఆపడం లేదు చంద్రబాబు ప్రభుత్వం.16 నెలల్లో 3 లక్షల కోట్లు అప్పు చేసిన చంద్రబాబు..మరి 60 నెలల్లో 3 లక్షల కోట్లు అప్పు చేసిన జగన్ ప్రభుత్వం. ఈరోజు బాబు గారు అప్పు చేస్తే సింగపూర్ అవుతుంది. ఆరోజు జగన్మోహన్ రెడ్డి గారు అప్పు చేస్తే శ్రీలంక అవుతుంది. పచ్చ మీడియా కూటమి నాయకులకు ఇవి కనపడవు. భారీగా అప్పు తెచ్చిన కూటమి ప్రభుత్వం. రిజర్వ్ బ్యాంక్ సెక్యూరిటీల వేలం ద్వారా అప్పుల సమీకరణ.ఈ అప్పుతో 3 లక్షల కోట్లకు చేరిన చంద్రబాబు ప్రభుత్వం.ఏపీ చరిత్రలో ఎన్నడూ లేనంత దారుణంగా అప్పులు. సూపర్ సిక్స్ ప్రధాన హామీలు అమలు చేయని చంద్రబాబు. రికార్డ్ స్థాయిలో అప్పులు తీసుకొస్తున్నరూ. అప్పుల్లో దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిన చంద్రబాబు ప్రభుత్వం. ఇంతవరకు సూపర్ సిక్స్ హామీల అమలు చేసిన పాపాన పోలేదు ఏడాదికి మూడు సిలిండర్ అన్నారు 16 16 నెలలకు ఒక్క సిలిండర్ సరిగ్గా ఇచ్చిన పాపాన పోలేదు. మహిళల ఫ్రీ బస్సుకు ఎన్నో కోతలు. మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తానన్న మాట మరిచారు. నిరుద్యోగికి 3000 రూపాయలు ఇస్తానన్న మాట మరిచారు. 20 లక్షలు ఉద్యోగాలు ఇస్తానన్న మాట మరిచారు. బీసీ ఎస్టీ ఎస్టీలకు 50 ఏళ్లకు పింఛన్ ఇస్తామన్న మాట మరిచారు. ఇంకా ఎన్నో



హామీలు మరిచారు కానీ. అప్పులు చేయడం మాత్రం మానడం లేదు. అభివృద్ధి నిల్లు అప్పులు మాత్రం ఫుల్లు.నాడు వైన్ షాపు లు ముందు మందు బాబులను జగనన్న లైన్ లో నుంచో పెట్టాడు నేడు యూరియా కోసం రైతన్నలను లైన్ లో నుంచో పెట్టాడు చంద్రబాబు గారు ఏది మంచి ప్రభుత్వం ప్రజలు గమనించాలి అని. వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు

# రాజకీయాలకు అతీతంగా రైతులను ఆదుకోవాలి:

**మాజీమంత్రి శ్రీరంగనాథరాజు**
**ఎరువుల కొరతను వైసీపీ కార్యకర్తలే సృష్టిస్తున్నారనడం విడ్డూరం**
**పెనుమంట్ర మండలంలో డీసీఎంఎస్ గోడౌన్ నుండి యూరియా దారి మళ్లింపు**
**కూటమి ప్రభుత్వంలో విత్తనాలు, ఎరువులు, పంట నష్టపరిహారం, పంట భీమా లేవు**
**ఇరిగేషన్ మంత్రి నియోజక వర్గంలో వర్షాలకు పంటల ముంపు, పలుచోట్ల సాగునీటి ఎద్దడితో ఎండిన నారుమళ్లు**
**లాభసాటి వ్యవసాయానికి ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించాలి**



**ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ పోడూరు, సెప్టెంబర్ 4 :** రాజకీయాలకు అతీతంగా రైతులని ఆదుకోవాలని మాజీమంత్రి, పిఐసి సభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోడూరు మండలం తూర్పు పాలెం పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలతో కలిసి రైతు పథకాలు, యూరియా కొరతపై పాతికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీ రంగనాథరాజు మాట్లాడుతూ ఆచంట నియోజవర్గం అంటేనే వరి, కొబ్బరి, కూరగాయల పంటలకు నెలవు అన్నారు. నియోజకవర్గంలో సన్న, చిన్నకారు, కౌలు రైతులేనని, కూటమి ప్రభుత్వంలో ఎరువులు, పంట నష్టపరిహారం, పంట బీమా లేవని విమర్శించారు.ప్రజా సమస్యలను ఎత్తిచూపేది ప్రతిపక్ష పార్టీలేనని రాష్ట్రంలో ఎరువులకు కొరత లేదని, కేవలం వైసీపీ కార్యకర్తలే కొరతను సృష్టిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం విడ్డూరమని విమర్శించారు. పెనుమంట్ర మండలంలో డీసీఎంఎస్ గోదాము నుండి రైతులకు అవసరమైన యూరియాను మళ్లించారని ఆరోపించారు. నియోజకవర్గంలో అంతా చిన్న, సన్నకారు, కౌలు రైతులే అధికమని ఇబ్బందులు పడుతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంట దిగుబడికి ఎరువులు సకాలంలో వేయాలన్నారు. గోదావరి పరివాహ ప్రాంతమైన ఆచంట నియోజకవర్గంలో ఖరీఫ్ వరిచేలకు నీళ్లు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే సముద్రంలోకి వృధాగా పోతుందన్నారు. ఆచంట నియోజకవర్గంలోని ఆచంట, పెనుగొండ మండలాల్లో నారుమళ్ళకు నీరు ఎండిపోయిన దుస్థితి నెలకొంది అన్నారు. ఇరిగేషన్ మంత్రి నియోజకవర్గంలోనే డ్రైయిన్ల వల్ల ముంపు, నీటి ఎద్దడి వల్ల నారుమళ్లు ఎండి రైతులు ఇబ్బంది చెందారన్నారు.రైతులు లాభసాటి వ్యవసాయం చేసేందుకు ప్రభుత్వాలు ముందు చూపుగా వ్యవహరించాలన్నారు. రైతులకు ఏమి కావాలన్నది ప్రభుత్వం ముందుగానే సమాలోచన చేయాలన్నారు గ్రామాల్లో రైతులు నాయకుల ద్వారా ఎరువుల సమస్యను తీవ్రంగా ఉందని, ప్రభుత్వానికి తెలియజేసే విధంగా ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.ఈ నెల 9న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు జిల్లాల వారీగా ఆర్డిఓ కార్యాలయాల వద్ద రిప్రజెంటేషన్లు సమర్పించేందుకు జరుగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రైతులు, నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని శ్రీరంగనాథరాజు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్లు జక్కం చెట్టి చంటి, గూడూరి దేవేంద్రుడు, నల్లిమిల్లి బాబిరెడ్డి, కర్రి వెంకటనారాయణ రెడ్డి వాసు, కర్రీ వేణుబాబు, సర్పంచులు సుంకర సీతారాం, బుర్ర రవికుమార్, ఇళ్ల లక్ష్మి చంద్రిక, గుబ్బల ఉషారాణి, జక్కం శెట్టి శ్రీరాములు, పార్టీ నాయకులు కోట వెంకటేశ్వరరావు, దంపన బోయిన బాబురావు, పోతుమూడి రామచందర్రావు, చిటికెన బాబి, చింతపల్లి గురు ప్రసాద్, పులిదిండి వెంకటేశ్వర్లు, గుబ్బల వీరబ్రహ్మం, గుడాల చంటి, వీధి ప్రవీణ్, భూపతి రాజు శ్రీనివాస్ రాజు, దొంగ దుర్గాప్రసాద్, కీర్తి తాతాజీ, పడాల అబ్బు, కుక్కల సూరిబాబు, గణేశుల సుబ్బారావు, ముత్యాల నాగేశ్వరరావు, పెచ్చేటి సత్యనారాయణ, కుక్కల కిరణ్, దొమ్మేటి రాంబాబు, వాళ్ల రాజారావు, రావి నాగరాజు, రావి రత్నకుమార్, కొవ్వూరి చిన్న రెడ్డి, నారిన బాబులు, ఏనుగుపల్లి వరప్రసాద్, గొట్టుముక్కల ఏసురత్నం, మేడిచర్ల పండు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్లలో ఎమ్మార్పీఎస్ కొత్త పదవుల నియామకాలు

**దూపాటి వెంకటేశ్వర్లు నియోజకవర్గ అధ్యక్షుడు,**
**పంది డేవిడ్ రాజు పట్టణ అధ్యక్షుడు**

**బాపట్ల సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురు పాటి బ్రహ్మయ్య ఆదేశాల మేరకు గురువారం బాపట్ల నియోజకవర్గంలో కొత్త పదవుల నియామకాలు జరిగాయి. ఈ సందర్భంగా దూపాటి వెంకటేశ్వర్లును బాపట్ల నియోజకవర్గ అధ్యక్షుడిగా, పంది డేవిడ్ రాజును మాదిగ యువసేన బాపట్ల మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తూ సమితి నిర్ణయం తీసుకుంది. నియామక సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు సౌపాటి ప్రసాదరావు, ఏటుకూరి విజయ్ సాంబశివరావు, ఈపూరి నాని, సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య, కె.దాసు, కె.బాలాజీ తదితరులు నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మాదిగ రిజర్వేషన్ హక్కుల సాధన కోసం సమితి నిరంతరం కృషి చేస్తోందని, పేద, వెనుకబడిన వర్గాల కోసం కొత్తగా నియమించబడిన అధ్యక్షులు పట్టణం మరియు నియోజకవర్గ స్థాయిలో ఉద్యమాన్ని బలోపేతం చేస్తారని అభిప్రాయపడ్డారు. సమితి ఆవిర్భావం నుండి నిరుపేద మాదిగల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధి కోసం కృషి చేస్తోందని, కొత్త బాధ్యతలు స్వీకరించిన నాయకులు ఆ లక్ష్యాలను సాకారం చేయడంలో ముందుండాలని ఆకాంక్షించారు. నూతనంగా నియమితులైన



దూపాటి వెంకటేశ్వర్లు, పంది డేవిడ్ రాజు ఈ పదవులకు తాము అర్హతగలవారిగా గుర్తించిన సమితి నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, మాదిగ రిజర్వేషన్ సాధనకు, సమాజ అభ్యున్నతికి తాము కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు.

## ఎట్టకేలకు ఎస్సీ కాలనీలో మంచినీటి ట్యాంకు నిర్మాణం

- జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ త్రాగునీరు
- ఎమ్మెల్యే రవికుమార్ చొరవ తో శరవేగంగా జరుగుతున్న పనులు
- ప్రతీ ఇంటికి త్రాగునీరు అందించడమే కూటమి ధ్యేయం
- టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు ,మండల తెలుగు యువత అధ్యక్షులు ఖండాపు శ్రీనివాస రావు

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:** పొందూరు మండలం రాపాక గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ వాసుల చిరకాల వాంఛ ఎట్టకేలకు నెరవేరింది. ఆమదాలవలస ఎమ్మెల్యే,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ చొరవ తో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ త్రాగునీరు అందించేందుకు శరవేంగా చర్యలు చేపడుతున్నారు. దీంతో కాలనీ వాసుల త్రాగునీటి కళ నెరవేరడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు ,మండల తెలుగు యువత అధ్యక్షులు ఖండాపు శ్రీనివాస రావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం 2020 లో జలజీవన్ మిషన్ పథకం కింద నిధులు మంజూరు అయినప్పటికీ త్రాగునీటి కొళాయి పనులను వైసిపి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఒక కోటి 16 లక్షల రూపాయలతో జలజీవన్ మిషన్ ద్వారా పనులు ప్రారంభించి ఎమ్మెల్యే కూన రవికుమార్ రాపాక గ్రామంలో ఉన్న త్రాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. రాళ్ళు ఉన్న ఈ ప్రాంతానికి ప్రత్యేకంగా మంచి నీటి ట్యాంకు నిర్మాణం చేపట్టి ,వాటర్ ట్యాంక్ కు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేకించి ఒక ఎలక్ట్రికల్ ట్రాన్స్ ఫార్మర్ వేయించి ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. దీంతో గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే ఎల్లవేళలా కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి కొంచాడ చిన్నం నాయుడు ,టిడిపి ,జనసేన నాయకులు పాల్గొన్నారు.




## ఫింగర్ ప్రింట్ ఎస్ఐకి సీఐగా పదోన్నతి ఎస్పీ అభినందనలు



**రాయచోటి సెప్టెంబర్ 04 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో గురువారం, ఫింగర్ ప్రింట్ సబ్ఇన్స్పెక్టర్గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీ కె.రవీంద్రారెడ్డి సీఐగా పదోన్నతి పొందిన సందర్భంగా, జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛంతో కలిశారు. ఎస్పీ గారు సీఐ గారికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ "పోలీసు సేవలో కృషి, నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేస్తే పదోన్నతి సహజం. బాధ్యతలు పెరిగినకొద్దీ నిబద్ధత, సేవాభావం మరింత పెరగాలి. పదోన్నతి కేవలం గౌరవం కాదు, అది మరింత కర్తవ్యబాధ్యతను గుర్తు చేసే అంశం" అని తెలిపారు.ఫింగర్ ప్రింట్ విభాగంలో రవీంద్రారెడ్డి గారు గతంలో అందించిన సేవలను కొనియాడిన ఎస్పీ గారు, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మరిన్ని విశిష్టమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది కూడా రవీంద్రారెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇప్పేరు గ్రామ పంచాయతీ తీర్మానం




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా కూడేరు మండలంలోని ఇప్పేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ హెచ్ ఓబులేసు గ్రామ ప్రజలతో సమావేశమై, గ్రామీణాభివృద్ధి ట్రస్ట్ అందిస్తున్న సేవలను కొనియాడుతూ ఒక తీర్మానం ఆమోదించింది. విదేశీ విరాళాలతో నడుస్తున్న ఈ సంస్థకు ప్రస్తుతం అనుమతి లభించకపోవడం ఆందోళనకరం అని సభ్యులు పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోకుండా ఉండేందుకు కి మళ్లీ విదేశీ విరాళాలు స్వీకరించేందుకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వెంటనే అనుమతి ఇవ్వాలని తీర్మానించింది.ఈ కార్యక్రమం లో ఇప్పేరు సర్పంచ్ ఓబులేసు,జయపురం సంజీవ్, సిబిటి సుబ్బారాయుడు, కళ్యాణి సిబిటి తదితిరులు పాల్గొన్నారు.

## సూర్యలంకలో మూడు రోజుల బీచ్ ఫెస్టివల్ సీఎం చంద్రబాబు హాజరు



**బాపట్ల సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో సూర్యలంక బీచ్ ఫెస్టివల్ను రాష్ట్ర స్థాయిలో ఘనంగా నిర్వహించేందుకు ఆక్వా పరిశ్రమలు సహకరించాలని కలెక్టర్ జె. వెంకట మురళి కోరారు. గురువారం కలెక్టరేట్లో జరిగిన సమావేశంలో శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా అధికారులు, ఆక్వా పరిశ్రమ యజమానులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26, 27, 28 తేదీల్లో సూర్యలంక, రామపురం బీచ్లలో మూడు రోజులపాటు వాలీబాల్, కబడ్డీ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ కోర్టులతో ఫెస్టివల్ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 27వ తేదీన ఫెస్టివల్కు హాజరవుతారని చెప్పారు.ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ సూర్యలంక బీచ్ అభివృద్ధికి ప్రభుత్వం 97 కోట్లు మంజూరు చేసిందని, అందులో 50 కోట్ల పనులకు ఇప్పటికే టెండర్లు పిలిచామని తెలిపారు. బీచ్ ఫెస్టివల్ విజయవంతం కోసం రాయల్ మెరైన్స్, ఆక్వా పరిశ్రమలు కలిపి 45 లక్షల రూపాయలు సహకరిస్తున్నట్లు వెల్లడించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, పంచాయతీ అధికారి ప్రభాకర్, టూరిజం అధికారి నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల రామయ్యను సన్మానించిన మున్సిపల్ కమిషనర్



**బద్వేల్ సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణం మార్తోమా నగర్ నందు పెరటి తోట పెంచుతున్న ఇండ్ల రామయ్య గారిని అభినందించి సన్మానించిన మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పెరటి తోట వలన ఉపయోగాలు అనేకం ఉన్నాయన్నారు. ఇవి కేవలం కూరగాయలు, పండ్లు, పువ్వులు పెంచడానికి మాత్రమే కాకుండా, మానసిక, శారీరక ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా ఎంతో ఉపయోగపడతాయన్నారు. పెరటి తోటలో పండించిన కూరగాయలు, పండ్లు తాజావిగా, సేంద్రీయంగా ఉంటాయన్నారు. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఇంట్లో పెంచుకున్న కూరగాయలు, పండ్లు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండదు కాబట్టి డబ్బు ఆదా అవుతుందన్నారు. పెరటి తోటలు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయని ఇవి గాలిని శుద్ధి చేస్తాయన్నారు.

# ప్రావిడెంట్ ఫండ్ రుణాల మంజూరులో తీవ్ర నిర్లక్ష్యం.

-ఉపాధ్యాయులతో దురుసు ప్రవర్తన
-సిబ్బందిపై చర్యలకై డిఆర్ఓ కు యుటిఎఫ్ వినతి.



**బద్వేల్ సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రావిడెంట్ ఫండ్ రుణాల మంజూరులో తీవ్ర నిర్లక్ష్యం కనపరచడమే కాకుండా, ఉపాధ్యాయులను వేధిస్తున్న జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం కడపలోని కలెక్టరేట్లో జిల్లా రెవిన్యూ అధికారి ఎం.విశ్వేశ్వర నాయుడు ను కలిసి ప్రావిడెంట్ ఫండ్ రుణాల మంజూరులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జూనియర్ అసిస్టెంట్ శివ జ్యోతి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ జీతభత్యాల నుండి దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్ నుండి తమ అవసరాల కోసం రుణాల కొరకు దరఖాస్తు చేసుకుంటే జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది కొందరు సకాలంలో రుణాలను మంజూరు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోపాటు, ఉపాధ్యాయులను వేధిస్తున్నారన్నారు. బద్వేలు మండలం, రాజుపాలెం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల సహాయకులుగా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ప్రావిడెంట్ ఫండ్ రుణం కొరకు జూలై 22వ తేది దరఖాస్తు చేశాడన్నారు. దరఖాస్తు చేసి 45 రోజులు దాటినప్పటికీ, ఇప్పటివరకు రుణాన్ని మంజూరు చేయలేదని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయ ప్రావిడెంట్ ఫండ్ క్లర్క్ శివజ్యోతి ఉపాధ్యాయునికి ఆగస్టు 18వ తేదీ ఫోన్ చేసి, తాను సకాలంలో రుణాన్ని మంజూరు చేయించడానికి ప్రతిపాదనలు తయారుచేసినప్పటికీ పరిపాలనాధికారిగా వ్యవహరిస్తున్న భాస్కర్ రెడ్డి మంజూరు చేయకుండా రిమార్క్ రాశాడని పేర్కొంటూ, స్టాంపు అంటించిన అనెగ్జర్ పేపర్ ను మరోసారి సంతకాలు చేసి పంపాల్సిందిగా కోరారన్నారు. ఆ మేరకు ఆగస్టు 19 తేదీన మరోసారి సంబంధిత పేపర్ ను సమర్పించినప్పటికీ రుణాన్ని మంజూరు చేయలేదని పేర్కొన్నారు. తిరిగి క్లర్కు శివజ్యోతి సెప్టెంబర్ 1వ తేదీన ఉపాధ్యాయుడికి ఫోన్ చేసి మీరు రాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బద్వేల్ మండలం అని ఎలా దరఖాస్తు పెడతారని, రాజుపాలెం బద్వేల్ లో ఎలా వస్తుందని అడిగారన్నారు. బద్వేల్ మండలంలో రాజుపాలెం ఉందని చెప్పినప్పటికీ విశ్వసించకుండా ఆ తర్వాత మండల విద్యాశాఖ అధికారి ఎన్.చెన్నయ్య కు ఫోన్ చేసి, బద్వేలు మండలంలో రాజుపాలెం ఉందా అని అడగడంతో పాటు, దరఖాస్తులో ఈ సంతకాలు మీరే చేశారా అని అడిగారన్నారు. దరఖాస్తులు సంతకాలు తానే చేశానని ఎంఈఓ చెబుతున్నప్పటికీ సంతకాల్లో తేడా ఉందంటూ మాట్లాడారన్నారు. తిరిగి 2వ తేదీ ఉపాధ్యాయుడికి ఫోన్ చేసి, అనెగ్జర్ పంపమని చెప్పినా కూడా ఇంతవరకు పంపలేదని ప్రశ్నించారన్నారు. నేను ఆగస్టు 19వ తేదీనే పంపానని తెలుపగా, కొద్దిసేపు కార్యాలయంలో వెతికి దొరికాయని చెప్పారన్నారు. తిరిగి 3 వ తేది మరోసారి ఫోన్ చేసి బద్వేలు మండలంలో రాజుపాలెం ఎలా వస్తుందంటూ ప్రశ్నించారన్నారు. ఈ విధంగా ఉద్దేశపూర్వకంగా ఉపాధ్యాయులను వేధిస్తూ రుణాలు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. కార్యాలయ ప్రావిడెంట్ ఫండ్ సెక్షన్ పరిపాలనాధికారి భాస్కర్ రెడ్డి సైతం ఇదేవిధంగా వ్యవహరిస్తూ బద్వేల్లో రాజుపాలెం ఎలా వస్తుందని ప్రశ్నించారన్నారు. బద్వేల్ మండలంలో రాజుపాలెం ఉందా లేదా అనే విషయాన్ని అవసరమైతే డ్రాయింగ్ అధికారి వద్ద ధ్రువీకరించుకోవాలే తప్ప, ఉపాధ్యాయులకు ఫోన్ చేసి వేధించడం సరికాదన్నారు. ఈ విషయంపై జిల్లా పరిషత్ కార్యాలయ ముఖ్య కార్యనిర్వాహణాధికారి తక్షణమే స్పందించి, ఉపాధ్యాయులను వేధిస్తున్న శివ జ్యోతి తో పాటు, పరిపాలనాధికారి భాస్కర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు గాజులపల్లె గోపీనాథ్, బత్తుల చంద్రశేఖర్, డి.సుబ్బారావు, ఎ.వీరనారాయణ, వై.రామ కేశవులు పాల్గొన్నారు.

# అద్దేపల్లి కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు






**పోడూరు, సెప్టెంబర్ 4,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి స్వయంప్రతిపత్తి కళాశాల పాలకొల్లు నందు గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ముందుగా డా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సభా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని, ఉన్నత విలువలతో కూడిన,పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన ఆదర్శప్రాయుడైన డా సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవటం ఆనందంగా ఉందన్నారు. ప్రతి వ్యక్తి తాను ఎదగటానికి తోడ్పడిన తన జీవితంలో ఉన్నతస్థాయికి చేరటానికి మార్గనిర్దేశం చేసిన గురువును మర్చిపోకూడ దన్నారు.గురువు శిష్యులను తమ కన్నబిడ్డలకంటే ఎక్కువ ఆదరణ, ప్రేమను అందించి వారు ఉన్నత శిఖరాలు అధిరోహించ టానికి తాను నిచ్చెన మెట్లుగా మారతారన్నారు. అటువంటి ఉపాధ్యాయు లను గౌరవిస్తూ విద్యార్థులే ముందుడి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు చేయటం వారికి గురువులు పట్ల ఉన్న భక్తితత్పరత అర్థమౌతుందన్నారు .అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులందరినీ ఘనంగా సన్మానించి సత్కరించి ఆశీస్సులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి కృష్ణ, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ యామిని, ఐ క్యు ఏ సి కొఆర్డినేటర్ భద్రాచలం, తెలుగు విభాగాధిపతి డా బూసి వెంకటస్వామి, జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం రామకృష్ణ, అర్థశాస్త్ర విభాగాధిపతి డా సిహెచ్ ఉషారాణి, అధ్యాపకులు వంశీ సుబ్బరాయన్ ,పి శ్రీనివాసరావు,డా వి విజయలక్ష్మి,జి డి శ్రీనివాసరావు, రవికుమార్ ,రమేష్ బాబు, శివకృష్ణ, మన్మధరావు, పార్థసారధి, శ్రీదేవి, ఆశాజ్యోతి, దుర్గేశ్వరి, స్వర్ణలత,మహేష్ ,రోహిత్ ,యం శిరీష, జ్యోష్న, హెప్సిబా రామలక్ష్మి తదితరులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన మూడురోజుల అంతర్జాతీయ సదస్సు





**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి** అధ్యాపకులే దేశనిర్మాతలు, అధ్యాపకులే దేశసంపద డా.కె.లక్ష్మీనారాయణ జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతిలో ఈరోజు సాంకేతికత ద్వారా విద్యావ్యవస్థ బలోపేతం మరియు శిక్షాక్షేత్రంలో నూతన సాంకేతిక విధానాలు ఆవిష్కరణలు అనే అంశంపైన అంతర్జాతీయ సదస్సు సమాపనోత్సవం విశ్వవిద్యాలయంలోని చెలికాని అన్నారావు సభాభవనం నందు జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎ.పి స్కిల్ డెవలెప్మెంట్ కార్పోరేషన్ భూతపూర్వ చైర్మన్ రిటైర్డ్ ఐ.ఎ.ఎస్ ఆఫీసర్ డా.కె.లక్ష్మీనారాయణ విచ్చేసి ఆధునిక కాలంలో విద్యావ్యవస్థలో టెక్నాలజీ అవసరతను వివరించి, దానితో పాటు గురువు యొక్క స్థానాన్ని గొప్పతనాన్ని ఉదాహరణలతో వివరించారు. ప్రస్తుత కాలంలో టెక్నాలజీ కృత్రిమమేథ ఏవిధంగా ముందుకు వెళ్తుందో విద్యావ్యవస్థలో తెలియజేశారు. కానీ, ఉత్తమ అధ్యాపకుడు విద్యార్థి జీవితాన్నే గొప్పగా మారుస్తాడని, క్లాస్ రూమ్లో అధ్యాపకుడు మాత్రమే ప్రతివిద్యార్థి స్థితిని తెలుసుకుని దానికనుగుణంగా బోధిస్తాడని యంత్రం ఆవిధంగా చెయ్యలేదని తెలియజేశారు. సంస్కృతం టెక్నాలజీలో ముందుస్థానంలో ఉందని వివరించారు. బోధనవృత్తి చాలా కష్టంతో కూడుకుందని కానీ చక్కటి క్రాఫ్ట్ అని వివరించారు. అధ్యాపకుడులో మూడు ఉత్తమ గుణాలున్నాయని వివరించారు అధ్యాపకుడు ఎన్నిసార్లయినా విషయాన్ని అర్థమయ్యేవరకు బోధిస్తాడు, రెండవదిగా అధ్యాపకుడు విద్యార్థి పరిశోధకుడు కాదు పర్ఫెక్షన్ తీసుకొచ్చేవాడు, మూడవదిగా అధ్యాపకుడు వయస్సు పెరుగుతున్న నూతనయువకులను ప్రతి సంవత్సరం చూస్తాడు, తయారుచేస్తారు అని తెలియజేశారు. అధ్యాపకులే దేశనిర్మాతలని, వారే దేశసంపదని వివరించారు. ఈ కార్యక్రమ ముఖ్యభాషణ అతిథులు కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.జి మురళీకృష్ణ మాట్లాడుతూ వైదికసంస్కృతంలోనే సెల్ ఫోన్ టెక్నాలజీ దాగివుందని, సంస్కృతంలోని టెక్నాలజీ ఆధునిక భారతానికి అందిచాలని వివరించారు. భారత ప్రభుత్వం సంస్కృతంలోని జ్ఞానాన్ని బయటకు తీయడానికి విశేషకృషిచేస్తుందని తెలియజేశారు. అందువల్ల ఏ.ఐ టెక్నాలజీ వచ్చినా సంస్కృత విద్యార్థులుకు ఉత్తమ భవిష్యత్తు ఉంటుందని వివరించారు. అనంతరం శిక్షావిభాగం భూతపూర్వ అధ్యాపకులు ప్రొ.నాగముని రెడ్డి మాట్లాడుతూ టెక్నాలజీని సంస్కృతంలో ఉపయోగిస్తూ విశేషజ్ఞానాన్ని సంపాదించాలని తెలియజేశారు. పెన్సిస్సిల్ మేన్ మాచే టెక్నాలజీస్, దుబాయ్, చైర్మన్ శ్రీ వెంకటరమణ్ క్రిష్ణమూర్తి ఆన్లైన్లో టెక్నాలజీ గొప్పదనాన్ని విద్యావ్యవస్థలో వివరించారు. అనంతరం విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తి మాట్లాడుతూ సంస్కృతాన్ని విశ్వవ్యాప్తం ఈ మూడురోజుల జాతీయ సంగోష్ఠి ఇక్కడ నిర్వహించడం జరిగిందని హర్షాన్ని వ్యక్తం చేస్తూ అనేక సామాజికోపయోగ సదస్సులును విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నామని, విచ్చేసిన విదేశీ విద్వాంసులకు ప్రత్యేక ధన్యవాదములు,అభిందనలు తెలియజేశారు. అనంతరం సెంటర్ ఫర్ ఇన్ సర్వీస్ టీచర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్, కార్యక్రమ కో-ఆర్డినేటర్ ప్రొ.పి.వెంకటరావు మాట్లాడుతూ ఈ అంతర్జాతీయ సదస్సు సాంకేతికత సంస్కృత శిక్షాక్షేత్రంలో వినియోగిస్తూ సంస్కృతాన్ని ఆధునిక సమాజానికి మరింత చేరువవడం జరిగిందని తెలియజేశారు. అందరికీ విశేష ధన్యవాదాలు మరియు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం బోపాల్ క్యాంపస్ అసోషియేట్ డైరెక్టర్ మరియు ఎడ్యుకేషన్ విభాగాధ్యక్షులు ప్రొ. గోవింద పాండే, నేపాల్ నుండి విచ్చేసిన డా.గజేంద్ర మని ధుంగణ, అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత శుక్ల, రిజిస్ట్రార్ శ్రీ.కడియం వెంకటనారాయణరావు, కార్యక్రమ కన్వీనర్, ఫినాన్స్ ఆఫీసర్ ఇన్చార్జ్ ప్రొ.రాధా గోవింధ త్రిపాఠి, ఎడ్యుకేషన్ విభాగాధ్యక్షురాలు మరియు సభాసంచాలకులు ప్రొ.కె.కాదాంబిని మరియు కార్యక్రమ ఆయోజకులు ప్రొ.ఎ.సచ్చిదానందమూర్తి, డా.ఎస్.వైష్ణవి, డా.ఎ.శేఖర్ రెడ్డి, డా.కుమార్ బాగేవాడి మఠ్, డా.ఆలోక్ మండల్, డా.ఎ.చారుకేశ్, డా.జయంత్ నునియ మరియు విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

## గ్రామీణ ప్రజలకు శుద్ధి తాగునీరు జల జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలి

ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్




**బాపట్ల సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి శుద్ధి తాగునీరు అందించడంలో హర్ ఘర్ జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలని బాపట్ల జిల్లా ఇన్ఛార్జ్ జాయింట్ కలెక్టర్ జీ. గంగాధర్ గౌడ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పనుల నాణ్యతలో రాజీ పడకూడదని, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలతో సమన్వయం సాధించాలని సూచించారు. 2028 మార్చి నాటికి జిల్లాలో ప్రతి ఇంటికీ తాగునీటి సరఫరా అందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంతరాజు, డిఆర్డిఏ పిడి శ్రీనివాస్, డిపిఓ ప్రభాకర్, ఐసిడిఎస్ పిడి రాధా మాధవి, డ్వామా పిడి విజయలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

## మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం మరియు పండ్లు, బిస్కెట్లు పంపిణీ



**సిద్ధోటం సెప్టెంబర్ 4** సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామానికి చెందిన మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తిరుపతికి చెందిన మందూరు రామయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో గురువారం వివేకానంద సేవాశ్రమంలో వున్న వృద్దులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా సిద్దవటం, మండలాలల్లోని ఆలయాలు, బస్టాండు తదితర ప్రాంతాలలో వుండే నిరాశ్రయులకు, యాచకులకు, వృద్దులకు ఎనర్జీ డ్రింక్స్, పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మనఊరికోసం స్వచ్ఛంద సంస్థ చైర్మన్ సభ్యులు ఉప్పల రామక్రిష్ణ, పుత్తా సుధీర్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** సెప్టెంబర్ 5 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా నాకు విద్యాబుద్ధులు నేర్పినటువంటి మా గురువులందరికీ కూడా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు చిన్న కొండప్ప శ్రీనివాస్ నాయుడు పత్రికా విలేకరులకు తెలియజేశారు. అలాగే యువత కూడా మనకు విద్యాబుద్ధులు నేర్పినటువంటి ఉపాధ్యాయులను గౌరవించి క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు.

## సెయింట్ యూజెన్ లో ఘనంగా గురుపూజోత్సవం





**తాళ్లపూడి, సెప్టెంబర్ 4, ప్రజాజ్యోతి న్యూస్** సెయింట్ యూజెన్ ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు గురువారం గురుపూజోత్సవం మరియు ఓనం కార్యక్రమాల ను ఘనంగా నిర్వహించారు. భారతదేశ రెండవ రాష్ట్రపతి, గొప్ప విద్యా వేత్త మరియు భారతదేశపు మొట్ట మొదటి ఉప రాష్ట్రపతి అయిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జ్ఞాప కాలను స్మరించారు.ఆయన విద్యా, సేవలు, గురువుల పట్ల ఆయన చూపినగౌరవంగురించి ఉపాధ్యాయులు ప్రసంగించారు విధ్యార్థులు సాంస్కృతిక కార్య క్రమాలు నృత్యాలు, పాటలతో అందరిని ఆకట్టుకున్నారు. ఓనం పూల అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్య క్రమంలో పాఠశాల కరస్పాం డెట్ ఫా. కిషోర్, ప్రిన్సిపల్ ఫా.జాన్ (బిట్టో), వైస్ ప్రిన్సిపల్ ఫా.ఆరోన్ ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

## కవి డా జొన్నకూటి కి తెలుగు తేజం పురస్కారం



**తాళ్లపూడి, సెప్టెంబర్4, ప్రజాజ్యోతి న్యూస్** శ్రీశ్రీ కళావేదిక నిరంతర సాహి తీ, సాంస్కృతిక క్రతువులో భా గంగా తెలుగు భాషా, తెలు గు సాహిత్యం, తెలుగు కళలు, తెలుగు సంప్రదాయాల పరిరక్ష ణలో భాగంగా సాహిత్య ప్రభం జనం సృష్టిస్తూ వందలాది సాహితీ కార్యక్రమాలు చేస్తు న్నారు. ఈ నేపథ్యంలో శ్రీశ్రీ కళావేదిక, భువన చంద్ర టౌన్ హాల్ నరసరావుపేట పల్నాడు జిల్లాలో వ్యవహారిక భాషోద్య మ నాయకుడు గిడుగు రామ్మూర్తి పంతులు జన్మది నాన్ని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం కన్నుల పండుగగా నిర్వహిం చారు. దేశంలోని నలు మూల లనుండి తెలుగు కవులు హాజ రయ్యారు. హాజరైన కవులలో తెలుగు భాష తెలుగు సాహి త్య పరిరక్షణకు పాటుపడు తున్న కొందరిని తెలుగు తేజం పురస్కారంతో సత్కరించారు. ఈ క్రమంలో తాళ్లపూడి మండ లంలోని పైడిమెట్ట గ్రామానికి చెందిన కవి, రచయిత, వ్యాస కర్త, ప్రచురణ కర్త, ఉపాధ్యా యులు, జర్నలిస్ట్ డా జొన్నకూ టి ప్రమోద్ కుమార్ చేస్తున్న సాహితీ సేవకుగాను స్థానిక శాసనసభ్యులు చెదలవాడ అరవింద్ బాబు మరియు రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ చైర్మెన్ గొనుగుంట్ల కోటేశ్వర రావు, శ్రీశ్రీ కళావేదికా అంతర్జా తీయ చైర్మెన్ కత్తిమండ ప్రతాప్ తెలుగు తేజం పురస్కారం ప్రధానం చేశారు. తెలుగు తేజం పురస్కారం అందుకున్న ప్రమోద్ కు గ్రామస్తులు, తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు తెలియచేశారు

# ఎరువుల వినియోగంపై రైతుల కు అవగాహన




.రైతులతో కలెక్టర్ ముఖాముఖి

**తాళ్లపూడి, సెప్టెంబర్ 4 ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలంలోని రాగోలపల్లి, అన్నదేవరపేట ప్యాక్ సొసైటీలలో ఎరువుల వినియోగం, సరఫరా పరిస్థితి ని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి. మాట్లాడుతూ , భూసారం, పంట విస్తీర్ణం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని దశల వారీగా ఎరువులను విని యోగించు కోవాలని రైతు లకు సూచించారు. ఎరువులు ఎక్కు వగా వేసినంత మాత్రాన దిగు బడి పెరగదని, బదులుగా నష్టం ఎక్కువ అవుతుందని అన్నారు. అవసరానికి మించి ఎరువులు వాడకూడదని హెచ్చరించారు అన్నదేవరపేట ప్యాక్ సొసైటీలో ఈ సీజన్‌లో 65 మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా వినియోగం జరిగిం దని, ఇది గత సీజన్ కంటే ఎక్కువ అని కలెక్టర్ వివరిం చారు. రాగోలపల్లి ప్యాక్ సొసైటీలో మాత్రం గత సీజన్, ప్రస్తుత సీజన్ వినియోగం దాదాపు ఒకే స్థాయిలో ఉండి సంతృప్తికరంగా ఉందని తెలి పారు. ప్రభుత్వం పంటలకు సరిపడే విధంగా ఎరువులు కేటాయించి సమయానికి సరఫరా చేస్తోందని, యూరి యా సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బంది లేదని రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. యూరి యా సరఫరా వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ, వ్యవ సాయానికి ప్రాధాన్య తనిస్తూ రైతులకు అవసరమైన ఎరువు లు అందిస్తున్నామని వివరిం చారు. పంట సాగు కు అను గుణంగా దశల వారీగా ఎరువులు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, జిల్లా సహ కార అధికారి ఎం. వెంకట రమణ,తాసిల్దార్ లక్ష్మీ లావ ణ్య, ఏవో రుచిత,ఇతర అధికా రులు, సిబ్బంది, సొసైటీ అధ్య క్షులు , రైతులు పాల్గొన్నారు

# భారీగా గంజాయి పట్టివేత




. సినీ పక్కిలో వెంబడించి పట్టు కున్న ఎన్ సి బి అధికారులు

**తాళ్లపూడి ,సెప్టెంబర్ 4, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పు గోదావరి జిల్లా లోని కొవ్వూరు నియోజకవర్గం తాళ్ల పూడి మండలం మలకపల్లి గ్రామం భారీ గంజాయిని పట్టుకున్న ఎన్సీబీ అధికారులు వైజాగ్ నుంచి గంజాయిని రవాణా చేస్తున్న టీఎన్ 69 ఏఎం 4777 నెంబర్ గల ఇన్నోవా కారును వెంబడిం చివరకు మలకపల్లి గ్రామం వద్ద నార్కో టిక్స్ కంట్రోల్ బ్యూరో అధికారులకు చిక్కిన స్మగ్లర్. ఈ సందర్భంగా పోలీసు లు స్వాధీనం చేసుకుని సుమా రు 600 కేజీల గంజాయి తో పాటునిందితుడినితాళ్లపూడి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారుగా కోటి 50 లక్షల రూపాయల వరకు ఉం టుందని పోలీసులు భావి స్తున్నారు. ఈ కేసులో పరారీ లో ఉన్న ఇద్దరు నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు

# అనారోగ్యంతో వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించండి




**రోగులకు ఎటువంటి ఇబ్బంది కలిగిన పెద్ద ఎత్తున ఆందోళనను చేపడతాం: సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కార్యదర్శి బి.సురేష్**

**గుంతకల్లు సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):** అనారోగ్యంతో గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ జై వర్ధన్ రెడ్డిని కలిసి తెలిపారు. గురువారం గుంతకల్లు సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో జ్వరంతో చికిత్స పొందుతున్న వారిని,డెలివరీ అయిన మహిళలను,పురిటి పిల్లలకు అందుతున్న వైద్యం గురించి వారిని కలిసి వైద్య సేవలను గురించి తెలుసుకో వడం జరిగింది. ఆగస్టు 31 వ తారీకు రాత్రి రెండు గంటల సేపు ఆస్పత్రిలో కరెంటు లేకపోవడంతో గైనిక్ వార్డులో డెలివరీ అయిన మహిళలు, పురిటి పిల్లలు నరకయాతన అనుభవించినారని,ఈ విష యం ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ జయవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లిన స్పందించ కుండా తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవ హరించినారని తెలుపుతు న్నారు.మంచాల మీద ఎక్కడ కూడా బెడ్ షీట్లు వేయకుండా ఉన్నారు.ప్రతిరోజు దాదాపుగా 700 మంది రోగులు ఆసుపత్రి కి వచ్చి ఓపిలో చూపించుకుం టున్నారు. ఆస్పత్రిలో ఎక్కడ ఏ వార్డు ఉంది,ఏ డాక్టర్ ఏ రూములో ఎక్కడ ఉన్నారు, మందులు ఎక్కడ ఇస్తారు, ఇంజెక్షన్లు ఎక్కడ వేస్తారు తెలిపే బోర్డులు లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బందులకు గురి అవు తున్నారు చికిత్స పొందుతున్న రోగులు సురేష్ కు తెలియజే శారు.పై విషయాలు అన్నింటి మీద సురేష్ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ జయవర్ధన్ రెడ్డిని కలిసి తెలియజేస్తూ, ఆస్ప త్రికి వచ్చే రోగులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బందు లు లేకుండా 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఎక్కడా ఎటువంటి ఇబ్బందు లు లేకుండా చూడాలని,రోగు లకు ఎటు వంటి ఇబ్బందులు కలిగిన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్, రామాంజనేయులు, ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు రామ్ దాస్, నారాయణ,భాష, విశ్వనాథ్, నాగార్జున, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలి

జిన్నూరు సొసైటీ చైర్మన్ దేవళ్ల ప్రసాద్

పార్టీ శ్రేణుల ఘనసత్కారం



**ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పోడూరు, సెప్టెంబర్ 4:** టిడిపి సీనియర్ నాయకులు,, మండల కమిటీ సభ్యులు జిన్నూరుకు గ్రామానికి చెందిన గుడాల వాసు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని, మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని జిన్నూరు సొసైటీ అధ్యక్షుడు దేవల ప్రసాద్ అన్నారు. జిన్నూరు గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, గుడాల వాసు అభిమాను ఆయన స్వగృహంలో వాసు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుడాల వాసు మాట్లాడుతూ తమ శ్రేయస్సు కోరి జన్మదిన శుభాకాంక్షలు ప్రతి ఒక్కరికి పేరు పేరు చెప్పిన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మట్టపర్రు నీటి సంఘం అధ్యక్షుడు దేవళ్ల శ్రీరామ కోటి మోహన్, జిన్నూరు మాజీ సర్పంచ్ పాలవలస తులసిరావు, టిడిపి సీనియర్ నాయకులు వల్లూరి ధనుంజయ్, శెట్టిబలిజ రాష్ట్ర సాధికార కమిటీ సభ్యుడు గుబ్బల శ్రీరామ్, టిడిపి గ్రామ అధ్యక్షుడు పెనుమత్స కాశీ విశ్వనాథరాజు పార్టీ కార్యదర్శి దిద్దే గోపాలం (జీకే ), టిడిపి మండల యూత్ ప్రెసిడెంట్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చొప్పల శ్రీనివాస్, ప్రతిభావంతుల కమిటీ సభ్యుడు శంకు సుబ్రహ్మణ్యం, టిడిపి గ్రామ యూత్ ప్రెసిడెంట్ జక్కంశెట్టి మధు, గ్రామ వార్డు సభ్యుడు గూడూరి తారకరామారావు, టిడిపి గ్రామ ఉపాధ్యక్షుడు రెడ్డి ఆనంద్, బూత్ కమిటీ కన్వీనర్ ఆచంట సాయిరాం, జిన్నూరు మాజీ ఉప సర్పంచ్ యరకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మాంటిస్సోరిలో ఘనంగా ఓనం వేడుకలు




**తాళ్లపూడి,4, ప్రజాజ్యోతి న్యూస్** కేరళరాజు మహా బలి తిరువా నం రోజున సంవత్సరానికి ఒక్కసారి కేరళ ప్రజల కోశం భూమి మీదకు వస్తారని అదే రోజు ఓనమ్ పండుగ నిర్వహిం చుకుంటామని మాంటిస్సోరీ ఇంగ్లీష్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిష్ తెలిపారు. ప్రతి ఏటా మిగతా పండుగలు మాదిరిగా నే ఆయన స్వంత రాష్ట్రం లోని ఓనమ్ పండుగ అందరికి తెలియ పరిచేందుకు గాను జరుపుతుంటామని అన్నారు. ఇళ్ల ముందు పెద్ద పెద్ద ముగ్గు లు పూలతో అలంకరణ చేసి మహాబలి రాజు ను ఆహ్వాని స్తామని అదే పండుగను తాళ్ల పూడి లో నిర్వహించారు. స్కూల్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులతో పాఠశాల కళకళ లాడింది

## కృషి, పట్టుదలతో విజయం సాధించిన లావణ్య లక్ష్మి కి కలెక్టర్ అభినందనలు



**తాళ్లపూడి ,సెప్టెంబర్ 4, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం అన్నదే వర పేట గ్రామానికి చెందిన దివ్యాంగురాలు ఆకుల లక్ష్మీ లావణ్య ఇటీవల 10వ తరగతి వార్షిక పరీక్షల్లో 500 మార్కుల లో 345 మార్కులు (69%) సాధించి మొదటి శ్రేణిలో ఉత్తీర్ణ త సాధించిందని పేర్కొంటూ, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆమె ఇంటికి గురువారం స్వయంగా వెళ్లి అభినందించారు ఆగస్టు 11 న బొమ్మూరు కలెక్టరేట్ లో లావణ్య లక్ష్మీ కలెక్టర్ పి. ప్రశాంతిని కలిసినప్పుడు, ఆమె "మీ ఇంటికి వస్తా" అని చెప్పిన మాటను కలెక్టర్ గుర్తుంచుకుని, గురువారం తాళ్లపూడి మండలం పరిధి లో పర్యాటన లో భాగంగా లావ ణ్య లక్ష్మీ ఇదే గ్రామంలో ఉండ డం గుర్తుకు వచ్చి ఆమె ఇంటికి వెళ్లి లావణ్య లక్ష్మీ నీ, ఆమె కుటుంబ సభ్యులను, గ్రామ ప్రజలను ఆశ్చర్యానికి గురి చేశారు కలెక్టర్ మాట్లాడుతూ, కృషి మరియు పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించ వచ్చని, అందుకు దివ్యాంగురాలు లావణ్య లక్ష్మి ప్రత్యక్ష నిదర్శనం అని అన్నా రు లావణ్య లక్ష్మీ మాట్లాడు తూ, కలెక్టర్ తన ఇంటికి స్వయంగా వచ్చి ఆశ్చర్యానికి గురి చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు కలెక్టర్ వెంట తహసిల్దార్ లక్ష్మీ లావణ్య ఉన్నారు

## గుంటూరు జిల్లా మత్స్య శాఖ అధికారిగా పి.ఎన్. కిరణ్ కుమార్ బాధ్యతల స్వీకారం




**గుంటూరు, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** గుంటూరు జిల్లా మత్స్య శాఖ కొత్త అధికారిగా పి.ఎన్. కిరణ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు పదోన్నతి పొందిన ఆయన, ఇంతకుముందు పొన్నూరులోని మత్స్య కేంద్రంలో ఎఫ్‌డిఓ లాబ్ బాధ్యతలు నిర్వర్తించారు.జిల్లా కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మత్స్యశాఖ అభివృద్ధి అధికారి నిడుబ్రోలు ఎం.డి. జైనుల్లా ఖాన్, గుంటూరు అభివృద్ధి అధికారి జి. భాగ్యలత, విభాగ సిబ్బంది, గ్రామ మత్స్య సహాయకులు పూలగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.కిరణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా మత్స్యరంగం అభివృద్ధి, జలవనరుల సమర్థ వినియోగం, మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.

## యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ సేవలు వినియోగించుకోవాలి

డైరెక్టర్ ముచ్చర్ల సంజయ్

పోడూరులో క్లబ్ సమావేశం




**నమస్తే భారత్, పోడూరు, సెప్టెంబర్ - 4 :** పాలకొల్లు యునైటెడ్ కాపు ఇంటర్నేషనల్ సర్వీస్ క్లబ్ సేవలు ప్రజలు వినియోగించుకోవాలని క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ముచ్చర్ల సంజయ్ అన్నారు. గురువారం పోడూరులో క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను సభ్యులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ ఇంటర్నేషనల్ డాక్టర్ డైరెక్టర్ ముచ్చర్ల సంజయ్ తోపాటు క్లబ్ గవర్నర్ పెనుమాక రామ్మోహన్ రావు, క్లబ్ అధ్యక్షులు కానూరు ప్రభాకర్ రావు, సెక్రెటరీ గుండుమోగుల వీరస్వామి, ట్రెజరర్ కొండ్రెడ్డి సూరిబాబు, క్లబ్ ఇంటర్నేషనల్ ట్రైనర్ మద్దాల వాసు, క్లబ్ డిస్టిక్ సెక్రెటరీ నాగేందర్ రావు, క్లబ్ సభ్యులు వినుకొండ శేషాద్రి, కర్ర నరసింహారావు, సుబ్రహ్మణ్యం, సత్తినేటు రాజా, జడ్డు చిన్న, జోగేశ్వరరావు, తోలేటి వేణు, రాట్నాల సుబ్రహ్మణ్యం, తన్నేటి సత్యనారాయణ, రాయుడు నాగరాజు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి నిమ్మల దంపతులు ఆహ్వానం

ఈ నెల 24న పాలకొల్లులో జరిగే శ్రీజ వివాహం

మంత్రి రామానాయుడు, సూర్య కుమారి దంపతులు ప్రత్యేక ఆహ్వానం



**ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పోడూరు సెప్టెంబర్ - 4 :** పాలకొల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ వివాహం పాలకొల్లు నియోజవర్గ ప్రజలు ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తున్న తరుణం రానే వచ్చింది. ఆగస్టు 17వ తేదీన పవన్, శ్రీజ నిశ్చితార్థ వేడుక అంగరంగ వైభవంగా జరిగిన విషయం విధితమే. యిర్రింకి వెంకట సూర్యనారాయణ, కరుణమణి దంపతుల కుమారుడు పవన్ కు, మంత్రి నిమ్మల రామానాయుడు సూర్యకుమారి దంపతుల కుమార్తె శ్రీజకును ఈనెల 24వ తేదీన పాలకొల్లులో అత్యంత ఘనంగా వివాహం నిర్వహించనున్నారు. ఈ శుభ కార్యమునకు తప్పనిసరిగా హాజరుకావాలని మంత్రి రామానాయుడు దంపతులు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కుటుంబ సమేతంగా ఆహ్వాన పత్రిక అందించి తప్పనిసరిగా రావాలని కోరారు.

# రైతు సమస్యలను గాలికి వదిలేసి, యూరియా కొరత తో పాటు అధిక ధరలు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వం దే.

**ఈనెల 9న జిల్లాల్లో ఆర్డీఓ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాకు రైతులు,నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలి.**

**మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాధరాజు.**

**పోడూరు, సెప్టెంబర్ 4,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**రైతు భరోసా కేంద్రాలను నిర్వీర్యం చేసి రైతులు సమస్యలను గాలికి వదిలేసారని ఆ ఘనత కూటమి ప్రభుత్వానిదే నని వైస్సార్సీపీ రాష్ట్ర మాజీ మంత్రి, పిఐసి సభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ధ్వజమెత్తారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం తూర్పుపాలెం పార్టీ కార్యాలయంలో గురువారం ఎరువుల కొరతపై మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈనెల9న జరిగే ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా కోసం నాయకులకు, కార్యకర్తలకు సమావేశం ఏర్పాటుచేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభువం ఎరువుల ధరలు అధికంగా అమ్ముతున్నారని, సబ్సిడీ లేకపోయినా పంట నష్టపరిహారం ఇంతవరకు ఇవ్వలేదన్నారు. బీమా సబ్సిడీ లేదన్నారు. ఆచంట నియోజకవర్గం లో నక్కల డ్రైన్ లతో వందలాది ఎకరాలు ముంపు బారిన పడ్డ వారికి పరిహారం చెల్లించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. నారుమల్లు కుళ్ళిపోయి రైతులపై అదనపు పెట్టుబడి భారం పడిందని విమర్శించారు. యూరియా కొరత ఉందని,రైతులు క్యూలో నిలబడి కొనుగోలు చేస్తున్నారని అడిగితే భోజనానికి వెళ్లినప్పుడు క్యూలో నిలబడతాము ఇది అట్లాంటిదే అచ్చం నాయుడు మాట్లాడటం సరికాదన్నారు. అయినా కూటమి ప్రభుత్వం స్పందించకపోవడం సోషనీయం అన్నారు. రాష్ట్రంలో యూరియా ఎరువుల కొరత దారుణంగా ఉందని విమర్శించారు. దీనిపైన ఈనెల తొమ్మిదో తేదిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు నిర్వహించబోయే జిల్లాల వారీగా ఆర్డీఓకి వినతిపత్రం ఇవ్వడంలో విజయవంతం చేయాలని రైతులు, నాయకులు , కార్యకర్తలు తరలిరావాలని శ్రీరంగనాధరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పార్టీ మండల కన్వీనర్లు జక్కం చెట్టి చంటి, గూడూరి దేవేంద్రుడు, నల్లిమిల్లి బాబిరెడ్డి, కర్రి వెంకటనారాయణ రెడ్డి, వాసు కర్రీ వేణుబాబు, సర్పంచులు సుంకర సీతారాం, బుర్ర రవికుమార్, ఇళ్ల లక్ష్మి చంద్రిక, గుబ్బల ఉషారాణి, జక్కం శెట్టి శ్రీరాములు, పార్టీ నాయకులు కోట వెంకటేశ్వరరావు, దంపన బోయిన బాబురావు పోతుమూడి రామచంద్రరావు, చిటికెన బాబి,



చింతపల్లి గురు ప్రసాద్, పులిదిండి వెంకటేశ్వర్లు, గుబ్బల వీరబ్రహ్మం, గుడాల చంటి, వీధి ప్రవీణ్, భూపతి రాజు శ్రీనివాస్ రాజు, దొంగ దుర్గాప్రసాద్, కీర్తి తాతాజీ, పడాల అబ్బు, కుక్కల సూరిబాబు, గణేశుల సుబ్బారావు, ముత్యాల నాగేశ్వరరావు పెచ్చేటి సత్యనారాయణ, కుక్కల కిరణ్, దొమ్మేటి రాంబాబు, ఆవాళ్ల రాజారావు, రావి నాగరాజు, రావి రత్నకుమార్, కొవ్వూరి చిన్న రెడ్డి, నారిన బాబులు, ఏనుగుపల్లి వరప్రసాద్, దొమ్మేటి రాంబాబు,గొట్టుముక్కల ఏసురత్నం, మేడిచర్ల పండు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# టెక్నాలజీ సాయంతో చోరీని చేధించాం

- రూ. 4 లక్షలు విలువచేసే 4 బైకులు ,1 ఆటో స్వాధీనం
- చోరీని గుర్తించడంలో ప్రతిభ చూపించిన ఎస్. ఐ సత్యన్నారాయణను అభినందించిన జిలా ఎస్పీ
- త్వరలో రివార్డు ప్రకటన
- రానున్న స్థానిక సమస్యల నేపద్యంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి
- జిల్లా డీఎస్పీ వివేకానంద





**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** టెక్నాలజీ సహాయంతో చోరీకి గురైన నాలుగు బైకులను ,ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగిందని శ్రీకాకుళం డీఎస్పీ వివేకానంద తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాహనాలతో పొందూరు పోలీస్ స్టేషన్ లో గురువారం పత్రికా సమావేశం నిర్వహించారు. కార్డన్ సెర్చ్ లో బైకులు చోరీకి గురైనట్లు వచ్చిన పిర్యాదు మేరకు సాంకేతికతను వినియోగించుకుని పొందూరు ఎస్సై వి సత్యన్నారాయణ ,సిబ్బంది ప్రస్తుతం వాహనాలను వినియోగిస్తున్న వారిని గుర్తించి ఆరా తీయగా 3 బైకులను ప్రస్తుతం జైలు శిక్ష అనుభవిస్తున్న బొమ్మలాట మోహన్ రావు, 1 బైకుని బొమ్మలాట డిల్లీ, ఒక ఆటోను తోట శ్రీను చోరీ చేసినట్లు గుర్తించారు. ప్రస్తుతం ఈ వాహనాలను బొమ్మలాట డిల్లీ నుండి స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. చోరీకి గురైన వాహనాలు సుమారు రూ. 4 లక్షల వరకు ఉంటుందన్నారు. వాహనాలను ,బొమ్మలాట డిల్లీశ్వర రావును స్టేషన్ ఆవరణంలో ప్రదర్శించారు. చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ చూపిన ఎస్. ఐ వీ సత్యన్నారాయణ ,సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించినట్లు తెలిపారు. త్వరలో రివార్డు అందించనున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు. **సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి :** నాలుగు నెలల్లో స్థానిక సంస్థలు ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందువలన సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. ముఖ్యంగా శ్రీకాకుళం డివిజన్ పరిధిలో పొందూరు మండలంలోని ఇప్పటి నుండి సమస్యాత్మక గ్రామాలలో సమావేశాలు నిర్వహించి వివాదాలు లేకుండా ప్రయత్నాలు చేస్తామన్నారు. ఈ సారి బైండోవర్ కేసులలో ఇరుక్కుంటే రూ. 2 వేలు వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి. ఐ సత్యన్నారాయణ ,ఎస్. ఐ సత్యన్నారాయణ,ట్రైనింగ్ ఎస్. ఐ బీల మోహిని తదితరులు పాల్గొన్నారు.

# గురువులే సమాజ మార్గదర్శులు

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి శుభాకాంక్షలులి**


**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి)** తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే, గురువులు జీవితానికి దిక్సూచి చూపిస్తారు. వారే శిష్యుల భవిష్యత్తుకు బీజం వేయగల మహాశక్తులని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. దేశానికి గర్వకారణమైన తాత్వికవేత్త, విద్యావేత్త, భారత మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా పాటించడం ఈ దేశ సంస్కృతి, విలువల పట్ల గల గౌరవానికి నిలువెత్తు నిదర్శనమన్నారు.గురువు కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి కాదు. జీవితం ఎలా గడపాలో, ఆత్మవిశ్వాసం ఎలా పెంచుకోవాలో నేర్పించే మార్గదర్శి. గురువు లేకుండా విద్య లేదు. విద్య లేకుండా వికాసం లేదన్నారు. గురువు లేని సమాజం, వీధుల్లేనినగరం లాంటిదేనని పేర్కొన్నారు. దేశానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంలో డా. రాధాకృష్ణన్ పాత్ర అమోఘమని కొనియాడారు. తాత్వికత, జ్ఞానవేదికపై ఆయన వేసిన బాటే నేటి భారత విద్యా వ్యవస్థకు ప్రేరణమని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తూ అమలు చేసిన అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, నాడు-నేడు వంటి ప్రతిష్టాత్మక పథకాల విజయవంతం కావడానికి ఉపాధ్యాయుల సహకారం ఎనలేనిదిగా పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతుండడంలో ఉపాధ్యాయుల అంకితభావం, కృషి ఆమోఘమన్నారు.విద్యార్థులు రేపటి పౌరులని,వారి జీవితాలను తీర్చిదిద్దే శిల్పులు గురువులే. ప్రతి విద్యార్థి హృదయంలో చిరకాలం నిలిచే మహనీయులే మన ఉపాధ్యాయులని, అటువంటి వారిని గౌరవించడమే మన సంస్కృతి అని అన్నారు.ఈ సందర్భంగా డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సందర్భంగా నివాళులర్పిస్తూ, దేశ విద్యావ్యవస్థను ధైర్యంగా నడిపిస్తున్న ఉపాధ్యాయ సముదాయానికి అభినందనలు, శుభాకాంక్షలును శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.



# విద్యార్థులను లైంగిక వేధింపులకు గురిచేసిన అరుణ్ కుమార్ అనే ఉపాధ్యాయుడు పై చర్యలు తీసుకోవాలి

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని**

**బద్వేల్ సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్)** చిన్న కేశం పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ తొట్టిగారిపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు డిప్యూటేషన్ పై వచ్చి విద్యార్థులను లైంగిక వేధింపులకు గురిచేసిన జి అరుణ్ కుమార్ అనే ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బద్వేల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ 03-09-2025 వ తేదీ తొట్టిగారి పల్లె ఎంపీపీ పాఠశాలకు డిప్యూషన్ పై వెళ్లిన ఉపాధ్యాయుడు అరుణ్ కుమార్ నాలుగో తరగతి ఐదవ తరగతి రెండో తరగతి చదువుతున్న విద్యార్థులపై అసభ్యకరంగా ప్రవర్తించాడు మరుసటి రోజు అనగా ఈరోజు04-09-2025 వ తేది ఉపాధ్యాయుడు పాఠశాలకు రాగా విద్యార్థులు తల్లిదండ్రులు గొడవ చేయడంతో పాఠశాల నుండి వెళ్లిపోయి చిన్నకేశం పల్లె జిల్లా పరిషత్ పాఠశాలలో తలదాచుకోవడం జరిగింది జరిగిన తప్పిదాన్ని దాచిపెట్టడానికి చిన్నకేశంపల్లి ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ పెంచలయ్య గారు ప్రయత్నించారు సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరిస్తూ చిన్న పిల్లలను అని



చూడకుండా హేయంగా ప్రవర్తించినటువంటి అరుణ్ కుమార్ ను సస్పెండ్ చేయాలని దానితోపాటు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరుచున్నాము లేని పక్షంలో అన్ని విద్యార్థి యువజన సంఘాలను కలుపుకొని జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేపడుతామని వారు హెచ్చరించారు. సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచంట ఎమ్మెల్యే పితాని సహకారంతోనే పెనుగొండ అభివృద్ధి :



**శ్యామల సోని**

**మురుగు డ్రెయిన్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**పెనుగొండ సొసైటీ చైర్మన్ వేద వ్యాస శాస్త్రి తో కలిసి రైన్ పనులు పరిశీలించిన సర్పంచి శ్యామల సోని**

**నమస్తే భారత్ , పెనుగొండ, సెప్టెంబర్-4:** మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సహకారంతోనే పెనుగొండ అభివృద్ధికి నిధులు మంజూరు చేయటంలో విశేష కృషి చేస్తున్నారని గ్రామ సర్పంచి నక్కా శ్యామల సోని అన్నారు. పెనుగొండ గుర్రాల వీధిలో మురుగు డ్రెయిన్ నిర్మాణ పనులను గురువారం పెనుగొండ సొసైటీ చైర్మన్ నక్క వేదవ్యాస శాస్త్రితో కలసి సర్పంచి శ్యామల సోనీ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచి శ్యామల సోని మాట్లాడుతూ ఆచంట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సహకారంతోనే గ్రామం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. గ్రామ ప్రగతికి, మౌలిక వసతులు కల్పనకు రూ. కోట్లు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. గుత్తేదారులు నాణ్యతలో లోపాలు లేకుండా మురుగు డ్రైనులు పనులు చేపట్టేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని ఆమె తెలిపారు. కాంట్రాక్టర్లు పటిష్టంగా పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సొసైటీ చైర్మన్ నక్కా వేదవేశ శాస్త్రి, పంచాయతీ వార్డు మెంబర్ వెంద్ర మంగ అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లిలో 15 అడుగుల వినాయక విగ్రహాన్ని వైభవంగా నిమజ్జనం



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 4 ( ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మూడు రోడ్ల కూడలిలో వినాయక చవితి వేడుకల సందర్భంగా 15 అడుగుల వినాయక విగ్రహాన్ని గురువారం అత్యంత వైభవంగా నిమజ్జన చేశారు. ఈ సందర్భంగా నవరాత్రుల సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. ప్రతిరోజు రాత్రి వేళల్లో హరికథలు, సాసవల చిన్నమ్మ కథ, బ్రహ్మంగారి జీవిత చరిత్ర, డ్రామా మరియు నృత్య ప్రదర్శనలు ఘనంగా సాగినట్టు సమాచారం. అదేవిధంగా, ప్రతి రోజు మధ్యాహ్నం దాతల వలన అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విగ్రహం దాతలు అన్నదానం దాతలు వినాయకుడు భక్తులు , లక్కిరెడ్డిపల్లి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్‌గా మందపాటి ఆంధ్రెయ

**బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజును మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి సీనియర్ నాయకుడు**



**బాపట్ల, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మందపాటి ఆంధ్రెయ గారు రాష్ట్ర నాటక అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజును మర్యాదపూర్వకంగా కలిసారు.తన నియామకానికి కారణమైన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆంధ్రెయ గారు మాట్లాడుతూ, తెలుగు నాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా యువతలో నాటక కళ పట్ల ఆసక్తి పెంపొందించడానికి, గ్రామీణ ప్రాంతాల్లో కళా ప్రదర్శనలకు అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మందపాటి ఆంధ్రెయని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నాటక రంగానికి ఆయన చేసిన సేవలు మరింత విస్తృత స్థాయిలో కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. పట్టణం నుండి నియామక గౌరవం రావడం బాపట్ల ప్రజలకు గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు.

## అన్నం పెట్టె రైతులకు దిక్కు తోచని స్థితిలోకి నెట్టేసిన కూటమి సర్కార్

**- ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా**



**వైఎస్ఆర్ కడప జిల్లా సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** అదిగో వచ్చేస్తుంది ఇదిగో వచ్చేస్తుంది అని రైతులకు మభ్య పెడుతున్నారు కానీ యూరియా అయితే రైతులకు అందడం లేదు. ఈ రోజు బ్లాక్ లో యూరియా మూట వెయ్యి రూపాయలు పెట్టి కొందాం అనుకున్నా దొరకడం లేదు. ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి ఎప్పుడూ లేదు. రైతులకు సకాలంలో యూరియా అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమయింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రైతులకు యూరియా అందించాలి. ఏటా 7 లక్షల టన్నుల యూరియా అవసరం. కూటమి ప్రభుత్వం 4- 5 లక్షల టన్నులు ప్రైవేటు వ్యాపారస్తులకు ఇచ్చేసింది.. తిరిగి వాళ్ళే యూరియా అమ్ముకున్నారు అంటోంది. బస్తా ఎక్కువ ధరపెట్టి కొనాలన్నా దొరకడం లేదు. వరి పంటలు సాగు చేసే సమయంలో ముఖ్యంగా కావలసిన యూరియా మునుపెన్నడూ లేని విధంగా కొరత రావటం రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది. అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన ఒక్క యూరియా బస్తా కూడా రైతులకు అందడం లేదు. పక్క రాష్ట్రాలకు యూరియా తరలించి సొమ్ము చేసుకుంటే కఠిన చర్య

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహణ

**రాయచోటి సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు భారతరత్న ,మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 137 వ జయంతి సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్, వైస్ ప్రిన్సిపాల్ అధ్యాపకులు నివాళులర్పించి గురుపూజోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి అధ్యాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశంలోని వివిధ విద్యాసంస్థలలో విద్యా సేవలు అందించి దేశ ప్రతిష్ఠను ఇనుమడింప చేశారని ప్రతిఫలంగా రాధాకృష్ణన్ గారి జన్మదినోత్సవాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపు కుంటున్నామని వివరించారు. అజ్ఞాన తిమిరాన్ని పారద్రోలి విజ్ఞానజ్యోతి వెలిగించే వాడే గురువు అని కావున గురువును సేవించి గౌరవించడం మన సనాతన సంప్రదాయమని వివరించారు. ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానానికి చేర్చువాడు , జీవ తత్వాన్ని ,జీవన తత్వాన్ని 'జీవిత తత్వాన్ని తెలియపరిచే వాడే గురువు అని సూచించారు .చదువే తరగని ఆస్తి అని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమని అభిప్రాయపడ్డారు. నైతిక విలువలు, క్రమశిక్షణ ,అంకితభావం వంటి అంశాలపై




విద్యార్థి దశలోనే అవగాహన కల్పించి విద్యార్థులకు దిశా నిర్దేశం కల్పించడంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమని వివరించారు .ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉపాధ్యాయ దినోత్సవం యొక్క విశిష్టతను గురించి తమ అభిప్రాయాలను తెలియజేశారు .ఈ కార్యక్రమంలోప్రిన్సిపల్ డాక్టర్ వి . బాలాజీ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ వివిధవి భాగాధిపతులు ,అధ్యాపకులు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


# మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా అన్నా క్యాంటీన్ల నిర్వహణకు రూ.2 లక్షల విరాళం అందజేత

**రాయచోటి సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** ఎంతో మందికి ఆకలిని తీర్చుతున్న అన్నా క్యాంటీన్ ల నిర్వహణ కు సంబంధించి రాయచోటి నియోజక వర్గం లో రెండు అన్నా క్యాంటీన్ ల నిర్వహణ కు గాను గురువారం రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయం నందు అన్నా క్యాంటీన్ ల నిర్వాహకులకు మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా రూ.2 లక్షలను విరాళంగా అందజేసిన డా. మండి పల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



# వినాయక నిమ్మజ్జన మహోత్సవంలో శ్రీకాంత్ రెడ్డి

**రామాపురం సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** రామాపురం మండలం నల్లగుట్టపల్లె గ్రామం కర్ణపువాండ్లపల్లె లో గురువారం నిర్వహించిన వినాయక నిమ్మజ్జన మహోత్సవంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి కరుణా కటాక్షాలతో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషం గా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలు, నిమ్మజ్జన కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో, శాంతి యుతంగా, జాగ్రత్తగా నిర్వహించాలని ఆయన యువతను కోరారు.



# త్యాగనిరతికి ప్రతిబింబం మహమ్మద్ ప్రవక్త జీవితం...

**మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.**

**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 4 ( ప్రజా జ్యోతి )** త్యాగనిరతికి ప్రతిబింబం మహమ్మద్ ప్రవక్త జీవితమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిఅన్నారు. మహమ్మద్ ప్రవక్త జీవితం మానవ జాతికి ఆదర్శమన్నారు. సామరస్యం, సోదరభావం , ఇతరుల పట్ల ప్రేమ ప్రవక్త చూపిన మార్గాలని, ఆ మార్గాలలో ప్రజలందరూ నడవాలన్నారు. మిలాద్ ఉన్ నబీ పండుగ ప్రజల్లో సోదరభావం, సహనం, కరుణ, ఐక్యతలను మరింత పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు.




# గురువులే సమాజ మార్గదర్శులు...

**ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి శుభాకాంక్షలు**

**రాయచోటి సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే, గురువులు జీవితానికి దిక్సూచి చూపిస్తారు. వారే శిష్యుల భవిష్యత్తుకు బీజం వేయగల మహాశక్తులని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. దేశానికి గర్వకారణమైన తాత్వికవేత్త, విద్యావేత్త, భారత మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా పాటించడం ఈ దేశ సంస్కృతి, విలువల పట్ల గల గౌరవానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. గురువు కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి కాదు. జీవితం ఎలా గడపాలో, ఆత్మవిశ్వాసం ఎలా పెంచుకోవాలో నేర్పించే మార్గదర్శి. గురువు లేకుండా విద్య లేదు. విద్య లేకుండా వికాసం లేదన్నారు. గురువు లేని సమాజం, వీధుల్లేనినగరం లాంటిదేనని పేర్కొన్నారు. దేశానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంలో డా. రాధాకృష్ణన్ పాత్ర అమోఘమని కొనియాడారు. తాత్వికత, జ్ఞానవేదికపై ఆయన వేసిన బాటే నేటి భారత విద్యా వ్యవస్థకు ప్రేరణమని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తూ అమలు చేసిన అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, నాడు-నేడు వంటి ప్రతిష్టాత్మక పథకాల విజయవంతం కావడానికి ఉపాధ్యాయుల సహకారం ఎనలేనిదిగా పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతుండడంలో ఉపాధ్యాయుల అంకితభావం, కృషి అమోఘమన్నారు. విద్యార్థులు రేపటి పౌరులని,వారి జీవితాలను తీర్చిదిద్దే శిల్పులు గురువులే. ప్రతి విద్యార్థి హృదయంలో చిరకాలం నిలిచే మహనీయులే మన ఉపాధ్యాయులని, అటువంటి వారిని గౌరవించడమే మన సంస్కృతి అని అన్నారు. ఈ సందర్భంగా డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సందర్భంగా నివాళులర్పిస్తూ, దేశ విద్యావ్యవస్థను ధైర్యంగా నడిపిస్తున్న ఉపాధ్యాయ




సముదాయానికి అభినందనలు, శుభాకాంక్షలును శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# ఎర్రముక్కపల్లి గాంధీ హై స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు కు ముఖ్యఅతిథిలుగా

**టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి గారు మరియు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి గారు**






**వైఎస్ఆర్ కడప జిల్లా సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** ఎర్రముక్కపల్లి గాంధీ హై స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు కడప నగరంలోని ఎర్రముక్కపల్లి గాంధీ హై స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇంటాక్ లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో గురువులను సత్కరించే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి గారు మరియు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి గారు పాల్గొన్నారు నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ గురువులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, వారి అంకితభావం విద్యార్థుల భవిష్యత్తును నిర్మిస్తుందని, ఉపాధ్యాయ దినోత్సవం ద్వారా వారి సేవలకు గౌరవం తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగి వేమన యూనివర్సిటీ ప్రిన్సిపాల్, కోటిరెడ్డి, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, ఇంటాక్ లైన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఫేక్ పార్టీ,, ఫేక్ ప్రచారాలు

**ప్రజలు ఓట్లు వేసి గెలిపించింది అసెంబ్లీ కి వెళ్లి మాట్లాడడానికి**
**ఆకేపాటి కి అసెంబ్లీ కి వెళ్ళే బాధ్యత లేకుంటే రాజీనామా చెయ్యాలి**
**అసెంబ్లీ లో పోరాడు అంటే ప్రెస్ మీట్ లో పోరాడుతున్నారా ఆకేపాటి**
**రాజంపేట ప్రజలకు మంచి చేస్తామంటే దొంగ ఏడుపులా**
**రాజంపేటకు అన్యాయం చేసినప్పుడు జగన్మోహన్ రెడ్డిని ఎందుకు ప్రశ్నించాలా**
**రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు**



**రాజంపేట సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** దమ్ముంటే అసెంబ్లీకి వెళ్లి రాజంపేట పై పోరాడాలి లేదా రాజంపేటకు అన్యాయం చేసిన పార్టీకి రాజీనామా చేసి ప్రజలతో కలిసి జిల్లా కేంద్రం కోసం కృషి చేయాలి జగన్మోహన్ రెడ్డి తప్పు చేశాడని ఒప్పుకునే దమ్ము మీకుందా చంద్రబాబును ప్రశ్నించే అర్హత ఆకే పాటికి లేదు అసెంబ్లీకి వెళ్ళని ఎమ్మెల్యేకు ప్రజల బాధలు ఎలా తెలుస్తాయి రాజంపేటకు అన్యాయం జరిగిన మీ ఆస్తులు అయితే పెరిగాయిగా రాజంపేటకు అన్యాయం చేసింది ఎవరు ప్రజలందరికీ తెలుసు రాజంపేటకు అన్యాయం చేసిన జగన్ రెడ్డిని ఆకేపాడుకు పిలిపించుకొని సంబరాలు చేసుకున్నది ఎవరు ఇప్పటికే జిల్లా కేంద్రాలపై మంత్రివర్గ కమిటీ పని చేస్తుంది రాజంపేట నియోజకవర్గంలో ప్రాజెక్టులను, కార్యాలయాలను, జిల్లా కేంద్రాలను, మెడికల్ కాలేజ్ను వైసీపీ ప్రభుత్వంలో తరలించకపోతుంటే ఎక్కడ దాక్కున్నారు రాజంపేటకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుకే ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు జగన్మోహన్ రెడ్డి జిల్లా కేంద్రాన్ని ఇవ్వలేనప్పుడు తప్పు జరిగిందని మీరెందుకు ప్రశ్నించలేదు మెడికల్ కాలేదు ఎంపీ మిధున్ రెడ్డి మదనపల్లికి తరలించకపోతే మీరు ప్రభుత్వ భూముల కబ్జాలలో బిజీగా ఉన్నారా వెంకటేశ్వర స్వామి ఆస్తులను కాజేసేందుకు ఉన్న శ్రద్ధ ఏం ప్రెస్ మీట్ ప్రజలపై ఉంటే జిల్లా కేంద్రం రాజంపేటకి ఎప్పుడో వచ్చేది తప్పు మీరు చేసి, ప్రజల గొంతు కోసి, ఇప్పుడు నంగనాచి కబుర్లు చెబుతున్నారా రాజంపేట జిల్లా కేంద్రం కోసం రాజంపేట టీడీపీ కట్టుబడి ఉంది. తమ అభిప్రాయాలను ఎక్కడా చెప్పాలో అక్కడే చెప్పాం మీరు భూకబ్జా లు చేసుకోండి మేము రాజంపేట అభివృద్ధి చేసుకుంటాం ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీకి వెళ్లకుండా ఫేక్ ప్రెస్ మీట్ లు పెడితే ఉపయోగమేమిటి? జగన్ రాజంపేటకు చేసిన మోసాన్ని ప్రశ్నించలేని మోసగాళ్లు టిడిపిని ప్రశ్నిస్తారా రాజంపేట అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం మెడికల్ కాలేజీ తీసుకువస్తాం అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు తీసుకొస్తాంజగన్ రాజంపేటకు అన్యాయం చేశారని ఎమ్మెల్యే ఒప్పుకుని టిడిపి నీ డిమాండ్ చేయాలి ఇక్కడి ప్రజల గొంతు కోసి మరొక డ్రామా కు తెరలేపారా వైసీపీ నాయకులపై ధ్వజమెత్తిన రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారు

# పలు వినాయకుని విగ్రహాల దగ్గర పూజ మరియు అన్నదానం

**కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు**

**రాయచోటి సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణం గాలివీడురోడ్డు గణేష్ నగర్ వినాయకుని విగ్రహం దగ్గర పూజ కార్యక్రమ పాత రాయచోటి వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన పూజ మరియు అన్నదానం రామాపురం ఆరిండ్ల వీధిలో వినాయక విగ్రహం దగ్గర ఏర్పాటుచేసిన పూజ మరియు అన్నదానం రామాపురం హాస్టల్ వీధిలో వినాయక విగ్రహం దగ్గర ఏర్పాటుచేసిన పూజ మరియు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనియమం అన్నారులి. ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు. వినాయకుని ఉత్సవ కమిటీ సభ్యులు ప్రసాద్ బాబు గారికి ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు



# ఘనంగా మహా గణపతి వసంతోత్సవ అభిషేక కార్యక్రమం

- గ్రామం సుభిక్షంగా ఉండేందుకు ప్రత్యేక పూజలు
- వేద మంత్రోర్చనలతో కుంకుమ పూజలు , పంచామృత అభిషేకాలు ,దీపారాధన
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు
- గణనాథుని నామస్మరణ తో మారుమ్రోగిన ప్రాంగణం

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** వినాయక నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పొందూరు మండల కేంద్రంలో వెంకటేశ్వర కాలనీలో మహా గణపతి వసంతోత్సవ అభిషేక కార్యక్రమం వైభవంగా జరిగింది. పురోహితులు కూనపులి వినయ్ శర్మ వేద మంత్రోర్చనలతో గణనాథునికి పంచామృత అభిషేకాలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్క మహిళకి ఈ సందర్భంగా



పంచలోహ వరసిద్ధి వినాయక విగ్రహాన్ని అందజేశారు. అనంతరం కూనపులి వినయ్ శర్మ మాట్లాడుతూ లోకకల్యాణార్థం గ్రామం సుభిక్షంగా ఉండాలని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతీ ఏటా వేంకటేశ్వర కాలనీలో వినాయక నవరాత్రి మహోత్సవాల అంగరంగ వైభవంగా



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీపారాధన కుంకుమ పూజలు పంచామృత అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మరింత దైవ భక్తిని ప్రజల్లో నింపుతూ గ్రామ సుభిక్షంగా ఉండేందుకు ఇటువంటి కార్యక్రమాలు మరింత దోహదం చేస్తాయన్నారు.

# కాలవలు కల్వర్టులను సైతం ఆక్రమిస్తున్న పట్టించుకోని గోపవరం రెవెన్యూ అధికారులు




**బద్వేల్ సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్)** గురువారం నాడు గోపవరం మండలం గోపవరం గ్రామ పొలం సర్వేనెంబర్ 1665 లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) గోపవరం మండల సమితి ఆధ్వర్యంలో పర్యటించడం జరిగింది ఈ పర్యటన కార్యక్రమాన్నిదేశించి భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వి. వీరశేఖర్ మాట్లాడుతూ. గోపవరం మండల పరిధిలోని కాలవలు కలవర్టు మరియు ప్రభుత్వ స్థలాలు యదేచ్చగా కబ్జారాయుల్లు కబ్జా చేస్తున్న పట్టించుకోని రెవెన్యూ అధికారుల తీరు చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో సెంచరీ ఫ్యాక్టరీ భూములు ఇచ్చినటువంటి వారికి అప్పటి రెవెన్యూ అధికారులు లాటరీ పద్ధతి ద్వారా వారికి భూములు కేటాయించడం జరిగిందన్నారు ఆ భూములు ఎవరు అమ్మకూడదు కొనకూడదని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ కొంతమంది రియల్ ఎస్టేట్ దారులు ఆ భూములు కొనుగోలు చేసి ఆ భూములు పక్కనే ఉన్నటువంటి కాలువలను కలవర్టుల ను ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి పక్కనే ఉన్నటువంటి వారికి లక్షలాది రూపాయలకు అమ్మకాలు కొనుగోలు చేస్తున్నారని ఆయన అన్నారు. అలా చేయడం వల్ల నేషనల్ హైవే రోడ్ 67 పక్కనే పెద్ద ఫారెస్ట్ ఉండడం కారణంగా వర్షాకాలంలో ఆ ఫారెస్ట్ నుండి పెద్ద ఎత్తున నీరు ప్రవహించే అవకాశం ఉందన్నారు. ఈ కబ్జాదారులు ఆ కాలువలు బూర్చి వేయడం వలన పెద్ద ఎత్తున వచ్చిన నీరంతా రోడ్డుపైన నిలిచే అవకాశం భారీగా ఉంటుంది అలాంటి పరిస్థితుల్లో వాహనాల రాకపోకలకు తీవ్రమైన ఇబ్బంది కలిగే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి కబ్జాకు గురి అయినటువంటి ఆ స్థలాల దగ్గరికి వెళ్లి తక్షణమే చర్యలు తీసుకుని కబ్జాకు గురైనటువంటి స్థలాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పి వి రమణ గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య శాఖ కార్యదర్శి ఎన్ ఓబులేసు కమిటీ సభ్యులు సుబ్బరాయుడు ఓబులమ్మ శివ పెంచలయ్య వెంకటేష్ లచ్చుమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొడవటంచ ఆలయ అభివృద్ధి పనులను

# యుద్ధప్రాతిపదికన పూర్తి చేయండి

**గర్భగుడి, అన్నదాన సత్రాలు, క్యూలైన్లు, విమాన గోపురం, అర్థమండపం, ఆర్చి తదితర పనులపై చర్చ.**

**ఆలయ పున:ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తానన్న ఎమ్మెల్యే..**

**కొడవటంచ ఆలయంలో అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం..**




**జయశంకర్ భూపాలపల్లి :** కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులకు, గుత్తేదార్లకు సూచించారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలోని వేడుకల మందిరంలో ఆలయ చైర్మన్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, దేవాదాయశాఖ, పీఆర్, ఆర్ అండ్ బీ, టూరిజం, మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈలు, డీఈలు, ఏఈలు మరియు రేగొండ ఎమ్మార్వో, ఎంపీడీవో, గుత్తేదారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమీక్షా సమావేశంనకు ముందు ఎమ్మెల్యే బాలాలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో ఆలయంలో జరుగుతున్న వివిధ పనుల పురోగతిపై అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. గర్భగుడి, అన్నదాన సత్రాలు, క్యూలైన్లు, విమాన గోపురం, అర్థమండపం, ఆర్చి తదితర పనులపై రివ్యూలో చర్చ జరిపారు. అదేవిధంగా, మరో మూడు నాలుగు నెలల్లోపు అన్ని పనులు పూర్తయితే ఆలయ పున:ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. దాదాపు వంద ఏళ్ల కిందట స్వామివారికి ఆలయాన్ని నిర్మించారని, ఆలయాన్ని పట్టించుకునే నాథులు లేక ఇన్నాళ్లు నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.12.15 కోట్లతో ఆలయంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో ప్రధానంగా విమాన గోపురం అర్ధ మండపం, మహా మండపం పునర్నిర్మాణానికి రూ.3.77 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అద్దాల మండపం కోసం రూ.5 లక్షలు, అల్వార్ నిలయానికి రూ.1.10 లక్షలు, పాకశాల భవనానికి రూ.7.5 లక్షలు, క్యూలైన్ల నిర్మాణానికి రూ.30 లక్షలు, అన్నదాన సంత్రానికి రూ.40 లక్షలు, ఆలయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి రూ.15 లక్షలు, భక్తుల బస కోసం రూ.5.5 లక్షలు, రూ.50 లక్షలతో చుట్టూ కాంపౌండ్, తాగునీటి ట్యాంక్ కోసం రూ.30 లక్షలు, ఈవో, ఇతర అధికారుల ఆఫీస్ కోసం రూ.50 లక్షలు, అర్చకుల వసతి గృహాలకు రూ.50 లక్షలతో ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గణపురం మండలం బుద్దారం గ్రామం నుండి కొడవటంచ గ్రామం వరకు నిర్మాణంలో ఉన్న రెండు వరుసల రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆ శాఖ అధికారులకు సూచించారు. రేగొండ పోలీస్ స్టేషన్ వద్ద అసంపూర్తిగా ఉన్న ఆర్చి పనులు పూర్తయ్యాయని, త్వరలోనే ఆర్చిని ప్రారంభించబోతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.

# గణనాథుల నిమజ్జనం ఘనంగా జరుపుకోవాలి



**వనపర్తి :** జిల్లాలో ఈనెల 5వతేదీన వినాయక నిమజ్జనాలు భక్తిప్రపత్తులతో పరస్పర సహకారంతో శోభాయాత్రలు నిర్వహించి, గణపయ్యలకు జిల్లావ్యాప్తంగా ఘనమైన వీడ్కోలు పలుకుదామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు.గణేశ్ నవరాత్రులు ముగించుకొని వనపర్తి జిల్లాలో వివిధ ప్రాంతాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. గురువారం రోజు వనపర్తి పట్టణం నల్లచెరువు వద్ద నిమజ్జనం జరిగే ప్రదేశాన్ని, నిమజ్జన శోభయాత్ర జరిగే రూట్ ను జిల్లా ఎస్పీ ఇతర ప్రభుత్వశాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ.... నిమజ్జన సమయంలో పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. పోలీసుశాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు, ఇతర ప్రభుత్వశాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు, మంచినీటి వసతి ఏర్పాటు చేశామని, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజఈతగాళ్ల అందుబాటులో ఉంటారన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగింది అన్నారు. అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు త్వరితగతిన పూజలు ముగించి వెలుతురు ఉండగానే తమ విగ్రహాలను జాగ్రత్తగా తరలించాలని ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చిన్న పిల్లలు మహిళలు శోభ యాత్రలో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలని అలాగే ట్రాక్టర్ల, లారీలపై, ఇతర వాహనాలపై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించాలని కాళ్లు చేతులు క్రిందకు వేలాడస్తు ప్రయాణం సాగించవద్దని పొరపాటున కాలుజారి పడిపోతే ప్రమాదం సంభవిస్తుందని అన్నారు. నిమజ్జనం సమయంలో, క్రేన్ సహాయంతో నిమజ్జనం చేసే సమయంలో యువత చిన్నారులు మహిళలు అప్రమత్తంగా ఉండాలని సహాయకులు అందుబాటులో ఉండాలని అన్నారు .నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసువారి సూచనలను పాటించాలని కోరారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వెంకటేశ్వర్లు, వనపర్తి సీఐ, కృష్ణయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కురసాల సత్యనారాయణ పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైన ముదునూరి



**అన్నవరం సెప్టెంబర్ 4 ప్రజాజ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** మాజీ మంత్రి కురసాల కన్నబాబు తండ్రి కురసాల సత్యనారాయణ చిత్రపటానికి జిల్లా నాయకులతో కలసి నివాళులర్పించిన ముదునూరి కాకినాడ లో కన్నబాబు నివాసంలో కన్నబాబు తండ్రి సత్యనారాయణ పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైన జిల్లా నాయకులు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యే లు, మాజీ ఎంపీ లతో కలసి మాజీ మంత్రి కురసాల కన్నబాబు ని పలకరించి, స్వర్గీయ కురసాల సత్యనారాయణ గారి చిత్ర పటానికి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణం రాజు

## గణనాథుడి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎస్సై దివ్య

**జయశంకర్ భూపాలపల్లి :** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లిగోరి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడిని స్థానిక కొత్తపల్లిగోరి ఎస్సై దివ్య దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ నిర్వాహకులు గ్రామస్తులకు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై దివ్య మాట్లాడుతూ... ప్రజలందరి ఐక్యతతో జరిగే వినాయక నవరాత్రి ఉత్సవాలు గ్రామస్తుల ఐక్యతకు, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. అందరూ శాంతి, సౌభ్రాతృత్వంతో గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటూ, విజయవంతం చేయాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ఎస్సై దివ్య కు కమిటీ మహిళా సభ్యులు చిరిపోతుల లక్ష్మీ, బిళ్ల రజిత, పనాస రమ, కానిగంటి రమ, కసుబోసుల జ్యోతి, పంచగిరి వనమాల తదితరులు శాలువా కప్పి సన్మానం చేశారు.

## డాక్టర్లు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలి

**భూపాలపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం**

**జయశంకర్ భూపాలపల్లి** ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం, ఖాళీగా ఉన్న సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, వైద్య సిబ్బందితో సౌకర్యాలు కల్పన, సిబ్బంది నియామకం, మెరుగైన వైద్య సేవలకు అధునాతన పరికరాలు ఏర్పాటు తదితర అంశాలపై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైద్యులు నిబద్ధతతో పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని తద్వారా జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ అత్యంత ప్రధానమని స్పష్టం చేశారు. 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి అవసరమైన సిబ్బంది నియామకానికి, పరికరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రిలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. మహారాష్ట్ర నుండి ప్రజలు వైద్య సేవలకు వస్తుంటారని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై ప్రజలకు నమ్మకం కలిగేలా సేవలు అందించాలని ఆసుపత్రిలో ఉన్న సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఆసుపత్రిలో పారిశుధ్యం, క్లీనింగ్ బాగా లేదని అన్నారు. మురుగు నీరు నిల్వలు లేకుండా డ్రైనేజీ పనులు చేపట్టి నీళ్లు బయటికి పంపేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సేవలకు ప్రజలు పెద్దఎత్తున వస్తున్నందున శానిటేషన్ పనులు నిర్వహణకు అదనపు పారిశుధ్య సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బంది నియామకానికి కావలసిన విభాగాల ప్రత్యేక వైద్యులను నియమిస్తామని తెలిపారు. ఇప్పటికే సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక చొరవతో సి.టి స్కాన్ మిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలోనే సి.టి స్కాన్ మిషన్ ను ప్రారంభించి రోగులకు సేవలు అందుబాటులోకి తెస్తామని అన్నారు.

## సెయింట్ ఆన్స్ ఇంక్యూబేషన్ ఫౌండేషన్ ప్రారంభించిన మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్:** మెహదీపట్నం సెయింట్ ఆన్స్ కాలేజ్లో సెయింట్ ఆన్స్ ఇంక్యూబేషన్ ఫౌండేషన్ (ఎంఎఈ) ను రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ సూపీరియర్ జనరల్, స్కూల్స్ ఌ కాలేజెస్ అధ్యక్షురాలు రెవ. మదర్ జనరల్ అంతోనమ్మ రిబ్బన్ కట్ చేసి వేడుకను ఆరంభించారు. గౌరవ అతిథి ప్రొఫెసర్ గడ్డం నరేష్ రెడ్డి (ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ మరియు వాణిజ్య విభాగ డీన్, ఎఅఎచిజ) ఎంఎఈ లోగోను ఆవిష్కరించగా, “స్టార్టప్ ప్రీమియర్ ఇన్నోలాంచ్” ను హైదరాబాద్ ప్రావిన్షియల్ సూపీరియర్ రెవ. సిస్టర్ డి. అన్ రోస్ ప్రారంభించారు. కాలేజ్ ప్రిన్సిపాల్ డా. సిస్టర్ ఎ. విజయ రాణి మాట్లాడుతూ, “ఎంఎఈ ద్వారా విద్యార్థినులు, అధ్యాపకులు వ్యాపార రంగంలో కొత్త ఆలోచనలతో ముందడుగు వేసేందుకు ప్రోత్సాహం అందుతుంది” అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, “సెయింట్ ఆన్స్ కాలేజీ ఫర్ ఉమెన్లో ఇంక్యూబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి రావడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ కేంద్రం విద్యార్థినులకు మంచి శిక్షణను అందించి, ఉపాధితో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. కాలేజీకి ఎప్పుడైనా అవసరమైతే ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది” అని తెలిపా రు. అలాగే, కాలేజీ ఔఅఅ విభాగం ఇచ్చే శిక్షణ, విద్యార్థినులకు అందిస్తున్న ప్రోత్సా హాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ నిపుణులు, ఇంక్యూబేషన్ సెంటర్ కన్వీనర్ డా. సుమ రెడ్డి, కో-కన్వీనర్ నీరజతో పాటు పలువురు పాల్గొన్నారు

## వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద వచ్చింది

**ప్రభుత్వం మిమ్మల్ని కచ్చితంగా ఆదుకుంటుంది**

**కామారెడ్డి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కామారెడ్డి జిల్లా వరద ప్రాంతాల్లో పర్యటించారు. స్థానికులతో మాట్లాడారు. సీఎం మాట్లాడుతూ వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద వచ్చింది. ప్రభుత్వం మిమ్మల్ని కచ్చితంగా ఆదుకుంటుంది. మీ ఎమ్మెల్యే మదన్ మోహన్ మీకు అండగా నిలిచి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చూశారని అన్నారు. కష్టం వచ్చినపుడు అండగా ఉండే వాడే నాయకుడు. మీకు అండగా ఉండి ఎమ్మెల్యే అడ్డుకున్నారు. కష్టాల్లో ఉన్నపుడు ప్రజలకు తోడుగా ఉండాలని నాయకులకు సూచిస్తున్నా. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు దెబ్బతిన్నాయి . పోచారం ప్రాజెక్టు వరదలకు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడింది. తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేశాం. ప్రత్యక్షంగా మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం. పంటపొలాల్లో ఇసుక మేటలు తొలగించుకు నేందుకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తాం. పంట నష్టపరిహారం అందిస్తాం . రోడ్లు, ప్రాజెక్టులను మరమ్మతులు చేసేందుకు అధికారులు అంచనాలు రూపొందిం చాలని అన్నారు.



# అఖండ-2 మూవీ రిలీజ్ డేట్.. ఆ రోజైనా వచ్చేనా?

బాలకృష్ణ- బోయపాటి కాంబోలో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'అఖండ'. 2021 డిసెంబరులో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. దీంతో ఈ మూవీకి సీక్వెల్‌గా అఖండ-2ను తెరకెక్కిస్తున్నారు. ఈ ఏడాది జూన్ 10న బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా టీజర్ కూడా రిలీజ్ చేశారు. అయితే ఈ నెలలోనే థియేటర్లలో విడుదల కావాల్సిన ఈ చిత్రం వాయిదా పడింది. పవన్ కల్యాణ్ హీరోగా వస్తోన్న ఓజీ ?సినిమా కోసం అఖండ-2ను వాయిదా వేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. దీంతో బాలయ్య సినిమా ఇంకెప్పుడా అని ఆడియన్స్ ఎదురు చూస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో ఉంటుందా లేదా అంతకుముందే డిసెంబర్‌లోనే రానుందా అని ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకులు తెగ కన్ఫ్యూజ్ అవుతున్నారు. అఖండ-2 విడుదల తేదీని ఇప్పటివరకు మేకర్స్ అధికారికంగా ప్రకటించలేదు. తాజాగా నందమూరి బాలకృష్ణ ఈ మూవీ రిలీజ్ డేట్‌పై హింట్ ఇచ్చేశారు. డిసెంబర్ తొలివారంలోనే అఖండ-2 రానుందని చెప్పేశారు. అయితే విడుదల తేదీని మాత్రం వెల్లడించలేదు. ఈ లెక్కన డిసెంబర్ 5న శుక్రవారం కావడంతో అదే రోజు రిలీజ్ కావొచ్చని టాలీవుడ్ ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఆ రోజైనా రిలీజవుతుందా? లేదంటే సంక్రాంతికి పోస్ట్‌పోన్ అవుతుందా? అనే విషయంపై మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

# గుడ్ న్యూస్ చెప్పిన కీర్తి సురేష్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ కెరీర్ పీక్స్‌లో ఉండగానే పెళ్లి చేసుకుంది. అయినప్పటికీ ఇండస్ట్రీకి దూరం అవకుండా.. వరుస చిత్రాల్లో నటిస్తోంది. కానీ గత కొద్ది కాలంగా విజయాన్ని అందుకోలేకపోతుంది. ఇక ఇటీవల కీర్తి ఉప్పుకప్పురంబు, రివాల్వర్ రీటా చిత్రాలతో ప్రేక్షకులను అలరించింది. ఈ రెండు బాక్సాఫీసు వద్ద హిట్ సాధించలేకపోయాయి. ఇక 2023 నుంచి హిట్ కోసం తాపత్రయపడుతున్న కీర్తి సురేష్‌కు నిరాశనే మిగులుతోంది. పెళ్లైనప్పటి నుంచి అమ్మడుకి లక్ పెద్దగా కలిసిరావడం లేదు. అయినా హిట్, ఫ్లాప్ అని ఆలోచించకుండా వరుస ప్రాజెక్ట్స్ అనౌన్స్ చేస్తోంది. తాజాగా, కీర్తి సురేష్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ గుడ్ న్యూస్ ప్రకటించింది. తాను చేస్తున్న సినిమాకు సంబంధించిన విషయాలను వెల్లడించింది. ఇందులో కోలీవుడ్ కీర్తి సురేష్, సంచలన దర్శకుడు మిస్కిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు ప్రవీణ్ విజయ్ దర్శకత్వం వహిస్తున్నారు. 'ప్రొడక్షన్-9' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని డ్రమ్‌స్టిక్ ప్రొడక్షన్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అలాగే త్వరలోనే షూటింగ్ కూడా స్టార్ట్ కాబోతుంది. ఈ విషయాన్ని తెలుపుతూ.. "మేము ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. ప్రొడక్షన్-9 ప్రాజెక్ట్ పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది" అనే క్యాప్షన్ జత చేసింది. అలాగే మూవీ టీమ్‌తో తీసుకున్న ఫొటోలను షేర్ చేసింది. దీంతో ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు సూపర్ ఎగ్జైటెడ్.. అంటూ కంగ్రాట్స్ చెబుతున్నారు.



# ఈ యూనిఫాం వేసుకున్న ప్రతీ ఒక్కడికి అందరూ ఫ్యామిలీనే రా..

## సస్పెన్స్‌గా అథర్వ మురళి టన్నెల్ ట్రైలర్

గద్దల కొండ గణేశ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాడు కోలీవుడ్ యాక్టర్ అథర్వ మురళి  తెలుగులో సినిమాలో మెరిసిన ఈ టాలెంటెడ్ యాక్టర్ టెన్నెల్ సినిమా కోసం ఖాకీ చొక్కా వేసుకున్నాడు. ఈ సారి యాక్షన్ ప్యాక్‌డ్ థ్రిల్లింగ్ కథాంశంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. రవీంద్ర మాధవ దర్శకత్వంలో అథర్వ మురళి నటించిన తమిళ చిత్రం తెలుగులో టన్నెల్ పేరుతో విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే స్పెషల్ పోస్టర్ కూడా విడుదల చేశారు. ఈ మూవీని తెలుగులో సెప్టెంబర్ 12న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. తాజాగా మేకర్స్ తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. పోలీసుల బృందం సైరన్ల మోతతో టన్నెల్‌లోకి ప్రవేశించగా.. ఓ వ్యక్తి వారికి ఎదురుగా వస్తాడు. ఎవడ్రా నువ్వు అని పోలీసులు అడిగితే ఆ వ్యక్తి పిస్తోల్‌తో ఫైరింగ్ చేసే సన్నివేశాలతో షురూ అయింది ట్రైలర్. అనుమానాస్పద హత్యలు, వాటిని అథర్వ మురళి అండ్ పోలీసుల టీం ఎలా ఛేధించారనే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు ట్రైలర్‌తో హింట్ ఇచ్చాడు డైరెక్టర్. ఈ యూనిఫాం వేసుకున్న ప్రతీ ఒక్కడికి అందరు ఫ్యామిలీనే రా అంటూ అథర్వ మురళి చెప్తున్న డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. క్రూరమైన హత్యల వెనుకున్న సైకోను పట్టుకునే పోలీసాఫీసర్‌గా అథర్వ మురళి కనిపించనున్నట్టు ట్రైలర్ హింట్ ఇచ్చేస్తుంది. ఇంతకీ అతడు ఆ సైకోను పట్టుకున్నాడా..? లేదా..? అనే సస్పెన్స్ ఎలిమెంట్స్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ చిత్రంలో అశ్విన్ కాకుమాను విలన్‌గా నటిస్తున్నాడు. ఈ మూవీని తెలుగులో లచ్చురామ్ ప్రొడక్షన్స్ ద్వారా ఏ రాజు నాయక్ విడుదల చేస్తున్నారు. ఈ చిత్రానికి జస్టిన్ ప్రభాకరన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రంలో లావణ్య త్రిపాఠి కొణిదెల హీరోయిన్‌గా నటిస్తోంది

# నెట్‌ఫ్లిక్స్‌లో శ్రద్ధా శ్రీనాథ్ కొత్త వెబ్ సిరీస్.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!



శ్రద్ధా శ్రీనాథ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ ది గేమ్: యూ నెవర్ ప్లే అలోన్ ఈ సిరీస్‌కు రాజేష్ ఎం. సెల్వా దర్శకత్వం వహిస్తుండగా.. సంతోష్ ప్రతాప్, చాందిని, శ్యామ హరిణి, బాలా హసన్, సుభాష్ సెల్వం, వివియా సంత, ధీరజ్, మరియు హేమ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అప్లాజ్ ఎంటర్టైన్‌మెంట్ నిర్మిస్తుంది. తాజాగా ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ తేదీని చిత్రబృందం ప్రకటించింది. ఈ వెబ్ సిరీస్ అక్టోబర్ 2, 2025 నుంచి తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సిరీస్ ఒక గేమ్ డెవలపర్ జీవితం చుట్టూ తిరుగుతుంది. శ్రద్ధా శ్రీనాథ్ పోషించిన ఈ పాత్ర తనపై జరిగిన ఒక సామూహిక దాడి వెనుక ఉన్నవారిని కనిపెట్టడానికి ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో ఆమెకు డిజిటల్ ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లను, రహస్యాలను ఈ థ్రిల్లర్ సిరీస్ చూపిస్తుంది. ఈ సిరీస్ థ్రిల్లర్‌గా మాత్రమే కాకుండా, మనం నివసించే డిజిటల్ ప్రపంచం, రహస్యాలు, మరియు మారుతున్న సంబంధాలను కూడా ప్రతిబింబిస్తుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com